ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

రాజమహేంద్రవరం : fb.com/vaartha

PUBLISHED FROM RAJAHMUNDRY, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

27-11-2023 సోమవారం సంపుటి : 29 సంచిక : 297, పేజీలు : 12 వెల : 6.50


## మరో 17మంది బందీలను విడిచి పెట్టిన హమాస్

5లో

## పంజాబ్, హార్యానా రైతులు మళ్లీ నిరసన

## ఐటిలో అంతర్జాతీయ గుర్తింపునకు చర్యలు

### మూడు ఐటి సిటీల ఏర్పాటు: సిఎం జగన్

**విజయవాడ, నవంబరు 26,ప్రభాతవార్త ప్రతినిధి:**రాష్ట్రంలో ఐటి రంగంలో ఉపాధి అవకాశాలు మెరుగయ్యే దిశలో అధికారికంగా కార్యచరణ ముమ్మరం కావాలని సీఎం జగన్ స్పష్టం చేసారు. ఐటి రంగంలో అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలకు ధీటుగా రాష్ట్రానికి గుర్తింపు తీసుకు వచ్చే నూతన ఐటి పాలసీ అమలుపై ప్రభుత్వం పూర్తి స్థాయిలో దృష్టిపెట్టింది. ఐటి రంగంలో విశేషంగా పెట్టుబడులను ఆకర్షించడంతో పాటుగా మంచి సంస్థలు దేశంలో ప్రాజెక్ట్ స్థాపించే దిశలో చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.చాలా సంస్థలు ఇందుకు సంబంధించి రూ.లక్షల పెట్టుబడులు పెడుతున్నాయని తెలిపారు. యువతకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు వృద్ధి చేసేందుకు కార్యచరణ చేపట్టింది.ఐటి రంగంలో అంతర్జాతీయంగా గుర్తింపుకు ప్రభుత్వం చర్యలను చేపట్టింది.ఈరంగం పట్లఆసక్తిని చూపే విద్యార్థుల కోసం పలు సదుపాయా ≫2

## రాజ్యాంగ స్ఫూర్తితో

# రాష్ట్రంలో సంక్షేమ చర్యలు



ఆదివారం అంబేద్కర్ చిత్రపటం వద్ద నివాళి అర్పిస్తున్న సీఎం జగన్

### గ్రామ సచివాలయాలు, వలంటీర్ వ్యవస్థను అందిస్తున్న తొలిరాష్ట్రం ఏపి

### రాజ్యాంగమే మన సంఘసంస్కర్త: రాజ్యాంగదినోత్సవం సందర్భంగా నివాళులర్పించిన సిఎం జగన్

**విజయవాడ,నవంబరు26,ప్రభాతవార్తప్రతినిధి:** భారత రాజ్యాంగం స్ఫూర్తితోనే రాష్ట్రంలో సంక్షేమాభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తున్నామని సీఎం జగన్ అన్నారు. ప్రజాస్వామ్యం, సామ్యవాద చరిత్రలోనే అత్యంత ఘనమైనది బాబాసాహేబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం అన్నారు.అందరికి క్రమ శిక్షణను నేర్పే మార్గదర్శి రాజ్యాంగమన్నారు వై(ట్వీటరు)వేదిక చేసిన ట్విట్‌లోను.సీఎంవో ద్వారా విడుదల చేసిన ప్రకటనలో అంబేద్కర్‌ను శ్లాఘించారు. 'భారత రాజ్యాంగం ఎంతో గొప్పది, అందరికి క్రమశిక్షణ నేర్పే రూల్‌బుక్ రాజ్యాంగం' అన్నారు. అందరికి రాజ్యాంగ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనేక కులాలు,మతాలతో మిళితమైంది మన దేశమన్నారు.73ఏళ్ళుగా ఈ రాజ్యాంగం సామాజికవర్గాల చరిత్రను తిరగరాసిందని సీఎం జగన్ అన్నారు.19వేలకుపైగా వేర్వేరు భాషలు, కులాలు,ప్రాంతాలు కలిగిన దేశానికి రాజ్యాంగం నియామవళి పుస్తకంగా మారిందన్నారు. సామాజిక ప్రతీకగా మన రాజ్యాంగం నిలుస్తోందన్నారు. దేశం మారడటానికి ప్రపంచంతో పోటీ పడటానికి రాజ్యాంగం రచించిన ≫2



ఆదివారం తిరుమలలో ప్రధాని మోడీకి స్వాగతం పలుకుతున్న గవర్నర్ నజీర్, సీఎం జగన్

# తిరుమలలో ప్రధాని

## నేటి ఉదయం వెంకన్న దర్శనం

## కొండంతా పోలీసు వలయం

**తిరుమల,నవంబర్ 26ప్రభాతవార్తప్రతినిధి** ప్రధాని నరేంద్ర మోడీ ఆదివారం రాత్రి తిరుమలకు చేరుకున్నారు. అత్యంత భద్రత నడుమ ఘాట్‌రోడ్డు మార్గంలో పద్మావతి అతిథిగృహాల ప్రాంతంలోని రచన విశ్రాంతి భవనంలో ఆయన బసచేశారు. రెండురోజుల తిరుమల, తిరుపతి పర్యటనలో భాగంగా చేరుకున్న మోడీ అత్యంత భద్రత వలయంలో స్వామివారి దర్శనం చేసుకోనున్నారు. తిరుమల ఆలయం పరిసరాలు, పద్మావతి అతిథి గృహాల ప్రాంతం పూర్తిగా కేంద్ర భద్రత సిబ్బంది ఆధీనంలో ఉంది. ఘాట్‌రోడ్లు, తిరుమల ఆలయం పరిసరాలు, పద్మావతి అతిథిగృహాల ప్రాంతం,ఆలయం ముందు నిశితంగా తనిఖీలు చేశారు. ఎన్ఎస్‌జి ఐజి సురేష్, రాష్ట్ర అదనపు డిజి శరత్‌బాబ్జి, టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, అనంతపురంరేంజి డిఐజి ఆర్ఎన్ అమ్మిరెడ్డి, తిరుపతిజిల్లా ఎస్‌పి పి.పరమేశ్వరరెడ్డి, తిరుపతిజిల్లా కలెక్టర్ కె.వెంకటరమణా ≫2

# రాజ్యాంగంతోనే పౌరస్వేచ్ఛకు భద్రత

### 73 యేళ్లలో దేశం ఎంతో పురోగతిని సాధించింది: రాజ్యాంగ దినోత్సవంలో గవర్నర్ నజీర్

**విజయవాడ,నవంబరు26,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రపంచంలోనే అత్యంత ప్రామాణిక విలువలు కలిగిన అత్యుత్తమ రాజ్యాంగం భారతదేశానికి ఉందని ఏపీ గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ అన్నారు.రాజ్యాంగ దినోత్సవం కేవలం రాజ్యాంగ రచనను గుర్తు చేసుకోవడానికి ఉద్దేశించింది మాత్రమే కాదన్నారు,వ్యవస్థీకృత మార్పు, ప్రజలందరి ఐక్యత,రాష్ట్రం, దేశం అభివృద్ధికి నిర్దేశించిందనా న్నరు.విజయవాడ రాజ్‌భవన్‌లో ఆదివారం భారత రాజ్యాంగ దినోత్సవాన్ని నిర్వహించారు.ఈ వేడుకల్లో బాబా సాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ నివాళులర్పించారు.ఈ సందర్భంగా గవర్నర్ స్ఫూర్తిదాయక ప్రసంగం చేస్తూ బాబా సాహేబ్ అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగం ప్రపంచ దేశాలకు తలమానికంగా నిలిచిందన్నారు. గణతంత్ర ప్రజాస్వామిక వ్యవస్థ భారతదేశంలో బలపడటానికి కీలకంగా నిలిచిందన్నారు.పౌరుల హక్కులు నిర్భయంగా నిర్భితీగా నిజాయితీగా నిలద్రొక్కునేందుకు రాజ్యాంగం దోహదపడిందన్నారు.స్వేచ్ఛగా భావ ప్రకటనను చేసుకునే అంశాలను వెల్లడించారు.73 ఏళ్ళ సుదీర్ఘకాలంలో రాష్ట్రంతో సహా దేశం అత్యున్నత రీతిలో అభ్యున్నతిని సాధించిందన్నారు. ప్రజందరి సమానత్వం కోసం,సమతుల్య అభివృద్ధికోసం భారత్ రాజ్యాంగం వేసిన పునాదులు దోహదం చేశాయన్నారు. ≫2

## నేడు పొదలాడ నుంచి మళ్లీ 'యువగళం'

**అమరావతి, నవంబరు 26, ప్రభాతవార్త ప్రతినిధి:** టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పాదయాత్ర ఈనెల 27నుంచి ప్రారంభం కానుందని పార్టీశ్రేణులు వెల్లడించాయి. వివరాలిలా ఉన్నాయి. 210వ రోజుగా లోకేష్ పాదయాత్ర సోమవారంఉదయం 10.19 గంటలకు రాజోలు నియోజకవర్గం పొదలాడ శుభం గ్రాండ్ నుంచి పాదయాత్ర ప్రారంభంకానుంది. అనంతరం తాటిపాక సెంటర్‌లో బహిరంగ సభలో లోకేష్ ప్రసంగిస్తారు. మధ్యాహ్నం 12.35గంటలకు పి.గన్నవరం నియోజ ≫2




జారీచేసినవారు: కమిషనర్, సమాచార, పౌర సంబంధాల శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం




ఆదివారం రాజ్‌భవన్‌లో అంబేద్కర్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్

# రాజ్యాంగంతోనే పౌరస్వేచ్ఛకు భద్రత

≫ ప్రపంచదేశాల్లో అగ్రగామిగా భారతదేశం ఎదుగడానికి కచ్ఛితమైన నేపథ్యం అంబేద్కర్ రాజ్యాంగమే దోహదమన్నారు. రాజ్యాంగం ఒక ప్రామాణిక పత్రమే కాదు, ప్రజాభ్యున్నతి, అసమానతలు లేని వ్యవస్థ నిర్మాణం అన్నారు. ప్రజల హక్కులకు, వారి స్వేచ్ఛకు రాజ్యాంగం భద్రతను కల్పించడంతో పాటు, వారి అన్ని రంగాల్లో అభ్యున్నతిని సాధించేందుకు నిర్దేశించిందన్నారు. ప్రపంచ శాంతి కాముక దేశంగా భారత దేశం ఇతర దేశాలలో దౌత్య సంబంధిలు నెరుపుతుందన్నారు. యుద్దానికి దూరంగా భారత్‌దేశం తటస్థవైఖరితో ఉందన్నారు. రాష్ట్ర ప్రణాళికామండలి వైఎస్ చైర్మన్ మల్లాది విష్ణుచ, ఏపీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కెఎస్ జవహర్‌రెడ్డి ఎజీ ఎస్, శ్రీరామ్, మహిళా కమీషన్ చైర్మన్ వాసిరెడ్డి పద్మ, ఏపీ సమాచార కమీషనర్ మహబూబ్ భాషా, విజయవాడ నగర పోలీసు కమీషనర్ కాంతి రాణా తాతా, ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డిల్లీరావు పలువురు హైకోర్టు న్యాయమూర్తులు, న్యాయవాదులు, పలువురు వివిధ రంగాల ప్రముఖులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# దేశంలో కరోనా తాజా కేసులు-36

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, నవంబర్26:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 36 కేసులు నమోదయ్యాయి. మృతి నమోదు కాలేదు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,50, 01,691కు చేరిందని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది. మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,44,68,179మంది కోలుకోగా 215 మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,33,297కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్నవారి(రికవరీ రేటు) 98.81 శాతంగాఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19 శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,71,934కి చేరగా, 80,23,356 మంది వరకు కోలుకున్నారు. 1,48,563 మంది ప్రాణాలు కోల్పోయారు. కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 69,07,711కి చేరింది. అందులో 68,35,518 మంది కోలుకున్నారు. 72,043 మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,88,910కి చేరింది. అందులో 40, 48, 551మంది కోలుకున్నారు. 40,359మంది మరణించారు. తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య 36,10,749కి చేరింది. అందులో 35, 72,658మంది కోలుకున్నారు. 38,081 మంది మరణించారు. ఉత్తరప్రదేశ్‌లో 21,45,502 మం దికి కరోనాసోకింది. 21,21,729 మం దికోలుకున్నారు. 23,714మంది మరణించారు.

# రాష్ట్రంలో సంక్షేమ చర్యలు

≫ వ్యక్తి అంబేద్కర్ అనా న్నరు. రాజ్యాంగమే మనసంఘం స ంస్కర్త అన్నారు. రాజ్యాంగం అణగారిన వర్గాలకు అండగా నిలిచిందన్నారు. రాజ్యాంగ రూపకర్త అంబేద్కర్ అంజలి ఘటిస్తున్నామన్నారు. రాజధాని ప్రాంతంలో పేదలకు ఇళ్ళు ఇస్తామంటే సామాజిక సమతుల్యత దెబ్బ తింటుందని కొన్ని రాజకీయ వర్గాలు వాదిస్తున్నాయన్నారు. ఇటువంటి రాజ్యాంగ వ్యతిరేక శక్తులు పేద విద్యార్థులకు ఆధునిక విద్య వద్దనే రీతిలో వ్యవహరిస్తున్నాయన్నారు. పేద వర్గాలకు చెందిన విద్యార్థులకు ఆంగ్లమాధ్యమం అందుబాటులోకి తీసుకుని వచ్చామన్నారు. అయితే కొన్ని రాజకీయపక్షాలు ఈ అంశాన్ని వ్యతిరేకిస్తున్నాయన్నారు. ఈ నయా అంటరానితనం నుంచి విద్యార్థులకు సీబీఎస్ఈ అమలు చేస్తున్నామన్నారు. సంస్కరణల ద్వారా అసమానతలు, అహంకారం, పెత్తందారితనంపై దండయాత్ర చేస్తున్న ప్రభుత్వం తమదన్నారు. మహిళల ఆర్థిక సామాజిక అభ్యున్నతికి ప్రభుత్వం తోడ్పడుతుందన్నారు. గ్రామ స్వరాజ్యానికి రూపకల్పన చేసిన ప్రభుత్వం మనదన్నారు. గ్రామ సచివాలయ వ్యవస్థతో మార్పులు తీసుకొచ్చామన్నారు. గ్రామ సచివాయాలు, వాలంటీర్ల వ్యవస్థను అమలుచేస్తున్న తొలి రాష్ట్ర ఏపీ అన్నారు. ఏపీ, నామినేటేడ్ పదవులు, పనుల్లో బీసీలు, ఎస్సీలు, ఎస్టీలు మైనార్టీలకు 50 శాతం ఇస్తున్న ప్రభుత్వం మనదేనన్నారు. అక్కాచెల్లిమ్మల పేర్లతోనే ఇళ్ళ పట్టాలు ఇస్తున్నామన్నారు. అభివృద్ధి అనేక సంక్షేమ పథకాలతో తారతమ్యాలను తొలిగించే ప్రయత్నం చేస్తున్నామన్నారు. మంత్రి మండలిలో 70శాతం బీసీలు, ఎస్సీలు. ఎస్టీలు. మైనార్టీలేనన్నారు. శాసన సభా స్పీకరుగా బీసీని, మండలి చైర్మన్‌గా ఎస్సీని, మండలి డిప్యూటీ చైర్మన్‌గా మైనార్టీ వ్యక్తిని నియమించామన్నారు. రాష్ట్రంలోని ప్రజలంతా వర్గాలకు అతీతంగా అభ్యున్నతిని సాధించాలనే దిశలో ప్రభుత్వం అడుగులు వేస్తోందన్నారు. అంబేద్కర్ ఆశించిన రీతిలో పేదరిక నిర్మూలనను కీలక లక్ష్యంగా స్వీకరించామన్నారు. ప్రతి కుటుంబానికి ఇళ్ళుఉండాలనే లక్ష్యంతో తమ ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. అంబేద్కర్ మహనీయుడు ఆశయాలకు అనుగుణంగా మహిళలు, విద్యాసామాజికరంగాల్లో అభ్యున్నతిని సాధించడానికి వీలుగా పలు చర్యలు చేపట్టామన్నారు. రాజా ్యంగం పట్ల అపారగౌరవంతో మూడేళ్ళ తమ పరిపాలనలో పేదరిక నిర్మూలన లక్ష ్యంగా అన్ని వర్గాలకు సమన్యాయం చేసేవిధంగా ముందుకు సాగుతున్నామన్నారు. వ్యవసాయరంగానికి 1.27లక్ష కోట్లుకుపైగా వ్యయం చేస్తున్నామన్నారు. 54 నెలల కాలంలో గ్రామ సచివాల యాల్లోగాని, ఇతర ప్రభుత్వరంగ సంస్థల్లోగాని భారీగా శాశ్వత ఉద్యోగాలను ఇచ్చామన్నారు. ఔట్‌సోర్సింగ్, కాంట్రాక్ట్ పద్ధతిలో భారీగా ఉద్యోగాలను అందించామన్నారు. కాంట్రాక్ట్ ఉద్యోగులను క్రమబద్ధీకరించామన్నారు. వైద్యరంగంలో 50వేలకుపైగా అన్ని స్థా యిల ఉద్యోగులను నియమించామన్నారు. తమ ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, బీసీ వర్గాలకు పాలన, ఆర్థిక స్వాలంబన, సామాజిక రంగాల్లో అండగా నిలుస్తున్నామన్నారు. తమ మంత్రి మండలిలో 72శాతంఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, బీసీ వర్గాలకు ప్రాధాన్యతను ఇచ్చామన్నారు. హక్కులు అందరికి సమానంగా ఉండాలన్న లక్ష్యంతో ముందుకు సాగుతున్నామన్నారు. హకులు, వాటి అమలు మధ్య తేడాలను రూపుమాపాలని చర్యలు చేపట్టామన్నారు. రేపు అనేది ప్రతి ఒక్కరికి భవిష్యత్తుపై భరోసా ఇవ్వాలన్నారు . అనేక కారణాలతో ఆర్థికంగా, సామాజికంగా వెనుకబడిన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాల వారు మంచి భవిష్యత్తు ఉండాలని, వారిలో ఆత ్మవిశ్వాసం నింపాలని కోరుకున్నారన్నారు. న్యాయబద్ధంగా రావాల్సి న వాటా రావాలని కోరుకున్నారన్నారు. అక్కచెల్లెమ్మలు ఆర్థికంగా, సామాజికంగా, విద్యాపరంగా మరింత అభివృద్ధిని కోరుకున్నారు. స్వాతంత్ర్యం ప్రాణవాయువులాంటిదని మహాత్మాగాంధీ గాంధీజీ తెలిపారన్నారు. అది ముమ్మాటికి నిజమన్నారు. మన స్వేచ్ఛను, రాజ్యాంగం కల్పించిన హక్కులు కాపాడుకోవాలన్నారు. రాజ్యాంగం చట్టప్రకారం నడుచుకుంటేనే అభివృద్ధి సాధ్యమన్నారు. దేవాలయాల బోర్డుల్లో, నామినేటెడ్ పోస్టుల్లో, నామినేటెడ్ కాంట్రాక్టుల్లో అన్ని కులాలకు ప్రాధాన్యం ఇవ్వకుండా, పేదల పిల్లలు ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతారు కాబట్టి వారికి ఇంగ్లీషు మీడియం చదువులు అందకుండా, ప్రభుత్వోద్యోగాలు తగ్గి ఔట్‌సోర్సింగ్ మీద ఆధారపడిన కాలంలో ఉద్యోగాల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు రిజర్వేషన్ వర్తింప చేయకుండా, అందులోను ఈ ఉద్యోగాలు పదవులన్నింటిలోను మహిళలకు సగం వాటా ఇవ్వకుండా, అభివృద్ధి ఫలాలను అందరికి అభివృద్ధి ఫలాలను అందరికి పంచే విధంగా అధికార వికేంద్రీకరణ చేయకుండా, సామ్యవాదం ఏలా సాధ్యమని ముఖ్యమంత్రి జగన్ ప్రశ్నించారు. విజయవాడలో 125 అడుగుల బీఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని అతి త్వరలోనే ఆవిష్కరించబోతున్నామన్నారు. ఇందుకు సంబంధించి అన్ని ఏర్పాటు తుది దశకు చేరుకుందన్నారు. నేడు ఈ విగ్రహావిష్కరణ జరగాల్సి ఉందని, కొద్దిపాటి పనులు చేయవలసి ఉందన్నారు.



ఆదివారంరాత్రి రాజమహేంద్రవరం విమానాశ్రయానికి చేరుకున్న లోకేష్‌కు స్వాగతం పలుకుతున్న నాయకులు ,కార్యకర్తలు

# మళ్లీ 'యువగళం'

≫ కవర్గంలోకి యాత్ర ప్రవేశించనుంది. నగరంలో గెయిల్, ఓఎన్జీసి బాధితులతో ముఖాముఖీ జరగనుంది. అనంతరం పాశర్లపూడిలో భోజన విరామం, సాయంత్రం 4 గంటలకు పాశర్లపూడి నుంచి పాదయాత్ర కొనసాగనుంది. వరుసగా అప్పనపల్లి సెంటర్‌లో స్థానికులతో సమావేశం, అమలాపురం నియోజకవర్గంలో ప్రవేశం, స్థానికులతో మాటామంతీ, బోడసకుర్రులో మత్స్యకారులతోముఖాముఖీ, పేరూరులో రజక సామాజిక వర్గీలయుతో భేటీ, రాత్రి 7.45కి పేరూరు శివారు విడిది కేంద్రంలో లోకేష్ బసచేయనున్నారు.

**రాజమహేంద్రవరంలో లోకేష్‌కు ఘనస్వాగతం:** లోకేష్‌కు ఆదివారం రాత్రి రాజమహేంద్రవరం విమానాశ్రయంలో ఘనస్వాగతం లభించింది. పెద్దఎత్తున టిడిపి నాయకులు, కార్యకర్తలు ఆయనకు ఘనస్వాగతం పలికారు. కాగా సోమవారం నుంచి లోకేష్ సుదీర్ఘ విరామం తర్వాత తన 'యువగళం' పాదయాత్ర నిర్వహించనున్న సంగతి తెలిసిందే. సోమవారం ఉదయం నుంచి రాజోలు నియోజకవర్గం పొదలాడనుంచి ఆయనపాదయాత్ర చేపట్టనున్నారు. ఈనేపథ్యంలో ఆదివారం రాత్రి రాజమహేంద్రవరం చేరుకున్న ఆయనతో ప్రజానీకంపెద్దఎత్తున స్వాగతంపలికింది. పలువురు ఆయనతో సెల్ఫీలు దిగేందుకు పోటీపడ్డారు.

## తిరుగుబాటు దళంతో త్వరలోనే శాంతి ఒప్పందం: మణిపూర్ సిఎం

**ఇంఫాల్, నవంబరు 26:** జాతుల మధ్య వైరంతో మణిపుర్ అడ్డుడికిపోయిన విషయం తెలిసిందే. స్థానికంగా పరిస్థితులు ఇంకా పూర్తిగా అదుపులోకి రాలేదు. ఈ పరిణామాల మధ్య ముఖ్యమంత్రి ఎన్. బీరేసింగ్ కీలక విషయం వెల్లడించారు. ఇంఫాల్‌లో లోయకు చెందిన ఓ తిరుగుబాటు బృందంతో తమ ప్రభుత్వం శాంతి చర్చలు జరుపుతోందని తెలిపారు. అయితే ఆ గ్రూపు పేరు వెల్లడించలేదు. చర్చలు తుది దశకు చేరుకున్నాయని, త్వరలోనే శాంతి ఒప్పందం కుదిరే అవకాశం ఉందని ఆశిస్తున్నామన్నారు. మే 3న మణిపుర్‌లో హింస చెలరేగినప్పటినుంచి ప్రభుత్వ ఆధ్వర్యంలో శాంతి చర్చల గురించి అధికారికంగా ధృవీకరించడం ఇదే మొదటిసారి. నిషేధిత యునైటెడ్ నేషనల్ లిబరేషన్ ఫ్రంట్‌లోని ఒక వర్గంతో ప్రభుత్వం చర్చలు జరుపుతున్నట్లు గతంలో వార్తలు వచ్చాయి. తమను ఎస్టీల్లో చేర్చాలన్న మైతేయ్‌ల డిమాండ్‌కు వ్యతిరేకంగా నిర్వహించిన గిరిజన సంఘీభావ యాత్ర అనంతరం మణిపుర్‌లో హింసాకాండ మొదలైంది. కొన్ని నెలలపాటు ఇది కొనసాగింది. జాతుల మధ్య పరస్పర దాడులు, ఇళ్లకు నిప్పుపెట్టడం, ఆయుదాల లూటీ వంటివి చోటుచేసుకున్నాయి. ఇప్పటివరకు 180 మందికిపైగా మరణించారు. అయితే సాధారణ పరిస్థితులు నెలకొల్పేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తోన్న ప్రయత్నాలతో ప్రస్తుతం ఘర్షణలు కాస్త తగ్గుముఖం పట్టాయి. మరోవైపు ఆయా హింసాత్మక ఘటనలపై సిబిఐ దర్యాప్తు జరుపుతోంది. మణిపుర్ జనాభాలో మైతేయ్‌లు దాదాపు 53 శాతం ఉన్నారు. వారంతా ఇంఫాల్ లోయలో నివసిస్తున్నారు. 40 శాతంగా ఉన్న నాగాలు, కుకీలు ఇతర తెగలు పర్వత ప్రాంతాలకు పరిమితమయ్యారు.

SINGAM KUIL BLUE SUNDAY
DrawDate on:26/11/23

DAY - SINGAM SERIES Dr No:214
1st Prize Rs.100000/- 982276
2nd Prize Rs.7000/- 19434
3rd Prize Rs.3500/-
01566 07399 31594 44861 57517
68972 72946 75547 87245 93498
4th Prize Rs.200/-
0299 0362 2756 3518 5214 5303 6741
7483 7894 8554
5th Prize Rs.100/-
1448 1519 3389 4216 5041 5062 5234
6863 8473 8955
6th Prize Rs.50/-
0025 1520 3191 4828 5752 7030 9084
0099 1528 3245 4927 5761 7072 9114
0110 1631 3438 4935 5817 7161 9237
0290 1785 3539 5002 6013 7443 9240
0310 1787 3622 5066 6049 7544 9334
0476 1956 3713 5109 6124 7791 9453
0505 2144 3722 5116 6189 7793 9455
0532 2195 3760 5172 6436 7797 9658
0580 2653 3804 5183 6516 8019 9922
0608 2681 3827 5249 6556 8028 9935
0780 2805 3884 5301 6692 8635
0801 2815 3981 5306 6720 8740
0907 2825 4120 5404 6890 8769
1335 2937 4331 5546 6925 8822
1503 2943 4571 5550 6950 9050

DAY - KUIL SERIES Dr No:214
1st Prize Rs.100000/- 296640
2nd Prize Rs.7000/- 18197
3rd Prize Rs.3500/-
01447 04520 04787 05763 28237
34762 42471 55113 59339 77216
4th Prize Rs.200/-
0299 0422 0729 2054 2259 3501 3946
5976 8771 9422
5th Prize Rs.100/-
0614 1310 2314 3206 3528 3556 4788
5005 5622 9741
6th Prize Rs.50/-
0011 1283 3072 4336 6110 8464 9401
0037 1492 3462 4538 6189 8544 9427
0054 1618 3479 4552 6450 8562 9431
0261 1751 3536 4650 6558 8662 9446
0310 1887 3755 4681 6895 8699 9499
0377 2116 3780 4694 6942 8844 9575
0389 2321 3867 4728 7124 8845 9622
0404 2423 3885 4959 7456 8904 9722
0430 2451 3901 5199 7540 8958 9934
0442 2488 3910 5371 7664 8981 9940
0561 2532 3966 5451 7708 9034
0653 2962 3977 5561 7801 9125
0682 2976 4061 5850 8181 9129
1212 2995 4085 5979 8346 9276
1217 3005 4287 5985 8365 9398

ROSA DEAR SILVER SUNDAY
DrawDate on:26/11/23

DAY - ROSA SERIES Dr No:214
1st Prize Rs.100000/- 887799
2nd Prize Rs.7000/- 25701
3rd Prize Rs.3500/-
13075 21665 32070 37296 43049
48761 54244 65783 69807 99265
4th Prize Rs.200/-
0226 0399 1815 2204 3908 5499 5757
8872 9489 9876
5th Prize Rs.100/-
0054 0670 3614 4511 4647 5247 6484
7898 8709 9661
6th Prize Rs.50/-
0029 1849 3379 4687 5564 7251 9166
0185 2051 3470 4719 5883 7663 9221
0389 2106 3554 4726 5884 7838 9355
0572 2136 3581 4763 6107 8101 9450
0701 2303 3768 4774 6145 8152 9526
1397 2472 3783 4857 6517 8222 9530
1481 2487 3943 4897 6650 8227 9591
1528 2549 4124 4939 6860 8563 9600
1599 2569 4130 5119 6892 8572 9797
1612 2705 4384 5207 6912 8660 9996
1621 2732 4392 5229 6953 8698
1636 2908 4460 5233 7096 8742
1796 3064 4581 5397 7114 8801
1806 3239 4612 5477 7183 9071
1827 3291 4619 5560 7215 9146

DAY - DEAR SERIES Dr No:214
1st Prize Rs.100000/- 564513
2nd Prize Rs.7000/- 19867
3rd Prize Rs.3500/-
14616 19652 25356 26304 48642
50446 53647 54432 60859 76380
4th Prize Rs.200/-
0169 1988 2572 2760 3537 3577 3970
6886 8902 9309
5th Prize Rs.100/-
0066 2125 2942 2985 4184 5270 6902
7649 7701 8027
6th Prize Rs.50/-
0005 0696 2857 4584 6083 6776 8947
0013 0776 2882 4817 6149 7089 8983
0016 0863 3092 4901 6251 7194 9002
0070 0882 3245 5139 6311 7255 9189
0132 1155 3393 5140 6315 7278 9274
0202 1157 3497 5201 6340 7392 9313
0210 1160 3539 5347 6369 7466 9474
0241 1257 3780 5408 6391 7472 9621
0255 1731 3948 5441 6441 7521 9908
0305 1851 4044 5567 6446 7551 9989
0394 1907 4247 5714 6467 7782
0395 1974 4249 5853 6582 7819
0491 2114 4367 5911 6645 7893
0645 2140 4390 5932 6711 8207
0647 2141 4475 6067 6771 8263

THANGAM VAIRAM EFFORT SUNDAY
DrawDate on:26/11/23

DAY - THANGAM SERIES Dr No:214
1st Prize Rs.100000/- 343985
2nd Prize Rs.7000/- 72384
3rd Prize Rs.3500/-
07412 09742 20580 56533 57469
74325 81091 87241 91426 99962
4th Prize Rs.200/-
0516 2542 3230 4256 4946 5962 6261
6455 7452 7501
5th Prize Rs.100/-
0267 0655 1359 4330 4446 6898 7878
8599 9552 9754
6th Prize Rs.50/-
0121 1997 2981 4264 6314 8145 9352
0291 2146 3029 4413 6633 8184 9491
0311 2149 3031 4628 6768 8199 9609
0322 2196 3048 4670 6883 8263 9668
0373 2217 3177 4677 7155 8304 9704
0616 2270 3196 4746 7214 8325 9707
0695 2305 3619 5096 7254 8328 9738
0719 2396 3777 5208 7304 8503 9831
0869 2410 3813 5398 7450 8824 9840
0922 2518 4025 5402 7454 9111 9895
0951 2641 4059 5736 7513 9134
1270 2751 4141 5862 7567 9190
1309 2786 4158 5867 7756 9191
1658 2878 4176 6021 7798 9233
1758 2903 4262 6223 8126 9238

DAY - VAIRAM SERIES Dr No:73
1st Prize Rs.50000/- 417452
2nd Prize Rs.7000/- 75844
3rd Prize Rs.3500/-
10870 16329 27266 37372 55138
70467 71484 77049 89794 90464
4th Prize Rs.200/-
0013 3475 4082 4523 5524 6552 7831
8991 9451 9778
5th Prize Rs.100/-
1077 2409 3814 4089 4439 4488 5324
5644 9462 9589
6th Prize Rs.50/-
0017 1048 2813 4225 5829 7722 8916
0095 1180 2856 4384 5904 7851 8949
0119 1488 3016 4582 5907 7870 8994
0181 1629 3069 4622 5957 7928 9013
0250 1656 3328 4637 6123 8150 9154
0251 1673 3395 4655 6325 8152 9270
0351 1677 3397 4903 6560 8178 9435
0354 1860 3399 4958 6608 8394 9480
0391 2114 3425 5065 6676 8556 9548
0503 2212 3482 5181 6721 8583 9593
0609 2237 3596 5289 6954 8647
0650 2306 3650 5332 7034 8661
0751 2386 3750 5535 7364 8751
0852 2666 3857 5640 7633 8764
0980 2703 4151 5659 7676 8902

NALLANERAM MANI EFFORT SUNDAY
DrawDate on:26/11/23

DAY - NALLANERAM SERIES Dr No:214
1st Prize Rs.50000/- 514557
2nd Prize Rs.7000/- 62392
3rd Prize Rs.3500/-
01590 23532 24329 25496 27107
86087 88168 88431 95139 97100
4th Prize Rs.200/-
1964 3033 3850 4115 5612 5744 5791
8091 9392 9435
5th Prize Rs.100/-
2031 3881 4072 4837 6577 6796 7072
8108 8300 8995
6th Prize Rs.50/-
0019 1089 3107 5127 6395 7818 9396
0022 1242 3192 5151 6438 7854 9534
0135 1359 3278 5160 6496 7873 9627
0273 1473 3533 5178 6626 8008 9676
0288 1525 3675 5304 6688 8057 9867
0289 1644 3705 5604 6732 8071 9883
0339 1714 3730 5669 6852 8145 9889
0461 1715 4008 5777 6983 8488 9890
0506 1718 4200 5876 7025 8527 9903
0555 1753 4412 5913 7102 8560 9972
0637 2027 4547 6096 7178 8605
0781 2275 4599 6214 7211 8707
1019 2287 4868 6241 7217 8939
1028 2672 4932 6258 7231 9063
1035 3002 5068 6270 7435 9375

DAY - MANI SERIES Dr No:73
1st Prize Rs.50000/- 863692
2nd Prize Rs.7000/- 14243
3rd Prize Rs.3500/-
02453 04327 11016 33532 57040
70332 73905 74526 77153 92714
4th Prize Rs.200/-
2486 3053 4262 6170 6393 7870 7927
8707 8766 9025
5th Prize Rs.100/-
1459 2458 3562 4672 5214 6020 6050
8331 9014 9099
6th Prize Rs.50/-
0027 1658 2985 4410 5887 7791 9346
0275 1698 3020 4590 6280 7841 9403
0312 1737 3070 4601 6328 7939 9443
0417 1842 3234 4604 6376 7990 9488
0419 1870 3330 4695 6557 8363 9510
1025 2041 3376 4853 6707 8391 9547
1030 2079 3458 4910 6721 8502 9625
1125 2085 3525 4954 6740 8517 9635
1151 2278 3845 4974 6814 8526 9688
1199 2385 4113 5118 7118 8587 9904
1202 2440 4249 5163 7119 8720
1203 2503 4254 5321 7484 8758
1259 2624 4263 5484 7527 8896
1416 2852 4291 5694 7609 9095
1526 2892 4409 5757 7742 9203

KUMARAN VISHNU THUNDER SUNDAY
DrawDate on:26/11/23

DAY - KUMARAN SERIES Dr No:214
1st Prize Rs.50000/- 764837
2nd Prize Rs.7000/- 52651
3rd Prize Rs.3500/-
40171 41293 44407 44670 45511
54962 63366 86881 87047 88849
4th Prize Rs.200/-
0843 1759 2272 5184 5786 5999 6187
7154 9174 9627
5th Prize Rs.100/-
0213 0736 3040 3351 4321 5493 6171
6197 7344 8350
6th Prize Rs.50/-
0042 0924 3078 4655 5391 7173 9168
0093 0961 3325 4714 5416 7311 9268
0239 1360 3341 4724 5464 7401 9328
0251 1367 3418 4736 5707 7467 9486
0276 1658 3602 4773 5776 7517 9648
0333 2247 3667 4810 5837 7576 9657
0385 2271 3966 4830 5899 7632 9793
0392 2453 4151 4844 6168 7718 9828
0402 2578 4210 4891 6238 7906 9835
0491 2609 4234 5052 6261 7994 9986
0528 2742 4254 5290 6447 8231
0544 2752 4323 5314 6455 8234
0632 2760 4348 5361 6829 8487
0679 3037 4392 5375 7017 8517
0692 3070 4418 5386 7060 8691

DAY - VISHNU SERIES Dr No:214
1st Prize Rs.50000/- 942448
2nd Prize Rs.7000/- 68329
3rd Prize Rs.3500/-
00729 13238 39200 42110 56198
70355 77019 90920 99434 99788
4th Prize Rs.200/-
1069 4050 4227 4700 6056 6356 7340
7382 8561 8705
5th Prize Rs.100/-
2254 2824 2935 5032 5321 7888 7973
8475 9312 9623
6th Prize Rs.50/-
0004 1043 2487 4058 5773 6860 9025
0055 1082 2553 4192 5819 6977 9050
0062 1254 2589 4323 5825 7172 9111
0075 1269 2707 4347 6005 7773 9114
0162 1292 2931 4379 6142 7798 9217
0204 1348 2984 4591 6182 7880 9563
0245 1636 3066 4621 6193 8182 9671
0364 1996 3266 4661 6214 8278 9702
0419 2031 3285 4712 6268 8308 9743
0562 2084 3297 4727 6447 8331 9756
0703 2227 3474 4840 6547 8533
0733 2350 3616 5069 6660 8748
0875 2352 3981 5184 6727 8869
0995 2449 4001 5373 6788 8889
1003 2467 4053 5475 6810 9010

SWARNALAXMI LION RUBY SUNDAY
DrawDate on:26/11/23

SWARNALAXMI SERIES Dr No:214
1st Prize Rs.50000/- 153449
2nd Prize Rs.7000/- 18949
3rd Prize Rs.3500/-
18641 29808 31536 42523 53754
64716 75344 75942 86727 97381
4th Prize Rs.200/-
1638 2143 2224 3275 3638 5743 6470
6589 6866 7349
5th Prize Rs.100/-
1182 1660 2244 2281 2930 3271 4896
6771 8076 8252
6th Prize Rs.50/-
0211 1217 2436 3694 4946 6233 8379
0286 1278 2457 3780 5126 6367 8386
0384 1293 2527 3786 5197 6823 8606
0408 1419 2852 3841 5232 6841 9006
0434 1604 2864 3983 5273 6970 9019
0470 1661 2924 4153 5556 7090 9186
0497 1699 2982 4167 5639 7156 9253
0656 1766 2993 4220 5681 7496 9364
0743 1770 3095 4345 5848 7619 9683
0934 1784 3182 4624 5852 7641 9811
0991 1839 3190 4638 5953 7649
1041 1992 3220 4731 5982 7904
1087 2007 3593 4767 6101 7932
1132 2058 3648 4869 6124 7976
1212 2081 3671 4913 6165 8121

DAY - LION SERIES Dr No:73
1st Prize Rs.50000/- 241682
2nd Prize Rs.7000/- 74472
3rd Prize Rs.3500/-
17206 17894 28405 39913 41950
52632 63636 74868 85433 96201
4th Prize Rs.200/-
2102 2391 2520 2604 2832 4524 5641
8496 9125 9982
5th Prize Rs.100/-
0031 0976 1528 3360 3559 3780 5193
5199 7607 8000
6th Prize Rs.50/-
0007 1216 3138 5552 6773 7781 9046
0158 1508 3210 5589 6785 7820 9071
0160 1541 3305 5613 6913 8118 9126
0270 1553 3414 5615 6917 8129 9341
0285 1660 3525 5780 7006 8215 9349
0369 1897 3590 6084 7046 8230 9447
0392 2113 3763 6129 7243 8454 9597
0448 2379 4668 6198 7354 8457 9669
0620 2606 4748 6205 7395 8458 9682
0709 2638 4814 6432 7409 8459 9801
0754 2671 4909 6437 7414 8541
0866 2682 5026 6507 7614 8738
0897 2687 5343 6532 7632 8751
0974 2904 5370 6587 7642 8897
1183 3103 5504 6593 7676 8986

# తిరుమలలో ప్రధాని

≫ రెడ్డి, టిటిడి సివిఎస్ఒ నరసింహకిశోర్, టిటిడి విజిలెన్స్ బలగాలు పూర్తిగా భద్రతను పర్యవేక్షిస్తున్నాయి. తిరుమలకు చేరుకున్న ప్రధాని మోదీకి టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి, ఇఒ ఏవి ధర్మారెడ్డి, రాష్ట్రగవర్నర్ జస్టీస్ అబ్దుల్‌నజీర్ పుష్పగుచ్చాలతో స్వాగతం పలికారు. నేటి ఉదయం 8గంటలకు ఆలయం వద్దకు చేరుకుని వేంకటేశ్వరస్వామిని దర్శించుకోనున్నారు. కాగా ఆదివారం రాత్రి 7.30గంటలకు తిరుపతి విమానాశ్రయం చేరుకున్న ప్రధాని మోదీకి రాష్ట్రముఖ్యమంత్రి వైఎస్ జగన్, రాష్ట్ర గవర్నర్ జస్టీస్ నజీర్ ,మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపిలు సాదర స్వాగతం పలికారు.

## ఎన్ఎస్‌జి వలయంలో తిరుమల ఆలయం

భారత ప్రధాని నరేంద్రమోదీ తిరుమల రాకకు ముందే ఏడుకొండలు పూర్తిగా ఎన్ఎస్‌జి కమాండోల ఆధీనంలో ఉంది. ముఖ్యంగా ఆదివారం రాత్రి ఆలస్యంగా తిరుమలకు చేరుకున్న ప్రధాని నరేంద్రమోదీ బసచేసే పద్మావతి అతిధిగృహాల ప్రాంతంలోని రచన అతిధిగృహం పరిసరాల్లో పూర్తిగా భద్రతను కట్టుదిట్టం చేశారు. ఆదివారం సాయంత్రం నుండి అటువైపు ఎవరినీ రానీయడంలేదు. నేటి ఉదయం అతిధిగృహంనుండి శ్రీవారి ఆలయం చేరుకోవడానికి కూడా ఆదివారం మధ్యాహ్నం నుండే ఆలయం పరిసరాలు పూర్తిగా కేంద్ర బలగాలు భద్రతలోకి తీసుకున్నారు. ఆలయం ముందు వరదనీరు ప్రవహించే మ్యాన్‌హోల్‌ను కూడా కేంద్ర రక్షణ దళాలు మరింత క్షుణ్ణంగా బాంబు డిస్పోజల్ టీమ్‌తో తనిఖీ చేయడం మరీ విశేషం. ప్రధాని మోదీ రాకముందే ఆయన పర్యటన పూర్తిగా భద్రతా బలగాల కనుసైగల్లోనే జరుగుతోంది. నేటి ఉదయం 7.30గంటలకు అతిధిగృహం వద్దనుండి వైభవోత్స వమండపం చేరుకుని, క్షేత్ర సాంప్రదాయం ప్రకారం తొలుత వరాహస్వామిని, అనంతరం వెంకన్న ఆలయం మహాద్వారం వద్దకు విచ్చేస్తారు. ఆలయంలోపలకు చేరుకుని మూలవిరాట్టును దర్శించుకోనున్నారు. ఈ ప్రాంతాల్లో కొన్ని గంటల ముందుగానే ఎవరినీ అనుమతించరు.

ఇప్పటికే కేంద్ర రక్షణ బలగాలు ఎవరు, ఎంతమంది ప్రధాని పర్యట నలో ఉండాలనే విషయాలపై స్పష్టంగా ఆదేశాలిచ్చారు.

దీంతో ఇప్పటికే తిరుమలలో రాష్ట్ర గవర్నర్ జస్టీస్ అబ్దుల్‌నజీర్, టిటిడి ఛైర్మన్ భూమనకరుణాకర్‌రెడ్డి, టిటిడి బోర్డు సభ్యులు, రాష్ట్రమంత్రులు నారాయణస్వామి, పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపిలు, టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, అనంతపురంరేంజి డిఐజి ఆర్ఎన్ అమ్మిరెడ్డి, తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటరమణారెడ్డి, జిల్లా ఎస్‌పి పరమేశ్వరరెడ్డి, టిటిడి సివిఎస్ఒ నరసింహకిశోర్, విఎస్ఒ నందకిశోర్ ,పోలీసుబలగాలు, ఆక్టోపస్, ఎన్ఎస్‌జి కమాండోలు వలయంలో తిరుమల మారింది.

# ఐటిలో అంతర్జాతీయ గుర్తింపునకు చర్యలు

≫ లు అందుబాటులోకి తీసుకుని వచ్చారు. ప్రభుత్వం రాష్ట్రంలో సీఎం జగన్మోహనరెడ్డి చొరవతో మూడు ఐటి సిటీలను ఏర్పాటు చేస్తుంది. ఇందులో భాగంగా విశాఖపట్టణం, తిరుపతిలతో పాటుగా ఏపీ పరిధిలో బెంగుళూరుకు సమీపంలో ఐటి సిటీలను ఏర్పాటు చేయాలన్న ప్రతిపాదనలతో ప్రభుత్వం ముందుకు అడుగులు వేస్తోంది. అవసరమైన భూసేకరణ, ఆయా ప్రముఖ సంస్థలతో ఒప్పందాలు చేస్తున్నారు. ఈ విషయంలో సీఎం జగన్ తరచు సంబంధిత అధికారులతో ఇంట్రాక్ట్ అవుతున్నారు. రాష్ట్రంలో గ్రామం, పట్టణం, నగరం అనేది లేకుండా మొత్తంగా ఐటి రంగ పరంగా అన్ని వసతులు అందుబాటులో ఉండాలని భావిస్తున్నామన్నారు. గ్రామీణ ప్రాంతాలు ఆధునీక సాంకేతికంశాలకు అనుగుణంగా అభివృద్ధి చెందడం వలన వ్యవసాయరంగానికి అత్యంత ప్రయోజనం లభిస్తోందన్నారు. మనం ఇంటర్నెట్ వ్యవస్థను రైతు భరోసా కేంద్రాలతో అనుసంధానం చేస్తున్నామన్నారు. గ్రామాల్లో ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ అందుబాటులోకి రావడం ద్వారా రైతులకు వ్యవసాయ ఉత్పత్తులపై మార్కెటింగ్ పై అవగాహన పెరుగుతుందన్నారు. రైతు ఏ పంట సాగు ఉత్పత్తి మార్కెటింగ్ అవసరాల రీత్యా అవసరమో గుర్తించి, సాగు ప్రాధాన్యతను ఇస్తారన్నారు. అంతేకాకుండా వ్యవసాయ ఉత్పత్తులకు మార్కెట్లో ఎంత ధర లభిస్తోందో అవగాహన కలుగుతుందన్నారు. కీలకంగా గ్రామాల్లో ఇంటర్నెట్ సదుపాయాలు పెరగడం వలన ఆక్వా ఉత్పత్తులకు ఎగుమతులకు విశాఖపట్టణంలో ఇంటిగ్రెటెడ్ టెక్నాలాజీ పార్క్‌ను అందుబాటులోకి తీసుకుని వస్తున్నామన్నారు. విశాఖలో ఏర్పాటు చేసే ఎమర్జింగ్ టెక్నాలజీస్ యూనివర్శిటీలో రోబోటిక్, ఆర్టిఫియల్ ఇంటిలిజెన్స్. క్లౌడ్ కంప్యూటింగ్, బ్లాక్ చైన్ టెక్నాలాజీస్, డేటా అనలిటిక్స్ సైన్సెస్. విద్య, ఆరోగ్యం, వ్యవసాయం, నీటి వనరులు తదితర రంగాల్లో ఐటీ అప్లికేషన్లపై బోధన, పరిశోధన ఈ విశ్వవిద్యాలయం లక్ష్యమన్నారు. దేశంలోని ప్రఖ్యాత ఐఐటీ సహా వివిధ సాంకేతిక సంస్థలోని నిపుణులు దీనిపై త్వరలోనే నివేదిక సమర్పించనున్నాయని అధికారులు ఈ సమావేశంలో సీఎం జగన్‌కు వివరించారు. సీఎం జగన్ మాట్లాడుతూ ఐటీ కాన్సెప్ట్ సిటీల్లో మౌలిక సదుపాయాలు అత్యున్నత ప్రమాణాలతో ఉండాలన్నారు. వీలైనన్ని పరిశ్రమలను రాష్ట్రానికి తీసుకుని వచ్చే దిశలో ప్రణాళికయుతమైన కృషి అవసరమన్నారు ఈ సందర్భంగా ఆయన అధికారులకు మార్గదర్శకాలు జారీ చేస్తూ ఐటీ కాన్సెప్‌సిటీలు ఏర్పాటు చేస్తున్న చోట్ల స్థలసేకరణ జరగాలన్నారు. విశాఖలో ఎమర్జింగ్ టెక్నాలజీయూనివర్సిటీని ఏర్పాటు చేస్తామన్నారు.

## వారం - వర్జ్యం

తేది : 27-11-2023, సోమవారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
కార్తీకమాసం, దక్షిణాయనం,
శరదృతువు, శుక్లపక్షం
పౌర్ణమి మ.2.46, కృత్తిక మ.1.35,
వ.తె.5.32-7.08,దు.మ.12.11-1.02,
2)మ.2.31-3.16, అనురాధ కార్తె
శుభసమయం ఉ.9.20-10.10
రాహుకాలం ఉ.7.30-9.00 వరకు

## వార్తాఫలం

**మేషం :** కొంతమంది వ్యక్తులతో కలవడం ఇష్టంలేక ప్రయోజనాలను వదులుకుంటారు.

**వృషభం :** ఉన్నతాధికారులతో చాకచక్యంగా వ్యవహరిస్తారు. మీ ప్రతిభాపాటవాలు వెలుగుచూస్తాయి.

**మిథునం :** సాహసోపేతమైన నిర్ణయాలు తీసుకుంటారు. వైద్య విధానంలో మార్పులు చేస్తారు.

**కర్కాటకం :** ప్రత్యర్థులకు మీ శక్తి సామర్థ్యాలే జవాబు అవుతాయి. క్రయవిక్రయాలను సాగిస్తారు.

**సింహం :** బంధువర్గానికి సంబంధించిన కొన్ని వ్యవహారాలను స్వయంగా పర్యవేక్షిస్తారు.

**కన్య :** ఫలితాలను కూడా అదేవిధంగా సాధిస్తారు. ఆర్థిక సర్దుబాట్లను నేర్పుగా చేయగలుగుతారు.

**తుల :** వృత్తి, ఉద్యోగ వ్యాపారాల పరంగా సానుకూల ఫలితాలు. కీలక విషయాలలో ఓర్పును కనబరచండి.

**వృశ్చికం :** ధనమే అన్నింటికి మూలమని నమ్ముతారు, ఆరోగ్యం సామాన్యంగా ఉంటుంది.

**ధనుస్సు :** సంతాన యోగక్షేమాలకు అధిక ప్రాముఖ్యతనిస్తారు. భాగస్వామ్య వ్యాపారాలలో జాగ్రత్తలు అవసరం.

**మకరం :** ఒకానొక ముఖ్యమైన కార్యక్రమం వాయిదా పడుతుంది. ఆశించిన ధనసహాయం లభిస్తుంది.

**కుంభం :** మేనేజ్‌మెంట్ రంగంలోని వారికి అనుకూలం. ప్రయాణ సూచన. బహుమతులను అందుకుంటారు.

**మీనం :** నూతన వ్యాపారాలు ప్రారంభించడానికి అనుకూలం. చెప్పుకోదగిన ఇబ్బందులేర్పడవు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# జ్వాలాతోరణంకు సంకల్పం ప్రత్యేకపూజలు

## -హాజరైన చైర్మన్, ఇఒ



**శ్రీకాళహస్తి,డిసెంబర్ 26 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఆదివారం కార్తీక పౌర్ణమి సందర్భంగా ఉదయం భక్తిశ్రద్ధలతో కన్నుల పండువగా జ్వాలా తోరణం కార్యక్రమాలను నిర్వహించారు. ప్రతిఏడాది ఆలయంలో చొక్కాణి ఉత్సవాన్ని నిర్వహించటం ఆనవాయితి. ఈ నేపథ్యంలో ఈ ఏడాది చొక్కాణి ఉత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. తమిళనాడు సరిహద్దుల్లో ఉన్న శ్రీకాళహస్తీశ్వరాలయంలో కొన్ని తమిళ సంప్రదాయాలకు ప్రాధాన్యత ఇస్తున్నారు. తిరుణ్ణావమలైలో పౌర్ణమి సందర్భంగా అగ్నితో అభిషేకించటం ఆనవాయితి. ఈ ఆనవాయితి శ్రీకాళహస్తీశ్వరాలయంలో కూడా తరాల నుంచి నిర్వహిస్తున్నారు. రెండేళ్ళుగా కోవిడ్ కారణంగా ఒక ఏడాది బురివి తుపానుతో మరో ఏడాది చొక్కాణి ఉత్సవాన్ని ఏకాంతంగా నిర్వహించారు. ఈ ఏడాది ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు, ఇఒ కెయస్.రామారావుల సారథ్యంలో ఆలయ పురోహితులు అర్ధగిరిశర్మ, అలంకార గురుకుల్ రాజేష్ గురుకుల్‌లు వేద పండితుల శాస్త్రోక్తంగా వేదపండితులు మంత్రోచ్ఛారణల మధ్య జ్వాలాతోరణం కార్యక్రమం నిర్వహించే తాటిచెట్టుకు భక్తిశ్రద్ధలతో సంకల్పం చేశారు. ఉదయం నుంచి జ్వాలాతోరణం నిర్వహించే తాటిచెట్టుకు శాస్త్రోక్తంగా పూజలను నిర్వహించారు. **బాలదీపాల ఊరేగింపు:** సంప్రదాయబద్ధంగా వేద పండితులు వేద మంత్రాలను పఠిస్తుండగా అర్చకులు, ఆలయ పౌరోహితుల సారథ్యంలో బాలదీపాలను వెలిగించి చొక్కాణి చెట్టును తగులు బెట్టారు. శివయ్యను అగ్నితో పూజించే విధానాల్లో ఇదొకటి. అయితే చొక్కాణి ఉత్సవానికి స్థానిక భక్తులు విశేషసంఖ్యలో హాజరయ్యారు. తాటిచెట్టుకు తాటిమట్టలు కట్టి చివరన దీపం ఏర్పాటు చేసి తగుల బెట్టడం ఆనవాయితి.ఈ నేపథ్యంలో ఓ పరిచారకుడు దీపాన్ని చెట్టుపై ప్రతిష్ఠించారు. తరువాత తాటి మట్టలను కాల్చారు. జ్వాలాతోరణం కాల్చిన తర్వాత ఈ కర్రలను తీసుకునేందుకు భక్తులు ఎగబడడంతో సెక్యూరిటీ సిబ్బంది కట్టుదిట్టం చేయలేకపోయారు.

# విజయసాయికి అయన్నపాత్రుడు స్ట్రాంగ్ కౌంటర్

**అమరావతి, నవంబర్ 26, ప్రభాతవార్త ప్రతినిధి:** తెదేపా సీనియర్ నేత, మాజీ మంత్రి సిహెచ్ అయ్యన్నపాత్రుడు.. వైకాపా రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డికి ట్వీట్టర్‌లో స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. ' సాయి రెడ్డి. టిడిపి తెలంగాణలో పోటీ చేయటం లేదు అని ప్రకటించిందన్నారు.. టిడిపి సానుభూతి పరుల ఓట్లు కావాలి అనుకున్న అన్ని పార్టీ నాయకులు చంద్రబాబు అక్రమం అరెస్టును ఖండిస్తె కండువా కప్పుకుని మరీ ప్రచారం చేస్తున్నారన్నారు. మీ దొంగ నాయకుడలా చెల్లితో ఒక పార్టీ పెట్టించి, కాంగ్రెస్‌కు మద్దతు తెలిపే చీకటి రాజకీయం తామెప్పుడూ చేయం అని అన్నారు.. మద్దతు ఇవ్వాలి అనుకుంటే డైరెక్టుగానే ఇస్తాం అని తెలిపారు. మీలా అందితే జుట్టు, అందకపోతే కాళ్లు మా సిద్ధాంతం కాదని పేర్కొన్నారు.

# తిరుమల సమాచారం

## కొండలరాయుడికి నేతిదీపాల వెలుగులు

### - వేడుకగా కార్తీకదీపోత్సవం



**తిరుమల,నవంబర్ 26ప్రభాతవార్తప్రతినిధి:** పవిత్రమైన కార్తీక మాసం ...పౌర్ణమి ఘడియల్లో కలియుగవైకుంఠవాసుడు తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామి చెంత ఆలయ అర్చకులు నేతిదీపాలను సాంప్రదాయంగా వెలిగించారు. ప్రతి ఏటా కార్తీకమాసంలో పౌర్ణమిన కార్తీకదీపోత్సవ శోభ దేదీప్యమానంగా కొండంతా వెలుగులనిస్తుంది. ఆదివారం రాత్రి కార్తీకదీపాలను శ్రీవారి ఆలయంలో ఆగమోక్తంగా వెలిగించారు. కొత్త మూకుళ్ళలో(ఓడు) నేతిని నింపి దీపాలు వెలిగించి,శాస్త్రోక్తంగా ఛత్రచామర,మంగళవాయిద్యాల నడుమ ఈ నేతిదీపాలను తొలుత ఆలయంలోపల సన్నిధి నుండి బంగారువాకిలిలోపల కులశేఖరపడి, రాములవారిమేడ, ద్వారపాలకులు, బంగారువాకిలి, వెండివాకిలి, యోగనరసింహస్వామి ఆలయం, వరదరాజస్వామి సన్నిధి, ధ్వజస్తంభం, మహ ద్వారం, రంగనాయకుల మండపం, అఃలాండం, బేడి ఆంజనేయస్వామి ఆలయం, పుష్కరిణి పరిసరాల్లో నేతి దీపాలు వెలిగించారు. అనంతరం ఆలయంలోపల స్వామివారికి విశేష పూజలు, హారతి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పెద్దజీయర్‌స్వామి, చిన్న జీయర్‌స్వామి, టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి దంపతులు, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథమ్, ఆలయ ప్రధాన అర్చకుడు వేణుగోపాలదీక్షితులు, ఆలయ అధికారులు, అర్చకులు పాల్గొన్నారు.




# కేంద్ర సంక్షేమ పథకాలు అర్హులకు అందించాలి

## - మూడు జిల్లాల ప్రత్యేక నోడల్ అధికారి తారక ప్రసాద్

**రణస్థలం (శ్రీకాకుళం జిల్లా), నవంబరు 26ప్రభాతవార్త** కంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వికసిత్ భారత్ ఎంకల్ప్ యాత్ర కార్యక్రమం శ్రీకాకుళం జిల్లా, రణస్థలం మండలంలోని కోటపాలేం, కొచ్చెర్ల గ్రామాల్లో ఆదివారం జరిగింది. ఈ కార్యక్రమానికి మూడు జిల్లాల ప్రత్యేక నోడల్ అధికారి తారక ప్రసాద్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రం ప్రభుత్వం అమలు చేస్తున్న 17పథకాలపై ప్రతీ గ్రామ పంచాయతీల్లో అవగాహన కల్పించాలన్నారు. అలాగే ఈ పథకాలకు అర్హులైన ప్రతిఒక్కరికీ మంజూరు చేయాలని ఆయన సూచించారు. ఈ పథకాలపై ప్రతీ గ్రామ పంచాయతీల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించి అర్హులను ఎంపిక చేయాలని ఆయన సూచించారు. ఆదివారం నుంచి ప్రారంభమైన ఈ కార్యక్రమాలు డిసెంబరు 12వరకు రోజుకు రెండు పంచాయతీల్లో నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. జెడ్పీ సిఈఓ ఆర్ వెంకటరమణ మాట్లాడుతూ గడిచిన పదేళ్లుగా కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజా సంక్షేమ పథకాలను గ్రామ స్థాయిలో వివరించేందుకు ప్రత్యేకంగా ఎనిమిది ఐసిఈ వ్యాన్లను ఏర్పాటు చేశారని, ఈ వ్యాన్లు జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీల్లో పథకాలపై ప్రచారం చేస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఎ పిడీ విద్యాసాగర్, డెప్యూటీ జిల్లా వైద్యాధికారి ఎమ్ అనురాధ, రణస్థలం మండల ప్రత్యేకాధికారి బి దుర్గారావు, మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఆర్‌వి రమణమూర్తి, సిడిపిఓ ఝాన్సీ, ఎపిఎమ్ వెంకట రత్నం, పాతర్లపల్లి పిహెచ్‌సి వైద్యాధికారి కృష్ణ చైతన్య, కోటపాలేం సర్పంచ్ గొర్లె జగదీశ్వరరావు, పలువురు అధికారులు పాల్గొన్నారు.

# నియంత సర్కార్‌కు రాజ్యాంగ దినోత్సవం జరుపుకునే హక్కులేదు: నారాలోకేష్

**అమరావతి, నవంబర్ 26, ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రజస్వామ్యాన్ని ఖూనీచేసి, బిఆర్‌అంబేద్కర్‌రాసిన రాజ్యాంగాన్ని ధిక్కరించి, తన తాత రాజారెడ్డి రాజ్యాంగం అమలుచేస్తున్న జగన్ అనే నియంత సర్కార్‌కు రాజ్యాంగ దినోత్సవం జరుపుకునే హక్కు లేదని టిడిపి జాతీయప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పేర్కొన్నారు.. నిలదీస్తే నిర్బంధం, సర్కారు అవినీతి అరాచకాలను ప్రశ్నిస్తే ప్రాణాలు తీసిన జగన్ ఆటవిక పాలనను అంతమొందించేందుకు ప్రజలు ఉద్యమించాలన్నారు.. జగన్ నేర క్రూరపాలనకుబలైన వారిందరికీ కన్నీటి నివాళులు అని పేర్కొన్నారు. ప్రజాస్వామ్య విలువలు కాపాడటానికి అంబేద్కర్ రాజ్యాంగ స్ఫూర్తితో పనిచేస్తున్న మహానుభావులు , ప్రజలకు రాజ్యాంగ దినోత్సవ శుభాకాంక్షలు అని తెలిపారు. వైకాపా నేతల భూదాహం యువ వైద్యుడిని బలితీసుకుందని లోకేష్ దుయ్యబట్టారు. వైకాపా మాజీ మంత్రి కురసాల కన్నబాబు తమ్ముడు కళ్యాణ్ భూదందాలు, దౌర్జన్యాలు భరించలేక కాకినాడకు చెందిన యువ వైద్యుడు నున్న శ్రీకిరణ్ ఆత్మహత్యకు పాల్పడటం బాధాకరమని లోకేష్ పేర్కొన్నారు.. శ్రీకిరణ్‌కు చెందిన ఐదు ఎకరాలు కొనుగోలు చేసి డబ్బులు ఇవ్వకుండా, ఒరిజినల్ డాక్యుమెంట్లు తనవద్దే ఉంచుకున్న వైకాపా నేత కన్నబాబు తమ్ముడు కళ్యాణ్ వేధిస్తుండటం వల్లే యువడాక్టర్ బలవన్మరణానికి పాల్పడ్డాడని పేర్కొన్నారు.. ఇదిముమ్మాటికీ వైకాపా భూబకాసురులు చేసి హత్య అన్నారు.. శ్రీకిరణ్ మృతికి కారకులైన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, ప్రాణాలు తీసుకోవటం ఈ సమస్యకి పరిష్కారం కాదన్నారు.. బాధితులంతా ఏకమై రాష్ట్ర వ్యాప్తంగా వైకాపా దందాలు, కబ్జాలను ఎదిరించాలన్నారు.. అపుడే ఈ వైకాపా సైకోలు తోకముడుస్తాయన్నారు.

# తిరుపతి అభివృద్ధికి కృతనిశ్చయం

## - భూపిరాట్టిమార్గం ప్రారంభించిన జీయర్‌స్వాములు

**తిరుపతి,నవంబర్ 26ప్రభాతవార్తప్రతినిధి:** ఆధ్యాత్మిక నగరం తిరుపతిని అభివృద్ధిచేయడమే ఆశయంగా తీసుకుని పనిచేస్తున్నామని, ప్రజాభివృద్ధి విషయంలో వెనుకడుగు వేసేప్రసక్తేలేదని టిటిడి చైర్మన్, తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకర్‌రెడ్డి ఉద్ఘాటించారు. తిరుపతి నగరంలోని తిలకరోడ్డు నుండి జబ్బార్‌లేఔట్ కూడలి మీదుగా నూతనంగా నిర్మించిన భూపిరాట్టి మార్గాన్ని ఆదివారం ఉదయం టిటిడి పెద్దజీయర్‌స్వామి,చిన్నజీయర్‌స్వామితో కలసి టిటిడి చైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి ప్రారంభించారు. రామానుజాచార్యుల తల్లి భూపిరాట్టి పేరుపై నూతన రహదారిని నిర్మించి ప్రారంభించడం జరిగిందన్నారు. తిరుపతి అభివృద్ధికి పాటుపడుతున్న తమపై ఎన్ని విర్శలు చేసినా వెనుకడుగు వేయమని, దేశంలోనే తిరుపతి ఖ్యాతినిమరింత విస్తరించేందుకు శ్రమిస్తూనే ఉంటామన్నారు. తిరుపతి ప్రజల అభివృద్ధే ప్రధాన ధ్యేయమన్నారు. ఈ కార్యక్రమంలో తిరుపతి నగరపాలక మేయర్ డాక్టర్ శిరీష, కమిషనర్ హరిత, ఉపమేయర్లుముద్రనారాయణ, భూమన అభినయ్‌రెడ్డి, కార్పొరేటర్ ఉదయ్‌వంశీ, వైసిపి నాయకులు, నగరపాలకసంస్థ అధికారులు పాల్గొన్నారు.

# అందరికీ శుభాలు కలగాలి

## - శ్రీవారి దర్శనంలో ప్రముఖులు



**తిరుమల,నవంబర్ 26ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామి కరుణాకటాక్షాలతో తెలుగురాష్ట్రాల్లోని ప్రజలకు అన్నీ శుభాలు కలిగించాలని, అందరికీ మంచి జరగాలని స్వామివారిని ప్రార్థించినట్లు ప్రముఖులు తెలిపారు. ప్రజలు దైవనామస్మరణతోనే మంచి జరుగుతుందన్నారు. ఆదివారం ఉదయం హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ రవి కుటుంబం, రాష్ట్ర ప్రోటోకాల్ డైరెక్టర్ బాలసుబ్రమ్యంరెడ్డి, కేంద్రమంత్రి వీరేంద్రకుమార్, సినీ డైరెక్టర్ శ్రీధర్ ఓదెలా తదితరులు ఉదయం విఐపి బ్రేక్ దర్శనాల సమయంలో ఆలయంలోనికి చేరుకుని దేవదేవుడిని దర్శించుకున్నారు.

మూలవిరాట్టు దర్శనం అనంతరం కానుకలు సమర్పించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడిఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

# ప్రీపెయిడ్ ట్యాక్సీలకు గ్రహణం!

## డ్రైవర్ల దోపిడీ నుండి భక్తులను దేవుడే కాపాడాలి



**ప్రభాతవార్త ప్రతినిధి - తిరుమల:** ఎన్నోవ్యయప్రయాసలకోర్చి తమ మొక్కులుతీర్చుకునేందుకు ఇష్టదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామిచెంతకు వస్తున్న భక్తులను తిరుమలకొండపై ట్యాక్సీడ్రైవర్లు, యాజమాన్యం నిలువుదోపిడీ చేస్తున్నారు. కొంతదూరానికి కూడా భక్తుల నుండి అధిక ఛార్జీలు వసూలుచేస్తున్నారనే ఆరోపణలు, ఫిర్యాదులు బలంగా ఉన్నాయి. ట్యాక్సీడ్రైవర్ల దోపిడీపై పలుమార్లుభక్తులు"డయల్ యువర్ ఇఒ"కు ఫిర్యాదు చేశారు. నిర్ణీత ఛార్జీలు వసూలుచేసేలా, ప్రీపెయిడ్ ట్యాక్సీలు నడిపేలా టిటిడి, తిరుపతి జిల్లా పోలీసుశాఖ చర్యలు తీసుకుంటుందని తెలిపారు. అయితే గత ఆరునెలల నుండి తిరుమలలో ప్రీపెయిడ్ ట్యాక్సీల అమలు ఆదిలోనే గ్రహణం పట్టింది. దీనివెనుక కొందరి ట్యాక్సీయజమానుల ఒత్తిళ్ళు అధికారులపై రావడంతోనే నిమ్మకుండిపోయారనేది వాదన వినిపిస్తోంది. తిరుమలకు దేశవిదేశాల నుండి భక్తులు తమ మొక్కులు తీర్చుకునేందుకు తరలివస్తుంటారు. రోజూ లక్షమందివరకు భక్తులు వస్తుంటేవీరిలో 70శాతంమంది భక్తులు ఆర్టీబస్సులు, రైళ్ళలోనే చేరుకుని తిరుమలకు ఆర్టీసి బస్సుల్లో, ట్యాక్సీల్లో వస్తుంటారు. వీరంతా గదుల కోసం సిఆర్ఓ , పద్మావతి విచారణకార్యాలయం, ఛైర్మన్ క్యాంపు కార్యాలయం, జెఇఒ కార్యాలయాలకు చేరుకోవడానికి ట్యాక్సీలపై ఆధారపడాల్సి వస్తోంది. తిరుమలలో రాంభగీచా బస్టాండ్, వెంకన్న ఆలయం ముందురోడ్డుపై నుండి సిఆర్ఓ, పిఏసిలు, పద్మావతివిచారణ కార్యాలయాలకు చేరుకోవాలంటే 300రూపాయలు నుండి ఏకంగా 500 రూపాయలు డిమాండ్ చేస్తున్నారు. ఇక స్థానికంగా ఉన్న ఉమ్మడి ఆలయాల పేరుతో భక్తులను మరీ నిలువుదోపిడీ చేస్తున్నారు. తిరుమలలో పలుప్రాంతాల సందర్శనకు ప్రైవేట్ ట్యాక్సీడ్రైవర్ల చేతిలో దగాపడుతున్నారనే ఆవేదన వెలిబుస్తున్నారు. తమ చేతిలోని డబ్బులు ట్యాక్సీలకు ఖర్చయితే తిరుగుప్రయాణం ఎలా అనే ఆవేదన కూడా అధికశాతంమంది భక్తులు వ్యక్తం చేస్తున్నారు. కొండపై ఉచిత బస్సులు (ధర్మరథాలు)నడుస్తున్నా ప్రైవేట్ ట్యాక్సీలపై ఆదారపడుతుంటారు. ఇక గోవిందుని దర్శనానికి వైకుంఠమ్ 1క్యూకాంప్లెక్స్, ఏటిసి క్యూలైన్, ఏటిజిహెచ్ క్యూలైన్, వైకుంఠమ్ 2 క్యూలైన్‌ల వద్దకు చేరుకోవడానికి ట్యాక్సీలే శరణ్యం.

**-ప్రీపెయిడ్‌ట్యాక్సీ మాటే మరిచారు!:** తిరుమల కొండపై భక్తులు గదులు పొందడానికి విచారణ కార్యాలయాల వద్దకు వెళ్ళాలన్నా, దర్శనానికి చేరుకోవాలన్నా ప్రైవేట్ ట్యాక్సీలే .భక్తులకు సేవల పేరుతో,బయటి ప్రాంతాలనుంచి వస్తున్న యాత్రికులపై ఆధారపడి దాదాపుగా 4వేల వరకు ట్యాక్సీలు ఉన్నాయి. తిరుమలలోనే 1,500వరకు ట్యాక్సీలు స్థానికంగా తిరుగుతుంటాయి. ఇక తిరుమలలో స్థానిక ఆలయాలు పాపవినాశనం, జాపాలి, ఆకాశగంగ, వేణుగోపాలస్వామి ఆలయం, శిలాతోరణం, శ్రీవారిపాదాలు ఇలా భక్తులు సందర్శించడానికి సుముఖత చూపుతున్నారు.

ఆర్టీసి బస్సుల్లో ఈ ప్యాకేజీ 120 రూపాయలుగా నిర్ణయించారు. ట్యాక్సీడ్రైవర్లు వాహనాలను బట్టి భక్తులకు సౌకర్యంగా ఒక్కొక్కరికి 150 రూపాయలు వసూలు చేస్తుంటారు. పదిమంది వరకు భక్తులు ఉంటే ప్యాకేజీగా 1,500నుండి 2వేల రూపాయల వరకు అద్దె వసూలుచేస్తుంటారు. ఇక తిరుమల నుండి తిరుపతికి ఒక్కో భక్తునికి 110 రూపాయలు ఛార్జీలెక్కన ఐదుమంది, ఆరుమంది, పదిమంది వరకు ప్రయాణించే వారికి ట్యాక్సీల ధరలు వసూలుచేస్తున్నారు. ఇవన్నీ కూడా భక్తులకు భారంగానే మారిందనే ఫిర్యాదులు టిటిడి కాల్‌సెంటర్‌కు, తిరుపతి జిల్లా పోలీసు అధికారులకు అందాయి.

దీనిపై రెండు విభాగాలు కూలంకుషంగా చర్చించి భక్తులకు సేవలందించేందుకు తిరుమల కొండపై "ప్రీపెయిడ్ ట్యాక్సీ"లే శరణ్యమని భావించారు. ఆచరణకు మాత్రం నోచుకోలేదు. ఇప్పటికే తిరుపతి నగరంలో తిరుపతి ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో రైల్వేస్టేషన్ వద్దో "ప్రీపెయిడ్ ట్యాక్సీ"స్టాండ్‌లు విజయవంతంగా నిర్వహిస్తున్న విషయం విదితమే.

# 79 రోజుల విరామం తర్వాత నేటి నుంచి 'యువగళం'

## - ఇప్పటికే 2,852.4 కి.మీ సాగిన పాదయాత్ర

## - పలుచోట్ల ముఖాముఖి సమావేశాలు

**అమరావతి, నవంబర్ 26, ప్రభాతవార్త ప్రతినిధి:** తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన 'యువగళం' పాదయాత్ర 79 రోజుల సుదీర్ఘ విరామానంతరం మళ్లీ ప్రారంభం కానుంది.. ప్రజా సమస్యలను తెలుసుకోవటం, ప్రభుత్వం ప్రజావ్యతిరేక చర్యలకు పాల్పడుతోందని ఎలుగెత్తుతూ లోకేష్ చేపట్టిన యాత్ర టిడిపి అధినేత చంద్రబాబు అరెస్టు, జైలుకు పంపటంతో అనివార్య పరిస్థితుల్లో సెప్టెంబర్ 9న కోనసీమలోని రాజోలు నియోజకవర్గం పొదలాడ వద్ద లోకేష్‌తన పాత్రయాత్రకు విరామం ప్రకటించిన సంగతి విదితమే. అనంతరం ఢిల్లీలో న్యాయపోరాటం చేస్తూనే లోకేష్ జాతీయస్థాయి నేతల మద్దతు కూడగడుతూ, జాతీయ మీడియాలో తన గళాన్ని విన్పించారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్మును కలిసి రాష్ట్రంలోని పరిస్థితులపై ఆమె దృష్టికి తీసుకెళ్లారు. తమ అధినేతను అక్రమంగా అరెస్టుచేసి జైలుపాలుచేసిందన్నారు. ఇదిలా ఉండగా, తాజాగా చంద్రబాబుకు రెగ్యులర్ బెయిల్‌మంజూరు కావటంతో మరోవైపు చంద్రబాబు కూడ త్వరలో ప్రజాక్షేత్రంలోకి అడుగుపెట్టేందుకు సంసిద్ధులవుతున్నారని పార్టీవర్గాల సమాచారం.. తాజా పరిణామాలను పార్టీ పెద్దలతో చర్చించిన లోకేష్, అడ్డండకులను అధిగమించి ఈనెల 27వ తేదీ నుంచి గతంలో ఆయన పాదయాత్ర నిలుపదల చేసిన రాజోలు నియోజకవర్గం పొదలాడ నుంచి



'యువగళం'ను పునఃప్రారంభించాలని నిర్ణయించారు. ఉమ్మడి గోదావరి జిల్లాలో 8 అసెంబ్లీ నియోజకవర్గాలను కవర్‌చేస్తూ కొనసాగనున్న యువగళం పాదయాత్ర తుని మీదుగా ఉమ్మడి విశాఖ జిల్లాలోకి ప్రవేశించనుంది.. కుప్పం శ్రీ వరదరాజస్వామి పాదాల చెంత నుంచి జనవరి 27న ప్రారంభమైన యువగళం 208 రోజులపాటు కొనసాగి, 2,852.4 కి.మీ. మేర పూర్తిచేసుకుంది... ఇప్పటి వరకు 9 ఉమ్మడి జిల్లాల్లో 84 అసెంబ్లీ నియోజకవర్గాల్లో పాదయాత్ర సాగింది.. 208 రోజులపాటు సాగినయాత్రలో లోకేష్‌కు 4వేలకు పైగా వినతిపత్రాలు అందాయి.. లక్షలాది ప్రజలు నేరుగా కలుసుకుని తమ సమస్యలు చెప్పుకున్నారు. అంతేకాదు కోటి మంది ప్రజలు ఆయనతో కనెక్ట్ అవ్వటం విశేషం. చిత్తూరు జిల్లా నుంచి పశ్చిమ గోదావరి జిల్లా వరకు సాగిన యాత్రలో ప్రజలుదారిపొడవునా ఆయన నీరాజనాలు పలికారు.. విజయవాడ సిటీలో స్వచ్ఛందంగా తరలివచ్చి తెల్లవారుజామున 3.30 వరకు ఆయన రాకకోసం ఎదురుచూసిన వైనం తెలిసిందే..మరోవైపు రాయలసీమలో ఈ యాత్ర ఒకింత చరిత్ర సృష్టించింది..ఇక్కడ 124 రోజలపాటు 44 అసెంబ్లీ నియోజకవర్గాల మీదుగా 1587 కి.మీ పాదయాత్ర పూర్తిచేశారు. తెదేపా అధికారంలోకివచ్చాక ఆయా నియోజకవర్గాల్లో తాము ఏం చేస్తామనేది స్పష్టంగా చెబుతూ రాబోయే ఎన్నికల్లో తెదేపా అభ్యర్థులను ఆశీర్వదించాలని లోకేష్ ప్రజలనుకోరారు.. పాదయాత్ర కొనసాగుతున్న తరుణంలోనే ప్రతి నియోజకవర్గంలో వివిధ వర్గాలతో లోకేష్ ముఖాముఖీ సమావేశాలు నిర్వహించారు.. ప్రజలెదుర్కొంటున్న సమస్యలపై ఆయన లోతైన అధ్యయనం చేస్తూ, అధికారంలోకి వచ్చాక తాము ఏం చేయబోతున్నామనే విషయాన్ని స్పష్టం చేయనున్నారు. అంతేకాదు ప్రతి జిల్లాలో ప్రత్యేక కార్యక్రమాల నిర్వహణకు సన్నద్ధం అవుతున్నారు. తనయాత్రలో సరికొత్త సంప్రదాయానికి శ్రీకారం చుట్టారు. ప్రతి వంద కిలోమీటర్ల మజిలీలో ఒక శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తూ, ప్రభుత్వం అధికారంలోకి రాగానే అభివృద్ధి కార్యక్రమాన్ని చేపడతామని ప్రకటిస్తున్నారు.



# అంతర్జాతీయ తెలుగు మహాసభలకు విచ్చేయనున్న మిజోరం గవర్నర్

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, నవంబర్ 26, ప్రభాతవార్త** రాజమహేంద్రవరంలో జనవరి 2024లో జరిగే అంతర్జాతీయ తెలుగు మహా సభలకు మిజోరం గవర్నర్ కంభంపాటి హరిబాబు విచ్చేయనున్నారని ఆంధ్ర సారస్వత పరిషత్ అద్యక్షులు గజల్ శ్రీనివాస్ తెలిపారు.గవర్నర్ కంభంపాటిని విశాఖపట్నంలో ప్రత్యేకంగా కలిసి తెలుగు మహాసభలకు రావాలని ఆహ్వానించామని గజల్ శ్రీనివాస్,చైతన్య విద్యా సంస్థల చైర్మన్ చైతన్యరాజులు తెలిపారు.జనవరి 6న జరిగే కృతజ్ఞతాంజలి సభకు ముఖ్య అతిథిగా విచ్చేసి తెలుగు మహాసభలకు సహకరించిన వదాన్యులను,కళాకారులను సత్కరించి ఆత్మీయ సందేశాన్ని ఇవ్వనున్నారని తెలిపారు.ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ శ్రీ రాజరాజ నరేంద్రుల వారి పట్టాభిషేక మహోత్సవ సహస్రాబ్ది సందర్భంగా సాంస్కృతిక రాజధాని రాజమహేంద్రవరం గైట్ ఇంజనీరింగ్ కళాశాల ప్రాంగనంలో సారస్వత పరిషత్ సంస్థ,చైతన్య విద్యా సంస్థల సంయుక్త ఆద్వర్యంలో 5,6,7 జనవరి 2024లో నిర్వహించనున్న అంతర్జాతీయ తెలుగు మహా సభల ద్వారా ఆంధ్రమేవ జయతే అనే నినాదంతో తెలుగు భాషా వైభవాన్ని విశ్వవ్యాప్తం చేసే దిశగా కృషి చేస్తున్నామన్నారు.

# అంబేద్కర్ ఆశించిన రాజ్యాంగ ఫలాలు రాష్ట్రంలో పేదలకు అందడం లేదు: అచ్చెన్నాయుడు

**అమరావతి, నవంబర్ 26, ప్రభాతవార్త ప్రతినిధి:** రాజ్యాంగం ఎంత చెడ్డదైనా,, పాలకుడు మంచివాడైతే అది మంచి ఫలితాలు ఇస్తుందని, రాజ్యాంగం ఎంత మంచిదైనా పాలకుడు చెడ్డవాడైతే అది చెడ్డ ఫలితాలను ఇస్తుందని డాక్టర్ అంబేద్కర్ ఆనాడేచెప్పారని ఈ మాట విటుంటే జగన్ లాంటి దుర్మార్గులు ఉంటారని నాడే అంబేద్కర్ ఊహించి ఉంటారని ఎపి టిడిపి అధ్యక్షుడు అచ్చెన్నాయుడు అన్నారు. దేశంలని ప్రతి వ్యక్తి కుల,మత బేధాలు లేకుండా అందరికీ సమాన హక్కుల కల్పించాలని నాడు అంబేద్కర్ తలచారని, నాడు అంబేద్కర్ కలలుగన్న రాజ్యాంగ ఫలాలు నేడు రాష్ట్రంలో నేడు రాష్ట్రంలో కాలరాయబడుతున్నాయన్నారు.. దళిత, గిరిజులపై దాడులు అరికట్టాలని నాడు తెదేపా ప్రభుత్వం జస్టిస్ పున్నయ్య కమిషన్ ఏర్పాటు చేసి అనేక రక్షణ చర్యలకు చట్టాలు తీసుకొచ్చిందన్నారు. జగన్‌రెడ్డి పాలనలో పేదలకు అంబేద్కర్ ఫలాలు అందకపోవటమే కాకుండా వారిపై దుర్మార్గమైన దమనకాండ కొనసాగుతోందన్నారు. వైకాపా పాలనలో 28 మంది ఎస్సీలను పొట్టనపెట్టుకున్నారన్నారు. భారత రాజ్యాంగం రాష్ట్రంలో అమలు జరగాలంటే , హరిజన, గిరిజన, బడుగు వర్గాలు ఈ రాష్ట్రంలో తలెత్తుకు తిరగాలంటే జగన్‌మోహన్‌రెడ్డిని అధికారం నుంచి దింపాలన్నారు. తెదేపా ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ ను త్రికరణశుద్ధిగా అమలు చేస్తే దాన్ని జగన్‌రెడ్డి నిర్వీర్యం చేశారన్నారు. తెదేపా ప్రభుత్వం దళితులకు ఇచ్చిన భూములను సైతం లాక్కున్నారన్నారు. రాజ్యాంగం ప్రసాదించిన స్వాతంత్ర్య ఫలాలు అందరికీ అందాలంటే పేదల పార్టీ అయిన తెదేపా అధికారంలోకి రావాలన్నారు.

**KAKINADA URBAN DEVELOPMENT AUTHORITY**
'e' PROCUREMENT NOTICE
**No. KAUDA/ENG/2023-24/23, Dated:25.11.2023**
Online tenders are invited through e-procurement platform for **3 works** of value **Rs. 84 Lakhs** at beach park kakinada under KAUDA Development funds. Bid submission last date: **02.12.2023 @ 4.30 PM**. Further details can be seen at **www.eprocurement.gov.in.** Cell No. 6281158881.
Sd/- **Vice Chairman, KAUDA, Kakinada**

వార్త

గొడ్డలిచే నరికిన చెట్టు చిగురిస్తుంది. అయితే మాటలచేత చెడిన పని మాత్రం చక్కబడదు.

-విదురనీతి

# అవినీతికి కళ్లెం.. మాటల్లోనే!

శతకోటి దరిద్రాలకు అనంతకోటి ఉపాయాలంటారు. అవినీతిని అరికట్టేందుకు ఎన్ని చట్టాలు చేస్తున్నా, మరెన్ని చర్యలు తీసుకుంటున్నా ఏదో ఒక రూపంలో అవినీతి పెరుగుతున్నదే తప్ప తగ్గడం లేదు. అలాగే ఎంతగా అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలు చేపట్టేకొద్దీ అవినీతి అంతగా పెరిగిపోతున్నది. అవినీతి, అభివృద్ధి కలిసి పయనించలేవు. అభివృద్ధి ముందుకు అడుగులు వేస్తుంటే అవినీతి వెనక్కి గుంజుతుంటుంది. తెలుగు రాష్ట్రాల్లో అవినీతిని అదుపు చేసేందుకు పటిష్టమైన చర్యలు తీసుకుంటామని ఎంతటివారినైనా వదిలిపెట్టే ప్రసక్తే లేదని పాలకులు ఎన్నోసార్లు హెచ్చరికలు జారీ చేశారు. పదేపదే ప్రకటనలు గుప్పించారు. ఆమాటకొస్తే దేశ వ్యాప్తంగా కూడా అవినీతి మామూలు స్థాయిలో లేదు. అవినీతి ఏ రూపంలో ఎక్కడ ఉన్నా కూకటివేళ్లతో పెకిలించివేస్తామని కేంద్ర పెద్దలుకూడా ఎన్నోసార్లు వక్కాణించారు. కానీ ఆచరణకు వచ్చేసరికి అవి మాటల వరకే పరిమితమవుతున్నాయి. ప్రధానంగా అవినీతి రెండు, మూడు రకాలుగా ఉంటుంది. అందులో ఒకరకం మూడో మనిషికి కనపడదు. ఇచ్చిపుచ్చుకునే చేతులు రెండూ అదృశ్యంగానే ఉంటాయి. ఆ అదృశ్య హస్తాలు మూడోనేత్రానికి దృశ్యమానమయ్యే అవకాశం ఉండదు. సమయం, సందర్భాలను బట్టి వదంతులు, ఆరోపణలు, నిజానిజాలు వ్యక్తిగత గుణగణాలు, గత, ప్రస్తుత పరిస్థితులను బట్టి వనరుల తాహతును బట్టి ఎవరికివారు ఊహాజనితమైన నిర్ణయానికి రావాల్సిందే. అంతేకాని ఇది ఫొటోలతోనో, ప్రత్యక్ష సాక్ష్యులతోనో రుజువు చేయడం సామాన్యులకు సాధ్యమయ్యేపనికాదు. ముడుపులు ఇచ్చినవారు, తాము ఇచ్చినట్టు చెప్పరు. తీసుకున్నవారు తాము తీసుకున్నట్లు వెల్లడించరు. ఎవరైనా ఆరోపించినా ఇద్దరు కలిసి ఖండిస్తారు. ఈ అవినీతిని అరికట్టడానికి కొంత కష్టపడాల్సివస్తుంది. అలాంటి అవినీతిని కూడా కొన్ని సందర్భాల్లో మన దర్యాప్తు సంస్థలు అహర్నిశలు కృషి చేసి వ్యూహాలతో వెలికి తీయగలుగుతున్నారు. కానీ మరొక రకం అవినీతి బాహాటంగా ప్రజలందరి ముందు వికృతరూపం ధరించి నాట్యం చేస్తున్నా పట్టించుకోకపోవడం దురదృష్టకరం. గతంలో పాలించిన నేతలుకొందరు ఇలా అప్రతిష్టపాలైన సంగతి అందరికి తెలిసిందే. ఈ విషయంలో నిర్లక్ష్యం చేస్తే ఆ తర్వాత ఏర్పడే పరిణామాలు పాలకులను చుట్టుముట్టక తప్పవు. ప్రజలకు ప్రత్యక్షంగా సంబంధం ఉన్న విభాగాల్లో జరుగుతున్న అవినీతే ప్రభుత్వాలను అప్రతిష్ట పాలు చేస్తుంది. మునిసిపల్, పోలీసు, రెవెన్యూ, ఎక్సైజ్ తదితర శాఖల్లో బాహాటంగా జరుగుతున్న అవినీతి అందరికి తెలిసిందే. ముఖ్యంగా హైదరాబాద్ ట్రాఫిక్ విభాగంలో పోలీసుల ధాటికి ద్విచక్రదారులు ఎగువ మధ్య తరగతి వాహనదారులు పడుతున్న ఇబ్బందులు అన్నీఇన్నీకావు. నెలనెలా ఎవరెవ్వరు ఎంత మామూలు తీసుకుంటున్నారో బహిరంగంగానే చర్చ జరుగుతున్నది. ప్రజలను పీడించి బాహాటంగా తీసుకుంటున్న అవినీతే అసలు సమస్య. కొందరు అధికారులు బరితెగించిపోతున్నారు. ప్రజలతో ప్రత్యక్ష సంబంధాలున్న శాఖలతో ఈ అవినీతి పెరగడం ఆందోళన కలిగిస్తున్నది. కష్టపడకుండా వీలైనంత త్వరగా లక్ష్మీపతులు కావాలనే దురాశ ఉన్నత స్థాయిలో కూడా పెరగడంతో ఈ దుష్పరిణామాలు సంభవిస్తున్నాయి. బాధ్యత కలిగిన ఉన్నత పదవుల్లో ఉన్న కొందరు అధికారులు సైతం డబ్బు ఆశలోపడి మరే విషయాలు పట్టించుకోవడం లేదు. గౌరవమర్యాదల గూర్చి ఆలోచించడం లేదు. డబ్బు సంపాదనే ధ్యేయంగా పని చేస్తున్నారు. ఇలాంటి ఆలోచనలే కొందరి అధికారులను, మరికొందరు ఉద్యోగులను అడ్డమైన గడ్డితినేందుకుప్రోత్సహిస్తుంది. దిగజారుతున్న ఈ మానవతా విలువల పరిస్థితుల పట్ల నిజాయితీపరులైన అధికారుల వేదన మౌన రోదనగా మిగిలిపోతున్నది. విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అవినీతి నిరోధకశాఖ అంటూ విభాగాలను పెంచుకుంటూ పోతున్నారనే తప్ప అక్కడ సమర్థులు, అంకిత భావం కలిగిన అధికారులను నియమించడంలో విఫలమవుతున్నారేమోననిపిస్తున్నది. ప్రభుత్వం చేపట్టే సంక్షేమ కార్యక్రమాల్ల జరుగుతున్న అవినీతి గురించి ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. ఏ పథకం ప్రవేశపెట్టినా అవినీతిపరులకు కల్పతరువుగా మారిపోతున్నాయి. ఏదోరూపంలో హస్తలాఘవం ప్రదర్శించి కమిషన్లు అందుకుంటున్నారు. చివరకు దళితులకు ఇస్తున్న దళితబంధు పథకంలో కూడా కమిషన్ల కోసం కక్కుర్తిపడ్డారంటే ఏమనుకోవాలి? దళారుల పాత్ర పెరిగేకొద్దీ అవినీతి విజృంభించిపోతున్నది. రాజకీయ అండఉంటే ఎంతటి అవినీతికి పాల్పడినా తమకుఎలాంటి ఇబ్బందులు ఉండవనే ధైర్యం ఈ లంచగొండి అధికారుల్లో పెరిగిపోతున్నది. తెలుగురాష్ట్రాలు ఆర్థికపరంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి. తెలంగాణ ధనిక రాష్ట్రంగా చెప్పుకున్నా ఆర్థికపరిస్థితి అంతంత మాత్రంగానే ఉన్నది. ఆంధ్రప్రదేశ్ పరిస్థితి అయితే మరింత దారుణంగా ఉంది. ఉద్యోగులకు నెలనెలా ఇచ్చేజీతాలు చెల్లించేందుకు ఇబ్బందిపడాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. ఇప్పటికే లక్షలాది కోట్ల అప్పులు చేశారు. వడ్డీరూపేణ యేటా వేలాది కోట్ల రూపాయలు చెల్లిస్తున్నారు. ఇలా అప్పులు తెచ్చుకున్న నిధులు అవినీతిపరుల పాలుకాకుండా చూడాల్సినబాధ్యత పాలకులపై ఉంది. తెచ్చిన, తెస్తున్న కోట్లాది రూపాయలు వడ్డీతోసహా ప్రతిపైసా ప్రజలే చెల్లించాలనే వాస్తవాన్ని పాలకులు విస్మరించకూడదు. అంతేకాదు అవినీతిని అదుపు చేయకుండా ఎన్ని అప్పులు చేసినా పన్నుల రూపేణా ప్రజల నుండి ముక్కుపిండి ఎన్నివేల రూపాయలు వసూలు చేసి సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినా ఆశించిన ఫలితాలు చేకూరవు.

మాటలతో నీ శక్తిని వ్యర్థం చేయక, కార్యరూపంలో సాధించి చూపెట్టు.



స్వామి వివేకానంద

ప్రకృతివలె మాటలు కూడా మనలోని అంతరాత్మను సగం బహిర్గతపరచి, సగం దాచిపెడతాయి.



టెనిసన్

## ప్రజావాక్కు



### ఎన్నికల సిబ్బందికి ఓటు హక్కు!

తెలంగాణలో రాష్ట్రంలో మరోవారంలో జరగబోయే ఎన్నికల యజ్ఞంలో ప్రత్యక్షంగా విధులు నిర్వహించే ఎన్నికల సిబ్బందికి ఓటు హక్కును కల్పించడంలో రాష్ట్రవ్యాప్తంగా అయోమయం నెలకొంది. రాష్ట్ర ఎన్నికలఅధికారులు స్పష్టమైన విధి విధానాలు నిర్దేశించినప్పటికీ క్షేత్రస్థాయిలో అవి అమలు కావడం లేదు. ఉద్యోగులకు బ్యాలెట్ ఎవరు ఎక్కడ ఇస్తారు. ఆ బ్యాలెట్ ఏ తేదీ వరకు వినియోగించవచ్చు అనే అంశం ఒక్కో ప్రాంతంలో ఒక్కో విధంగా ఉంది. ఉన్నతాధికారులు ఇప్పటికైనా స్పష్టత ఇవ్వాలి. సాధారణ పౌరులకు ఇచ్చే ప్రాధాన్యత మేధావి వర్గంగా, ఉద్యోగ వర్గంగా ఉన్న ఎన్నికల సిబ్బందికి ఇవ్వకపోవడం ప్రజాస్వామ్య విధానానికి తూట్లు పొడిచినట్లే. ప్రతి ఉద్యోగి తప్పని సరిగా ఓటు హక్కును వినియోగించుకునేలా సత్వరం చర్యలు చేపట్టాలి. ఈ విషయంలో రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి దృష్టి సారించాలి.

-సుగంధ శ్రీనివాస్, కరీంనగర్‌జిల్లా

### నరమేధంలో నాలుగు రోజుల విరామం

ఇజ్రాయెల్, హమాస్ మధ్య జరిగిన ఒప్పందం వల్ల పాలస్తీనాలో నాలుగు రోజుల పాటు యుద్ధం నిలవడం కొంచెం కంటి తుడుపు. వేలాదిమంది అమాయక పౌరులు రోజూ ప్రాణాలు పోగొట్టుకుంటున్న యుద్ధంలో కొన్నిఊపిరులు అయినా మిగులుతాయని కొంచెం ఆశ. అక్టోబర్ ఏడున హమాస్ దాడి చేసి 1200 మంది ఇజ్రాయెల్ పౌరుల ప్రాణాల్ని బలి తీసుకోగా, అక్కడి నుండి ఇజ్రాయెల్ విరుచుకుపడి పాలస్తీనాలో గాజా ప్రాంతంలో 14వేల మంది ఉసురుతీసింది. అందులో పౌరులు ఎక్కువ. తీవ్రవాదులు తక్కువ. ఇల్లు, ఆస్పత్రి, పిల్లలూ అని చూడకుండా దొరికిన వాటిని దొరికినట్టే ధ్వంసం చేసింది. ఆ ప్రాంతంలోకి ఆహారం, మందులు, మంచినీళ్ల తదితర మానవతా సాయంకూడా అందనివ్వలేదు. ప్రస్తుతం హమాస్ చేతిలో ఉన్న బందీలు, ఇజ్రాయెల్‌లో ఉన్న పాలస్తీనా ఖైదీల మార్పిడి ఒప్పందంతో నాలుగు రోజుల శాంతి సంధి సాధ్యమైంది.

-డా.డి.వి.జి.శంకరరావు, పార్వతీపురం

### బస్సుల కొరతను అధిగమించాలి

ఆర్టీసీసంస్థ ఉదయం, సాయంత్రం వేళలలో అరకొర బస్సులు నడపడంవల్ల సామాన్య ప్రజలు బాగా ఇబ్బందులకు గురవుతున్నారు. చాలాబస్సులలో ఉదయం, సాయంత్రంనిలబడి ప్రయాణం చేస్తున్నారు. కొన్ని రూట్‌లలో అయితే ఫుట్‌బోర్డుపై నిలబడి ప్రయాణం చేస్తున్నారు. ఆర్టీసీ సంస్థవారు మేల్కొనవలసిన అవసరం, అవశ్యకత చాలా ఉంది.

-షేక్ అస్లాం షరీఫ్, శాంతినగర్

### ఉద్యోగాల కోసం యువత విదేశాలబాట

పరాయి పాలనలో మగ్గిపోయి, వారికి ఊడిగం చేయలేక అనేక పోరాటాలు, బలిదానాలుచేసి, తెచ్చుకున్ననేటి స్వతంత్ర భారతంలో డెబ్బై సంవత్సరాల తర్వాత కూడా మన యువతకు స్వదేశంలో ఉద్యోగ కల్పన చేయలేక విదేశాలకు పంపే దుస్థితికి మనం తలదించుకోవాల్సిందే. అనేకమంది విదేశీయులకు మన దేశ సంస్కృతి, సాంప్రదాయాలపట్ల మక్కువ ఉన్నా వారికక్కడికి వస్తే బతకడం కష్టమని బలంగాఉంది. అన్ని రాష్ట్రాలలోని ప్రాంతీయ ప్రభుత్వాలు మారాష్ట్రంలోని ఫ్యాక్టరీలలో ఉద్యోగాలు మాకే అంటున్నా కార్యాచరణ నిర్వీర్యమవుతుంది. ఉపాధి దొరకని కూలీలు పక్క రాష్ట్రాలకు వలసపోవడం వేలెత్తి చూపిస్తుంటే ఉద్యోగం దొరకని యువతరాష్ట్రాలు, దేశాలు దాటుతుంటే ఈ వలసలకు కేంద్రం వైఫల్యం కదా! ఉన్నత విద్య, ఉద్యోగమంటూ ప్రతియేటా అన్ని దేశాల నుండి అగ్రరాజ్యం అమెరికాకు, ఇంకాఆస్ట్రేలియా, లండన్, కెనడా, ఇలాలక్షల సంఖ్యలో వెళ్తున్న వారిలో మన దేశం ముందుంది. అక్కడే సెటిల్ అయి అక్కడి పౌరసత్వం పొంది స్వదేశాన్ని చీదరించుకుంటూ విదేశీయులా బతుకుతున్నారు.

-జోస్యుల వేణుగోపాల్, హైదరాబాద్

### చట్టాల్లో మార్పు అవసరం

అవినీతి అక్రమ సంపాదన వంటి నేరాలు చేసి జైలుకెళ్లిన రాజకీయ ప్రముఖులకి బెయిల్ ఇవ్వకూడదు. ఇస్తే వారు సాక్షులని బెదిరించడం డబ్బుని ఖర్చుపెట్టి తీర్పు తమకి అనుకూలంగా వచ్చేలా చేసుకోవడం అధికారుల అండదండలతో కేసులను నీరుగార్చే వంటి పనులు చేయవచ్చు. అందుకే ఇలాంటి వారికి బెయిల్ ఇవ్వటం కాకుండా వారు ఏతప్పు చేయలేదని రుజువయ్యాక ఒకేసారి జైలు నుంచి విడుదల చేయాలి. లేదంటే తమను అక్రమంగా అరెస్టు చేశారని ప్రభుత్వం కక్షసాధింపు చర్యలకు పాల్పడుతోందని తమను వేధిస్తోందని ప్రసార మాధ్యమాల ద్వారా ప్రచారం చేసుకుని రాజకీయ లబ్ధి పొందుతారు.

-ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

### ఇప్పటి పరిస్థితుల మాటేమిటి?

రాష్ట్ర పాలకులు అప్పుడెప్పుడో 40ఏళ్ల నాటి పరిస్థితులను ఏకరవు పెడుతున్నారు. ఆరోజుల్లో అన్నిఆకలి చావులు. ఆత్మహత్యలు అని విమర్శిస్తున్నారు నాటి పాలకుల మీద నోరుపారేసుకుంటున్నారు. ఇప్పుడు మాత్రం ఇవితక్కువగా ఉన్నాయా? పరీక్షలు సక్రమంగా నిర్వహించలేకపోవడం వల్ల విద్యార్థులు, అప్పులపాలై రైతులు, నిరుద్యోగులు, యువతులు ఇలా ఎందరు బలవన్మరణాలకు పాల్పడడంలేదు.

-మిథునం, హైదరాబాద్

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# ప్రజల్లో రాజకీయ చైతన్యం రావాలి!

**ప్రజాస్వామ్యపాలనలో ఎన్నికయ్యే పాలకవర్గం, ప్రజలకు జవాబుదారీతనంతో పనిచేయాల్సిన అవసరం ఉన్నదది. అలాగే 'అడగనిదే అమ్మయినా అన్నం పెట్టదు' అనే సామెత మాదిరిగా ప్రతిఒక్కరూ న్యాయపరంగా ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకోవల్సిన అవసరం ఉన్నది. కావున ఆ ధోరణిలో అడుగులు వేయాలి. ఎప్పుడైతే సమాజంలో ప్రతిఒక్కరికి రాజకీయ చైతన్యం కలిగి తమ హక్కుల సాధనలో పోరాటపటిమను చూపుతూ, అభివృద్ధికి పాటుపడే ప్రభుత్వాలను ఎన్నుకుని, అనుక్షణం అప్రమత్తం చేస్తూ నిస్వార్థంగా ప్రతిఒక్కరికీ మేలు జరిగే విధంగా అర్హత కలిగిన వారందరికీ నిష్పక్షపాతంగా ప్రభుత్వ ఫలాలు అందే విధంగా పాటుపడుతూ యువత ముందుకు సాగాలని ఆశిద్దాం.**



డా.పోలం సైదులు

ప్రస్తుత భారతీయ సమాజంలో ఎందరో విద్యావేత్తలు, మేధావులు, ధనవంతులున్న ప్రతిఒక్కరు పాలకవర్గ అదినాయకత్వంలో పనిచేయాల్సిందే. మనది గొప్ప ప్రజాస్వామిక దేశం. అందులో ప్రపంచంలోనే అతిపెద్ద దృఢ, లిఖిత రాజ్యాంగం కలదు. ఆనాడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నిమ్న, బడుగు, బలహీనవర్గాల ప్రజలకు మేలు చేయడానికి, వారికి పాలకవర్గంలో చోటు కల్పించడానికి అవకాశాలు కల్పించారు. కానీ రాజ్యాంగంలోని లొసుగులను ఉపయోగించుకుంటూ, ఎప్పటికప్పుడు వారికి అనుకూలమైన సవరణలు చేసుకుంటూ, ప్రజాస్వామ్యంలో జరిగే ఎన్నికలకు డబ్బున్న వారికి అవకాశాలు కల్పించే విధంగా వాతావరణాన్ని కల్పించి, నేటికీ ఇంత శాస్త్ర సాంకేతిక అభివృద్ధి గావించిన పేద ప్రజలకు పాలకవర్గంలోకి రానివ్వకుండా జాగ్రత్తలువహిస్తూ, అల్పసంఖ్యాక ప్రజలు పెత్తనం చెలాయిస్తున్నారనడంలో ఎలాంటి అతిశయోక్తిలేదు. కుల ప్రాతిపదికన సమాజంలో విభిన్న కులాలలో చదువుకున్న మేధావులు రాజ్యాంగాన్ని అర్థంచేసుకొని తమ హక్కులసాధనకై తమ ప్రజలను మమేకం చేసుకుంటూ చైతన్యపరుస్తూ ముందడుగు వేసే ప్రయత్నంలో 'విభజించి- పాలించు' అనే ధోరణితో ఎక్కడికక్కడ వర్గాలుగా చీల్చి, అనైక్యతకు పాల్పడుతూ, నామమాత్రంగా అరకొర అవకాశాలు కల్పిస్తూ, ఎలాంటి నిర్ణయాధికారాలు తీసుకోకుండా, ఉత్సవ విగ్రహాలుగా మారుస్తున్నారనడంలో నిజంలేకపోలేదు. రాజ్యాంగపరంగా నామమాత్రంగా ఎన్నికవుతున్నారు తప్ప తమ ప్రజల కోసం చేయాలనుకున్న పనులుచేయలేని పరిస్థితులు దాపురిస్తున్నాయనడంలో ఎలాంటి అవాస్తవం లేదు. విద్యఉద్యోగ అవకాశాలలో రాజ్యాంగపరంగా వస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకుంటూ బడుగు, బలహీన వర్గాల ప్రజలు వివిధ రంగాల్లో ఉన్నతమైన స్థానంలో నెలకొన్నారు. కానీ పుట్టిపెరిగిన నేపథ్యంలో మొదటగా తమకుంటుబాలను ఆర్థికంగా బలోపేతానికి కృషిచేస్తూ ప్రస్తుతం నెలకొంటున్న పరిణామాల దృష్ట్యారాజకీయంగాఎలాంటి సాహసాలకు పూనుకోవడం లేదనడంలో నిజం లేకపోలేదు. అక్కడక్కడ అరకొరగా సమాజ శ్రేయస్సు కాంక్షించి రాజకీయంగా అడుగులు వేస్తూ, ప్రజలను చైతన్యవంతం చేయడానికి పూనుకుంటే, వారిపై రకరకాలుగా కక్షసాధింపు కార్యక్రమాలకు నోచుకొని రాజకీయ మనుగడ లేకుండా చేయడానికి ప్రయత్నిస్తున్నారు. ఇంకెవరైనా ఇలాంటన్నింటిని ధైర్యంతో అధిగమించి, ముందుకెళితే ఏదో ఒకపార్టీకి ఆకర్షింపబడి, అనుకున్న లక్ష్యాల నెరవేరనకు నోచుకోలేకపోతున్నారు. సమాజంలో మహిళలకు రాజ్యాంగపరంగా 33 శాతం రిజర్వేషన్స్ కలిగి ఉన్నారు. గత కొంతకాలంగా పురుషులకు సరిసమానంగా అన్ని రకాల కార్యకలాపాలలో పాల్గొంటూ 'మాకు ఎవరు సాటి లేరు' అని నిరూపిస్తూ చట్టసభలలో 50 శాతం రిజర్వేషన్స్ కావాలని పోరాడి పార్లమెంటులో సాధించారు. ఇక ముందు ఆచరణలోకి సైతం రాబోతుంది. కానీ క్షేత్రస్థాయిలో అక్కడక్కడ 'ఆడచాటు మగపెత్తనం' రాజ్యాంగపరంగా మహిళ ఎన్నికైన, వారిని అడ్డంపెట్టుకొని మగవారే అధికారం చెలాయిస్తూ, రాజకీయంగా ఎదగనివ్వడం లేదనడంలో ఎలాంటి అబద్ధంలేదు. ఇంటికి దీపం ఇల్లాలు అంటారు. ప్రస్తుతం అధిక శాతం కుటుంబాలలో మహిళా నిర్ణయాలే శిరోధార్యం. అలాంటి కుటుంబాలే అభివృద్ధివైపు అడుగులు వేస్తున్నాయి అనడం సైతం జగమెరిగిన సత్యం. వారికి పూర్తి స్వేచ్ఛను ఇస్తే వారితెలివి రుజువు చేసుకోవడానికి అవకాశం ఏర్పడుతుంది. అంతెందుకు దేశానికి ఇందిరాగాంధీ గారు ప్రధానిగా పగ్గాలుచేపట్టి ఒక మహిళా శక్తిఏంటో నిరూపించ



లేదా? ప్రతిభాపాటిల్ గారు దేశ ప్రథమ పౌరురాలుగా, రాష్ట్రపతిగా, విధులు నిర్వహించలేదా? సుష్మాస్వరాజ్ గారు ప్రధాన ప్రతిపక్ష నేతగా పనిచేయలేదా? షీలాదీక్షిత్, మాయావతి, జయలలిత, మమతా బెనర్జీ, వసుంధర రాజే, సుచేతా కృపాలాని, ఉమా భారతి, రబ్రీదేవి, ఆనందిబెన్, పటేల్ ఇలా వివిధ రాష్ట్రాలకు ముఖ్యమంత్రులుగా, మంత్రులుగా కేంద్ర మంత్రులుగా సేవలు చేయలేదా? చేస్తలేరా? అలాగే విభిన్న రంగాలలో స్వతంత్రంగా నిర్ణయాలు తీసుకుంటూ అగ్రస్థానాలకు చేరుకున్న వారెందరో ఉన్నారు. అలాంటిది ప్రస్తుత రాజకీయాలపట్ల మహిళామణులు దృష్టి సారించాల్సిన అవశ్యకత ఎంతైనా ఉన్నది. నిస్వార్థపూరిత పాలన జరగాలంటే ముందుగా పౌరులందరికీ రాజకీయ చైతన్యం రావాలి. ప్రతి ఒక్కరికి రాజ్యాంగం పట్ల అవగాహన, హక్కులు, విధుల గురించి తెలిసిఉండాలి. సమాజంలో ఎవరి జనాభా ఎంత? వారుపొందే అవకాశాలు ఎన్ని? జరగాల్సిన అభివృద్ధి ఎంత? ఆర్థిక వనరులు ఎలా ఉన్నాయి? తక్షణమే చేయాల్సిన కార్యకలాపాలు ఏమిటి? పాలకపక్షాలు అనుసరిస్తున్న తీరు ఎలా ఉంది? ఎక్కడ అన్యాయం జరుగుతుంది? వాటిని అరికట్టే మార్గాలు ఏమిటి? ప్రతిపక్షపాత్ర ఎలా ఉండాలి? ప్రసార సాధనాల పనితీరు ఎలా ఉండాలి? ప్రతిపౌరుడు బాధ్యతాయుతంగా ఎలా ప్రవర్తించాలి? సమయానికనుగుణంగా ఎలాంటి నిర్ణయాలు తీసుకోవాలి? ఇలా పలు రకాల అంశాల పట్ల ప్రతిపౌరుడికి అవగాహన ఉండాల్సిన అవసరం ఉన్నది. అందుకే సామాజిక అంశాలు, రాజ్యాంగం పట్ల అవగాహన కల్పించే పాఠ్యాంశాలు, పాఠశాల విద్యనుండి వారి వయసుకు తగినట్లుగా ప్రతి తరగతిలో పొందుపరిచి, ప్రస్తుత వర్తమాన అంశాలపై ఆలోచింపచేసే విధంగా బోధన కొనసాగాలి. అలాగే ప్రసార సాధనాల ద్వారా ప్రతి ఒక్కరిని చైతన్యపరిచే కార్యక్రమాలు చేపట్టాలి. శాస్త్ర, సాంకేతిక రంగాల్లో వస్తున్న పలు విప్లవాత్మకమైన మార్పులను ఆసరాగా చేసుకుని ప్రతి ఒక్కరిలో రాజకీయ చైతన్యం కలిగేలా, ప్రజాస్వామిక ఎన్నికల విధానంలో డబ్బులు ఖర్చుపెట్టే విధానానికి స్వస్తిపలికే పనులకు పూనుకోవాల్సిన బాధ్యత పాలకపక్షాలపైన ఎంతైనా ఉన్నది. సమాజంలో అధికశాతంలో చదువుకున్న యువత ఉన్నది. ప్రతి ఒక్కరి వద్ద స్మార్ట్‌ఫోన్‌ల సౌకర్యం ఉంది. అరచేతిలోనే ప్రపంచ విజ్ఞానాన్ని తెలుసుకునే వెలసుబాటు ఉంది. అలాంటి వనరుల్ని కాలక్షేపం కోసం వెచ్చించకుండా రోజులో కొంత సమయాన్ని రాజకీయ చైతన్యం చేయడానికి మేధావులు ఇచ్చే సందేశాలను, స్వాతంత్ర్య సమరయోధులు, సంఘసంస్కర్తలు సమాజంలో ఉన్నత శిఖరాలను అధిరోహించిన వ్యక్తుల జీవిత చరిత్రను, వర్తమాన అంశాలు, వాటి విశ్లేషణలు తెలుసుకోవడానికి ప్రయత్నిస్తూ, తమకు సమయం దొరికినప్పుడల్లా కుటుంబ సభ్యులతో చర్చిస్తూ, చైతన్యం అవ్వాల్సిన అవశ్యకత ఎంతైనా ఉన్నది. ఎందరో మేధావులు, రచయితలు, కవులు ఎన్నోరకాల పుస్తకాలను రచించారు. పుస్తక పఠనం ద్వారా ఎంతో నైపుణ్యాన్ని పొందవచ్చు. కారణాలు ఏమైనప్పటికీ దురదృష్టవశాత్తు కాలక్రమేణా పుస్తకపఠనంపై రోజురోజుకు ఆసక్తిని కోల్పోతున్నారు. ఇలాగైతే భవిష్యత్‌లో పెనుప్రమాదం వాటిల్లే అవకాశంఉన్నది. కావున పిల్లలకు పుస్తకపఠనంపై ఆసక్తికనబరిచే కార్యలకాపాలకు పూనుకోవాల్సిన అవశ్యకత ఎంతైనా ఉన్నది. ప్రస్తుతం ప్రతిగ్రామంలో యువత గల్లీకో లీడర్‌గా చెలామణవుతూ రాజకీయ నాయకులకు అనుచరులుగా మారుతున్నారు. కానీ నిర్దిష్ట లక్ష్యాలు లేకుండా కేవలం తాత్కాలిక తాయిలాలకు ఆశపడుతూ, ఒకరిపై మరొకరు పగలు ప్రతీకారాలు ఏర్పరుచుకొని విభిన్నరకాల సమస్యల బారినపడుతున్నారనడంలో ఎలాంటి అనుమానం అక్కరలేదు. రాజకీయాల పట్ల ఇలాంటి అభిరుచి కనబరిచే యువత ముందు రాజకీయ అంశాలపైన పరిపూర్ణ జ్ఞానవంతులై సమాజ శ్రేయస్సు, సంక్షేమం, అభివృద్ధికి పాటుపడుతూ నిస్వార్థ, నిష్పక్షపాత, అవినీతిరహిత సమాజానికి దోహదపడే నాయకులచెంతకు చేరి బలంచేకూర్చే విధంగా పాటుపడాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది. ప్రజాస్వామ్యపాలనలో ఎన్నికయ్యే పాలకవర్గం, ప్రజలకు జవాబుదారీతనంతో పనిచేయాల్సిన అవసరం ఉన్నదది. అలాగే 'అడగనిదే అమ్మయినా అన్నం పెట్టదు' అనే సామెత మాదిరిగా ప్రతిఒక్కరూ న్యాయపరంగా ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకోవల్సిన అవసరం ఉన్నది. కావున ఆ ధోరణిలో అడుగులు వేయాలి. ఎప్పుడైతే సమాజంలో ప్రతిఒక్కరికి రాజకీయ చైతన్యం కలిగి తమ హక్కుల సాధనలో పోరాటపటిమను చూపుతూ, అభివృద్ధికి పాటుపడే ప్రభుత్వాలను ఎన్నుకుని, అనుక్షణం అప్రమత్తం చేస్తూ నిస్వార్థంగా ప్రతి ఒక్కరికీ మేలు జరిగే విధంగా అర్హత కలిగిన వారందరికీ నిష్పక్షపాతంగా ప్రభుత్వ ఫలాలు అందే విధంగా పాటుపడుతూ యువత ముందుకు సాగాలని ఆశిద్దాం. ●

# ఆహార వృధాను అరికట్టలేమా?


దుంగ జయరాం

మనదేశంలో దాదాపు 23 కోట్ల మందిదారిద్ర్యరేఖకు దిగువన నివసిస్తున్నారు. జనాభాలో 15శాతం మంది ప్రతిరోజూ ఆకలితో అలమటిస్తున్నారు. నలుగురు పిల్లల్లో ఒకరు పోషకాహార లోపంతో బాధపడుతున్నారు. దాదాపు మూడువేల మంది ప్రతిరోజు సరైన ఆహారంలేక కారణంగా అనారోగ్యంతో మరణిస్తున్నారు. మరోపక్క చాలా సందర్భాల్లో ఆహారం లేదా ఆహార ధాన్యాలు వృధాఅవుతున్నాయి. మానవాళితో సహా సకల జీవరాశులు మనుగడకు ఆహారం తప్పనిసరి. 2022లో ప్రపంచంలో సుమారు 783 మిలియన్ల ప్రజలు ఆకలిని ఎదుర్కొన్నారు. ఉక్రెయిన్ యుద్ధం ఈ సంఖ్యని మరింత పెంచింది. ఎంతో విలువైన ఆహారం ప్రపంచవ్యాప్తంగా నిర్లక్ష్యం, నిల్వచేయడానికి తగిన సాంకేతికత పరిజ్ఞానం లేకపోవడం వంటి కారణాల వలన కలుగుతున్న ఆహార నష్టం, వృధా నేడు ప్రపంచం ఎదుర్కొంటున్న అతిపెద్ద పర్యావరణ, ఆర్థిక సవాల్. ఇది భవిష్యత్తులో ప్రపంచ ఆహార సంక్షోభానికి దారి తీసే ప్రమాదం కలిగి ఉండడంతోపాటు ఆహార వ్యవస్థ స్థిరత్వాన్ని దెబ్బతీస్తుంది. పొలాల నుండి మన వంటశాలల వరకు, సరఫరా గొలుసు, అడుగడుగునా ఆహార వ్యర్థాలు సంభవిస్తాయి. అస్థిరమైన ఆర్థిక, సామాజిక, పర్యావరణ పరిణామాలకు దారితీస్తాయి. ప్రతిరోజూ లక్షలాది మంది ప్రజలు ఆకలితో అలమటిస్తున్నారు. మన సహజవనరులు క్షీణిస్తున్నందున ఆహారవ్యర్థాల ప్రభావం గతంలోకంటే చాలా తీవ్రంగా ఉంది. వృధావలన ఆహారాన్ని ఉత్పత్తి చేయడానికి ఉపయోగించే వనరులైన నేల, నీరు, శ్రమ, మూలధనం కూడా వృధా అయినట్లే. ఇది ఆహార భద్రత, లభ్యతను ప్రతికూలంగా ప్రభావితం చేసి ఆహార ధరలను పెంపునకు దోహదం చేస్తుంది. ఈ నష్టం అనేది ఆహార పంట కోతకు వచ్చినప్పటి నుండే మొదలవుతుంది. ఆహారం ఉత్పత్తి, ప్రాసెసింగ్, అమ్మకాలు, వినియోగం దశలలోఆహారం నష్టం జరుగుతుంది. పంట పండే సమయంలో వచ్చే తెగుళ్లు, ప్రకృతి వైపరీత్యాలు, పంటలు కోత తరువాత సరైన పద్ధతులలో నిల్వ చేయకపోవడం, రవాణా చేసేటప్పుడు, జరిగే వృధా ఈ దశలలో భాగాలే. ఆహార వృధా కేవలం పంటలకే పరిమితం కాదు. పాలు, గుడ్లు, చేపలు, మాంసం వంటి వాటికి కూడా అనువర్తిస్తుంది. ఆహారవ్యర్థాల సూచిక అనేది మొత్తం ఆహార వ్యర్థాలను కొలుస్తుంది. ఇటీవల ఐక్యరాజ్యసమితి పర్యావరణకార్యక్రమం, వరల్డ్ వైడ్ రెస్పాన్సిబుల్ అక్రెడిటెడ్ ప్రొడక్షన్‌లు సంయుక్తంగా ఆహార వ్యర్థాల సూచిక2021 నివేదికను విడుదల చేశారు. దీని ప్రకారం ప్రపంచవ్యాప్తంగా 2019లో దాదాపు 931 మిలియన్ టన్నుల ఆహారవ్యర్థాలు ఉత్పత్తి అయ్యాయని, ఇందులో 61శాతం గృహాలు, 26శాతం ఆహార సేవ, 13శాతం రిటైల్‌ల నుండి వచ్చాయని తెలిపింది. ఒక సంవత్సర కాలంలో తలసరిగా 39 కిలోల అతి తక్కువ ఆహారవ్యర్థాలను ఉత్పత్తి చేసిన దేశంగా ఆస్ట్రియా, 189కిలోల అతి ఎక్కువ ఆహారవ్యర్థాలను ఉత్పత్తి చేసిన దేశంగా నైజీరియాలు రికార్డుకెక్కాయి. 2023లో అత్యధికంగా ఆహారాన్ని వృధాచేసే దేశాలుగా మొదటి రెండు స్థానాలలో చైనా, భారత దేశాలు నిలిచాయి. ఐక్యరాజ్యసమితి లక్ష్యించిన సస్టైనబుల్ డెవలప్‌మెంట్ గోల్‌టార్గెట్ 12.3ని, ఆహారవ్యర్థాలు 2030 సంవత్సరానికల్లా 50శాతం తగ్గించాలని 2022వ సంవత్సరంలో యునైటెడ్ నేషన్ బయోడైవర్సిటీ సదస్సులో పాల్గొన్న అన్ని దేశాలు తీర్మానించాయి. యు.యన్.ఇ.పిఫుడ్ వేస్ట్ ఇండెక్స్‌రిపోర్టు 2021 ప్రకారం భారతదేశంలో గృహ ఆహారవ్యర్థాలు ప్రతివ్యక్తికి సంవత్సరానికి 50 కిలోలు లేదా దేశంమొత్తానికి తీసుకుంటే 68.76 మిలియన్ టన్నులున్నట్లు అంచనా వేయబడింది. ఇది రూ.50వేల కోట్లకు లేదా మన దేశజిడిపిలో ఒకశాతానికి సమానం. వివాహాలు పార్టీలు, పండుగల సందర్భంగా మిగిలిన ఆహారపదార్థాలను ఫుడ్ బ్యాంకులు లేదా ఆకలితో ఉన్నవారికి లేదా అనాధాశ్రమాలకు ఇవ్వాలి. ఆహారవృధా అరికట్టడానికి ప్రతి ఒక్కరు పాటుపడాలి. ●

# కరవును మభ్యపెడుతున్న పాలకులు!

బొల్లిముంత సాంబశివరావు

ఆంధ్రప్రదేశ్‌లో తక్కువ వర్షాభావం వలన అనేక ప్రాంతాల్లో దుర్భిక్ష పరిస్థితులు ఏర్పడ్డాయి. ముఖ్యంగా రాయలసీమ, ఉత్తరాంధ్ర, పల్నాడు, కృష్ణా, గోదావరి డెల్టాల్లో దుర్భిక్ష పరిస్థితులు తీవ్రంగాఉన్నాయి. రాష్ట్రంలో సాధారణ సగటు ఖరీఫ్ సేద్యం 72లక్షల ఎకరాలకుపైగా ఉంది. ఈ ఖరీఫ్‌సీజన్‌లో 25లక్షల ఎకరాల దాకా సేద్యం జరగలేదు. రాయలసీమలో 18 లక్షల ఎకరాల్లో సాగు కావాల్సిన వేరుశనగ ఏడు లక్షల ఎకరాల్లో మాత్రమే సాగు జరిగింది. జూన్-జులై నెలల్లో వర్షపాతం లోటు ఎక్కువగా ఉంది. సెప్టెంబర్ -అక్టోబర్‌లో ఎండలు వేసవి కాలాన్ని గుర్తు చేశాయి. అనేక ప్రాంతాల్లో పంటలు ఎండిపోయాయి. సాగునీరు అందక పైర్లను కాపాడుకునేందుకు సాగు నీటి సౌకర్యం ఉన్న ప్రాంతాల్లో కూడా భూగర్భజలాలను వినియోగించాల్సి వచ్చింది. అందుకు రైతాంగం వ్యయప్రయాసలకు గురైయ్యారు. సాగరు కుడికాలువకు నీరు విడుదలకాకపోవడం వలన పల్నాడుజిల్లాలో సాగు కావాల్సిన 5.12లక్షల ఎకరాల్లో ఇప్పటివరకు 54వేల ఎకరాల్లో మాత్రమే రైతులు సాగు చేశారు. మిగిలిన భూమిలో సేద్యం మూలపడింది. నీటి ప్రాజెక్టుల్లో నీరు అడుగంటుతున్నది. కరవు పరిస్థితులు కళ్ల ముందు కన్పిస్తున్నా దాన్ని ఎదుర్కొనేందుకు తీసుకోవాల్సిన చర్యల గురించి ప్రభుత్వం ఉద్దేశపూర్వక అలసత్వం వహించింది. ఫలితంగా సకాలంలో రైతాంగానికి చేయూత కరవైంది. రాష్ట్రంలో ఏర్పడిన దుర్భిక్షాన్ని ఎదుర్కొనేందుకు కరవు మండలాలను ప్రకటించాలని రైతాంగం వ్యవసాయరంగ నిపుణులు, రైతు కూలీ సంఘాలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ డిమాండ్ తీవ్రం కావడంతో చాలా ఆలస్యంగా కరవు మండలాలను ప్రకటించింది. కరవు ప్రకటన నిబంధనల ప్రకారం అక్టోబర్ నాటికి వర్షాభావం ఏర్పడిన ప్రాంతాలను కరవు మండలాలుగా ప్రకటిస్తారు అని నిబంధనల ప్రకారం రాష్ట్రంలో 300 వందలకుపైగా మండలాల్లో కరవు పరిస్థితులు ఉంటే 103 మండలాలనే కరవు మండలాలుగా ప్రకటించడం చూస్తే వాస్తవకరవు పరిస్థితులను ప్రభుత్వం మభ్యపెడుతుందని అర్థమవుతున్నది. రాష్ట్రప్రభుత్వం ప్రకటించిన కరవు మండలాలపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఒక ప్రాంతంలో కరవు ఉందా? లేదా? అని నిర్ధారించడానికి అనుసరించే ప్రమాణాలు ఏ ప్రభుత్వానికైనా ఒకేలా ఉంటాయని, వాతావరణ శాఖ విడుదల చేసే వర్షపాతం, నీటి వనరులు, పంటల విస్తీర్ణత, భూమిలో తేమశాతం, వృక్షజాతుల పరిస్థితులను పరిగణనలోకి తీసుకుని కరవు మండలాల నిర్ధారణ జరుగుతుందని, దానికి అనుగుణంగానే కరవు మండలాలు ప్రకటించామని తన నిర్ణయాన్ని ప్రభుత్వం సమర్థించుకుంటున్నది. కరవు నిర్ధారణకు, పంటనష్ట పరిహారానికి ప్రభుత్వం ప్రకటించిన ప్రమాణాలు రైతాంగ ప్రయోజనాలకు తీవ్రనష్టదాయకంగా ఉన్నాయి. ఇప్పటికీ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆ నిబంధనలనే కొనసాగిస్తున్నాయి. ఫలితంగా కరవు ప్రాంతాల ప్రకటనలోనూ, నష్టపరిహారం విషయంలోనూ రైతాంగానికి తీవ్ర అన్యాయం జరుగుతున్నది. నిబంధనలు పక్కనపెట్టి కరవు పరిస్థితి ఉందా, నష్టం జరిగిందా లేదా అన్నది మాత్రమే



పరిగణనలోకి కరవు ప్రాంతాలను ప్రకటించినప్పుడే రైతాంగానికి న్యాయం జరుగుతుంది. అధికారంలో ఉన్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఈ విషయాన్ని పరిగణనలోకి తీసుకోకుండా కరవు మండలాలను, పంటనష్టపరిహారాన్ని ప్రకటిస్తున్నాయి. రైతాంగ ప్రయోజనాలను విస్మరించడం, రైతాంగ వ్యతిరేక విధానాలు అమలు జరపటమే అందుకు కారణం. ఏ పార్టీ ప్రభుత్వం అధికారంలో ఉన్నా రాష్ట్రంలో ఏర్పడిన కరవును తక్కువ చేసిచూపెడుతున్నది. 2014 నుండి 2018వరకు టిడిపి ప్రభుత్వ పాలనలో తీవ్రమైన కరవు తాండవించింది. రాష్ట్రంలోని అత్యధిక మండలాలు కరవు వాతపడ్డాయి. అయినప్పటికీ కరవు మండలాల ప్రకటన చాలా తక్కువ ప్రకటించింది. 2014-15లో మూడు దఫాల్లో కరవు మండలాలను ప్రకటించారు. 2015లో కరవు మండలాలను నవంబరువరకు ప్రకటించలేదు. 2016లో కరవువస్తే 2017 ఫిబ్రవరి వరకు ప్రకటన చేయలేదు. 2018లో రాష్ట్రంలో తీవ్రకరవు ఏర్పడినా కరవు మండలాల ప్రకటనలో తీవ్రజాప్యం జరిగింది. 2018 రబీ కరవుకు సంబంధించి ఎన్నికల దృష్ట్యా 2019ఫిబ్రవరిలో మాత్రం ఒకేసారి కరవు మండలాలను ప్రకటించింది. కరవు సహాయ చర్యల్లో కూడా కేంద్ర, రాష్ట్రప్రభుత్వాల విఫలమవుతున్నాయి. ప్రకటించే సహాయం నామమాత్రంగానే ఉన్నా అది కూడా అందరికీ అందటంలేదు. 2016లో ప్రకటించిన కరవు సహాయం 2015 నవంబరలో కొద్ది మందికే అందింది. 2016, 2017లలో అందిన నామమాత్రపు సహాయం కూడా చాలా ఆలస్యంగా అందింది. 2018లో ఖరీఫ్ నష్టం 1,832.28 కోట్లు, రబీలో 356.45 కోట్లు నష్టం జరిగితే టిడిపి ప్రభుత్వం ఎటువంటి సహాయంచేయలేదు. మోడీప్రభుత్వం రాష్ట్రానికి ప్రకటించిన కరవు సహాయం మరింత ఘోరంగా ఉంది. 2014లో ఏర్పడిన కరవు నష్టాన్ని పరిశీలించడానికి కేంద్రబృందం 2015 ఏప్రిల్ వచ్చిందంటేనే రాష్ట్రంలో ఏర్పడిన కరవు ఎడల కేంద్రం వైఖరి స్పష్టమవుతుంది. రాష్ట్రం కరవుసహాయాన్ని 1924 కోట్లు ఇవ్వమని కేంద్రాన్ని కోరితే ఇచ్చింది. 181 కోట్లు మాత్రమే. ప్రతి కరవు సందర్భంలోనూ కేంద్రం నుంచి అందే సహాయం ఈ విధంగానే ఉంది. ఈసంవత్సరం ఏర్పడిన కరవును ఎదుర్కొనేందుకు ఇప్పటివరకు రాష్ట్రప్రభుత్వం నిర్దిష్ట కార్యాచరణ ప్రకటించలేదు. కరవు సహాయం కోసం పూర్తివివరాలతో నివేదిక పంపినట్లు మాత్రమే చెబుతున్నది. కరవును ఎదుర్కొనేందుకు 688 కోట్లు సహాయం చేయాలని కేంద్రాన్ని కోరింది. జూన్ నుంచే రాష్ట్రంలో దుర్భిక్ష పరిస్థితులుంటే ఇప్పటిదాకా కేంద్రానికి నివేదిక ఎందుకు పంపలేదు. కరవును అంచనా వేయడానికి కేంద్ర బృందం ఎప్పుడు వస్తుందో తెలియదు. కేంద్రం ఎప్పుడు, ఎంత ఇస్తానంటుందో తెలియదు. అప్పటిదాకా కరవు సహాయక చర్యలమాటేమిటి? కరవు ఎప్పుడుఏర్పడినా రైతాంగంతోపాటు ఇబ్బందులపాలయ్యేదిగ్రామీణ పేదలే. పంటనష్టపోయి రైతులకు పూర్తి నష్టపరిహారం ఇవ్వాలి. గ్రామీణ పేదలకు ఉపాధి హామీ పనులను పెంచి, ఆ పనులకు కూలిరేట్లను పెంచి వలసలను ఆపాలి. వ్యవసాయ కూలీ కుటుంబాలకు 15వేల చొప్పున ఉచితఆర్థిక సహాయంతోపాటు 50 కేజీల బియ్యం, నిత్యావసర వస్తువులు అందించాలి. కరవుమండలా ల్లోని రైతులుతీసుకున్న వ్యవసాయ బ్యాంకుల రుణాలను రద్దు చేయాలి. తిరిగి వడ్డీలేని రుణాలివ్వాలి. ఆరుతడి పంటలకు ఉచితంగా విత్తనాలు, రెండుబస్తాల ఎరువులు ఇవ్వాలి. ●

# మరో 17మంది బందీలను విడిచిపెట్టిన హమాస్

## మానవతా సాయం అందడంలో ఆలస్యం



**గాజా, నవంబరు 26:** ఇజ్రాయెల్, హమాస్ మధ్య విడుత బందీల విడుదలలో రెండో రోజు సందిగ్ధత నెలకొంది. గాజాకు మానవతా సాయం అందించడంలో ఆలస్యంపై అసంతృప్తితో ఉన్న హమాస్ తమ వద్ద ఉన్నవారిని విడిచిపెట్టేందుకు కాస్త సంశయించింది. అయితే అనుకున్న సమయానికి బందీలను విడుదల చేయకపోవడంతో గాజాపై తమ సైన్యాలు దాడికి దిగడానికి సిద్ధమవుతున్నాయని ఇజ్రాయెల్ హెచ్చరికలు జారీ చేసింది. దీంతో శనివారం అర్ధరాత్రి తర్వాత 17 మందిని విడుదల చేసింది. ఈజిప్ట్ వైపున్న రఫా సరిహద్దుల్లో వారిని రెడ్‌క్రాస్‌కు అప్పగించింది. దీంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. తాజా విడుదల చేసిన వారిలో 13 మంది ఇజ్రాయెల్ పౌరులు ఉండగా, మరో నలుగురు థాయ్ జాతీయులు, అందులో ఆరుగురు మహిళలు, ఏడుగురు చిన్నారులు, టీనేజర్లు ఉన్నారని అధికారులు చెప్పారు. వారిని ఇజ్రాయెల్‌లోని ఆస్పత్రుల్లో చేర్పించినట్లు వెల్లడించారు. కాగా, ఒప్పందంలో భాగంగా తన వద్ద బందీగా ఉన్న 42 మంది ఖైదీలను ఇజ్రాయెల్ విడిచిపెట్టనుంది. తొలి విడతలో 24 మంది బందీలను హమాస్ వదిలేసిన విషయం విదితమే. ఇజ్రాయెల్-హమాస్ నాలుగు రోజుల కాల్పుల విరమణ ఒప్పందంతో ఇరుపక్షాల మధ్య రెండు నెల లుగా జరుగుతున్న యుద్ధానికి విరామం లభిం చింది. ఈ సమయంలో బందీలను పరస్పరం మార్చుకోవడంతోపాటు గాజాకు మానవతా సాయం అందించాలని ఓ నిర్ణయానికి వచ్చాయి. ఇందులో భాగంగా హమాస్ 50 మంది బందీలను, ఇజ్రాయెల్ 150మంది పాలస్తీనా ఖైదీలను విడిచి పెట్టాల్సి ఉంది.

### ఉత్తర గాజా కమాండర్ హతం!

**జెరూసలేం, నవంబరు 26 :** హమాస్ ఉగ్రవాదుల ఏరివేతే లక్ష్యంగా గాజా ఇజ్రాయెల్ విరుచుకుపడుతోంది. ఇప్పటికే అనేకమందిని అంతమొందించినట్లు ప్రకటించింది. ఈ క్రమంలోనే హమాస్‌కు మరో ఎదురుదెబ్బ తగిలినట్లు తెలుస్తోంది. ఈ యుద్ధంలో తమ సీనియర్ కమాండర్లలో ఒకరు, ఉత్తర గాజా ఇన్‌చార్జి అహ్మద్ అల్-ఘూండౌర్ మృతి చెందినట్లు హమాస్ ప్రకటించింది. అయితే.. ఎప్పుడు, ఎక్కడ మరణించాడనేది మాత్రం వెల్లడించలేదు. మరో ముగ్గురు సైనిక నేతలు కూడా చనిపోయినట్లు తెలిపింది. అక్టోబరు 7న హమాస్ మెరుపుదాడుల తర్వాత ఉత్తర గాజాను ఇజ్రాయెల్ సైన్యం లక్ష్యంగా చేసుకున్న విషయం తెలిసిందే. అక్కడి పౌరులను దక్షిణానికి వెళ్లిపోవాలని ఆదేశించింది. హమాస్ సాయుధ దళంలో అల్-ఘూండైర్ ఉన్నతస్థాయి సభ్యుడు. ఉత్తర గాజాకు బ్రిగేడ్ కమాండర్‌గా వ్యవహరిస్తున్నాడు. ఇజ్రాయెల్‌తో సాగుతోన్న యుద్ధంలో ఇప్పటివరకు మృతి చెందిన హమాస్ సభ్యుల్లో ఇతడే కీలకమైన వ్యక్తి అని అంతర్జాతీయ వార్తాసంస్థలు పేర్కొన్నాయి. గతంలోనూ ఇజ్రాయెల్ హత్యాప్రయత్నాల నుంచి మూడుసార్లు తప్పించుకున్నట్లు తెలిపాయి. 2017లో అమెరికా అతడిని అంతర్జాతీయ ఉగ్రవాదుల జాబితాలో చేర్చింది. ఆర్థిక ఆంక్షలూ విధించింది. అంతకుముందు నిరిమ్ మారణకాం డకు బాధ్యుడైన బిలాల్ అల్ కేద్రా, హమాస్ ఏరియల్ ఫోర్స్ హెడ్ అబు మురద్, నక్బా యూనిట్ కమాండర్లు అహ్మద్ మౌసా, అమర్ అల్హంది తదితరులను ఇజ్రాయెల్ సైన్యం హతమార్చింది.



### వెస్ట్‌బ్యాంక్‌లో 8 మంది పాలస్తీనీయన్ల మృతి

ప్రస్తుతం ఇజ్రాయెల్-హమాస్‌ల మధ్య కాల్పుల విరమణ అమల్లో ఉండగా వెస్ట్‌బ్యాంక్‌లో మాత్రం ఉద్రికత్తలు కొనసాగుతున్నాయి. గడచిన 24 గంటల వ్యవధిలో ఎనిమిది మంది పాలస్తీనీయన్లను ఇజ్రాయెల్ దళాలు కాల్చిచంపాయని పాలస్తీనా ఆరోగ్యశాఖ తెలిపింది. జెనిన్ శరణార్థి శిబిరంలో ఐదుగురు మృతి చెందగా, సెంట్రల్ వెస్ట్‌బ్యాంక్‌లో ఒకరు, ఇతర ప్రాంతాల్లో మరో ఇద్దరు ప్రాణాలు కోల్పోయారని వెల్లడించింది. దీనిపై ఇజ్రాయెల్ సైన్యం సైతం ఒక ప్రకటన విడుదల చేసింది. ఇజ్రాయెల్‌కు చెందిన తండ్రీకొడుకులను కారుతో ఢీకొట్టి చంపిన కేసులో నిందితులను అరెస్టు చేసేందుకు వెళ్లగా అక్కడి వారు తమపై దాడి చేశారని, దీంతో కాల్పులు జరిపినట్లు చెప్పింది. ఈ ఘటనలో మరణించిన వాంతా ఉగ్రవాదులని తెలిపింది.



# సుప్రీంకోర్టులో అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించిన రాష్ట్రపతి ముర్ము

**హైదరాబాద్, నవంబరు 26 ప్రభాతవార్త:** రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని సుప్రీంకోర్టు ఆవరణంలో ఏర్పాటుచేసిన రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ విగ్రహాన్ని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆవిష్కరించారు. ఆదివారం ఢిల్లీలో అత్యంత ఘనంగా జరిగిన ఈ కార్యక్రమంలో సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డివై చంద్రచూడ్, కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్, సుప్రీంకోర్టు న్యాయమూర్తులు, న్యాయవాదులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. విగ్రహాన్ని ఆవిష్కరించిన అనంతరం అందరు కలిసి ఫోటో దిగారు. అంబేడ్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని అంబేడ్కర్ మూమెంట్, ఆర్గ్యూయింగ్ కౌన్సిల్ అసోసియేషన్‌కు చెందిన న్యాయవాదులు చేసిన వినతి మేరకు విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. 1949 నవంబర్ 26 న కాన్స్‌టిట్యూయెంట్ అసెంబ్లీ ఆఫ్ ఇండియా మన దేశానికి రాజ్యాంగం అవసరాన్ని ఆమోదిస్తూ తీర్మానం చేసింది. అందుకే ఈ రోజును రాజ్యాంగ దినోత్సవంగా జరుపుకుంటున్నాము. 1950 జనవరి 26 నుంచి రాజ్యాంగం అమలులోకి వచ్చింది. జనవరి 26ను గణతంత్ర దినోత్సవంగా ఆచరిస్తున్న విషయం తెలిసిందే.

**జాతీయ స్థాయిలో జ్యూడీషియల్ సర్వీసెస్ అవసరం:ముర్ము:** అంబేడ్కర్ విగ్రహం ఆవిష్కరించిన అనంతరం రాష్ట్రపతి ద్రౌపది ముర్ము మాట్లాడుతూ, జాతీయ స్థాయిలో జ్యూడిషియల్ సర్వీసెస్ ఏర్పాటు చేసి న్యాయమూర్తులను ఎంపిక చేయాల్సిన అవసరం ఉందన్నారు. అఖిలభారత స్థాయిలో పరీక్షలు నిర్వహించడం ద్వారా ఐఎఎస్, ఐపిఎస్,ఐఎఫ్‌ఎస్‌లకు మెరికల్లాంటి వారు ఎంపికవుతున్నారని చెప్పారు. జ్యూడిషియల్ సర్వీస్‌ను ప్రవేశపెట్టడం ద్వారా యువతకు అవకాశాలు పెరుగుతాయని అభిప్రాయపడ్డారు.

**దేశ పౌరుల కోసం సుప్రీం తలుపులు తెరిచే ఉంటాయి: చంద్రచూడ్:** సర్వోన్నత న్యాయస్థానం చీఫ్ జస్టిస్ డివై చంద్రచూడ్ మాట్లాడుతూ, అందుబాటులో ఉన్నవ్యవస్థల ద్వారా న్యాయం జరగకపోతే చిట్టచివరిగా న్యాయస్థానాలను ఆశ్రయిస్తారని, అలాంటి వారికి న్యాయం అందాల్సిన అవసరంఔఉందన్నారు.ప్రజల కోసం న్యాయస్థానంతలుపులు తెరిచేఉంటాయని భరోసా ఇచ్చారు.

# 'నవంబర్ 26 ఉగ్రదాడి' భారత్‌పై జరిగిన అత్యంత హేయమైన చర్య

## మన్‌కీ బాత్‌లో ప్రధాని మోడీ



**న్యూఢిల్లీ, నవంబర్ 26:** సరిగ్గా 15 యేళ్ల క్రితం ఇదే రోజున భారత్ అత్యంత హేయమైన ఉగ్రదాడిని ఎదుర్కొందని ప్రధానిమోడీ గుర్తు చేశారు. ఆ దాడి నుంచి కోలుకుని, ధైర్యంగా ఉగ్ర వాదాన్ని అణచివేయడం భారత్ సామర్థ్యానికి నిద ర్శనమని తెలిపారు. ముంబయి ఉగ్రదాడి జరిగి 15 యేళ్లు పూర్తయిన సందర్భంగా ఆనాటి ఘటన గురించి ప్రధాని మోడీ 'మన్ కీ బాత్'లో ప్రత్యే కంగా ప్రస్తావించారు. ఈ ఘటనలో చనిపోయిన వారికి నివాళి అర్పించారు. ఈ దాడిలో అమరు లైన వారి త్యాగాలను దేశం ఎప్పటికీ మరిచిపోదని అన్నారు. నవంబరు 26 ఉగ్రదాడిని దేశం ఎప్పటికీ మరువదు. ఆ రోజు దేశం అత్యంత దారుణమైన ఉగ్రదాడిని ఎదుర్కొంది. ఆ దాడితో ముంబయి వణికిపోయింది. కానీ దేశం ఆ ఉగ్రదాడి నుంచి పూర్తి సామర్థ్యంతో కోలుకుని, ధైర్యసాహసాలతో ఉగ్రవాదాన్ని అణచివేస్తోంది అని ప్రధాని మోడీ అన్నారు.నైపుణ్యాభివృద్ధి ప్రాముఖ్యాన్ని ప్రపంచం మొత్తం గుర్తించింది. ఒక వ్యక్తికి మనం నైపుణ్యంతో శిక్షణ ఇస్తున్నామంటే వారికి మనం ఉపాధి కల్పిస్తున్నట్లేనని ప్రధాని మోడీ అన్నారు. ఈ సందర్భంగా గత నాలుగు దశాబ్దాలుగా నైపుణ్యాభివృద్ధిలో శిక్షణ ఇస్తున్న ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీకాకుళం జిల్లా బెజ్జిపురం యూత్‌క్లబ్ సేవలను ప్రధాని ప్రశంసించారు. దేశ ప్రజలంతా తమ విధులను సరిగా నిర్వహించడం వల్ల దేశాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లవచ్చని ప్రధాని తెలిపారు. గత పండుగ సీజన్లో దేశంలో స్థానిక ఉత్పత్తులకు సంబంధించి రూ.4 కోట్ల వ్యాపారం జరిగిందని, భారత్‌లో తయారైన ఉత్పత్తులను కొనుగోలు చేయాలనే స్పృహ ప్రజల్లో పెరిగిందనేందుకు ఇది నిదర్శనమని అన్నారు. అలాగే, పండుగ సీజన్ కొనుగోళ్లలో ఎక్కువగా యూపిఐ ద్వారా చెల్లింపులు చేయడం డిజిటల్ చెల్లింపుల్లో దేశం సాధించిన పురోగతికి తార్కాణమని ప్రధాని పేర్కొన్నారు. దేశంలోని కొన్ని ఉన్నత కుటుంబాలు విదేశాల్లో వివాహ వేడుకలు చేసుకోవడాన్ని ప్రధాని ప్రస్తావించారు. ఈ పెళ్లిళ్ల సీజన్‌లో దేశ వ్యాప్తంగా రూ.5 లక్షల కోట్ల వ్యాపారం జరుగుతుందని వ్యాపారులు అంచనా వేస్తున్నారు. పెళ్లి షాపింగ్‌లో స్థానిక ఉత్పత్తులకు ప్రాధాన్యం ఇవ్వాలని ప్రజలకునా విజ్ఞప్తి. చాలాకాలంగా వివాహం కోసం ఇతర దేశాలకు వెళ్లడం నన్ను కలవరపెడుతోంది. దీని గురించి నా కుటుంబ సభ్యులతో కాకపోతే ఇంకెవరితో చెప్తాను. విదేశాల్లో పెళ్లి చేసుకోవడం అవసరమా? దాని గురించి మీరంతా ఒకసారి ఆలోచించాలి. పేద కుటుంబాల వారు కూడా తమ పిల్లలకు లోకల్ ఫర్ వోకల్ ప్రాధాన్యంగురించి చెబుతున్నారు. విదేశాల్లో పెళ్లిళ్లు చేసుకునే ఉన్నతకుటుంబాల వారు దీని గురించి ఆలోచించాలని నా విజ్ఞప్తి. మీరు భారత్‌లో వివాహాలు చేసుకోవడం వల్ల లోకల్ ఫర్ వోకల్‌కు ఎంతో మద్దతు ఇచ్చినట్లవుతుందని ప్రధాని తెలిపారు.ప్రస్తుతం ఎదుర్కొంటున్న అతిపెద్ద సవాళ్లలో నీటిఎద్దడి కూడా ఒకటి. ప్రజలంతా సమష్టిగా కృషిచేస్తే ఏదైనా సాధించవచ్చనేందుకు ఉదాహరణ గుజరాత్‌లోని అమ్రేలిలో నిర్మించిన అమృత్ సరోవర్.వీటిని దేశంలోని ప్రతిజిల్లాలో నిర్మించాలని ప్రధాని మోడీ కోరారు. నవంబరు 26కు మరో ప్రాముఖ్యత కూడా ఉందని మోడీ గుర్తు చేశారు. 1949లో ఇదే రోజున భారత రాజ్యాంగం ఆమోదం పొందిందని తెలిపారు. 2015లో డా బిఆర్ అంబేద్కర్ 125వ జయంతి ఉత్సవాలను మనం నిర్వహించుకున్నాం. అప్పుడే నవంబరు 26ను రాజ్యాంగ దినోత్సవంగా జరపాలనే ఆలోచన వచ్చింది. దాన్ని అమలు చేశాం అని ప్రధాని వెల్లడించారు.



# మయన్మార్ సాయుధ గ్రూప్ చేతికి చైనా బోర్డర్ గేట్!

**మయన్మార్, నవంబరు 26:** మయన్మార్‌లోని కీలక ప్రదేశాలు సాయుధ గ్రూపుల చేతుల్లోకి వెళ్లిపోతున్నాయి. దీంతో ఆ దేశం మరింత అస్థిరంగా మారింది. తాజాగా చైనా సరిహద్దులోకి కీలక మార్గాన్ని సాయుధ గ్రూపులు స్వాధీనం చేసుకున్నాయి. మయన్మార్‌లో సాయుధ పోరు తీవ్రరూపం దాల్చింది. ఉత్తర షాన్ రాష్ట్రంలోని ఓ మైనారిటీ సాయుధ గ్రూపు.. చైనా సరిహద్దు సమీపంలోని ప్రాంతాలను మయన్మార్ సైన్యం నుంచి స్వాధీనం చేసుకొంది. ఇక్కడ అక్టోబరులో మూడు మైనారిటీ గ్రూపులు కలిసి సైన్యానికి వ్యతిరేకంగా ఆపరేషన్ మొదలుపెట్టాయి. ఈ క్రమంలో డజన్ల కొద్దీ సైనిక స్థావరాలు, చైనాతో వ్యాపార సంబంధాలు నడిపే కీలక నగరాన్ని ఇవి తమ అధీనంలోకి తీసుకొన్నాయి. మయన్మార్ సైన్యానికి నగదు చేరకుండా చూడటానికి ఇక్కడి వాణిజ్య మార్గాన్ని మూసివేశాయి.

తాజాగా ఈ మూడు సాయుధ గ్రూపుల్లో ఒకటైన 'ది మయన్మార్ నేషనల్ డెమోక్రటిక్ అలయన్స్ ఆర్మీ' (ఎంఎన్‌డిఎఎ) చైనా సరిహద్దుకు దగ్గరగా ఉన్న మూసె జిల్లాలోని కీలకమైన క్యిన్ సాన్ క్యాప్ట్ బోర్డర్ గేట్‌ను స్వాధీనం చేసుకుంది. అక్కడ ఎంఎన్‌డిఎఎ పతాకాన్ని ఎగురవేసింది. ఈ విషయాన్ని స్థానిక పత్రికలు ధ్రువీకరించాయి. ఈ గ్రూపునకు మద్దతుగా ఉన్న అరాకాన్ ఆర్మీ, టాంగ్ నేషనల్ లిబరేషన్ ఆర్మీ బలగాలు చైనా సరిహద్దుల్లోని కీలక వాణిజ్య ప్రాంతాలను తమ ఆధీనంలోకి తీసుకొన్నట్లు ఎంఎన్‌డిఎఎ అనుకూల పత్రికలు పేర్కొన్నాయి.

చైనా-మయన్మార్ మధ్య ఉన్న క్యిన్ సాన్ క్యాప్ట్ బోర్డర్ గేట్‌ను కరోనా సమయంలో మూసివేశారు. 2022లో దీనిని తిరిగి తెరిచారు. ఇరు దేశాల మధ్య వాణిజ్యానికి ఇది కీలక ప్రదేశం. గత వారం సైనిక ప్రతినిధి జామిన్ మాట్లాడుతూ.. ఈ సరిహద్దు వద్ద 120 ట్రక్కులు కాలిపోయాయని ప్రకటించారు. దీనికి సాయుధ గ్రూపులే కారణమని నిందించారు. ఈ పరిణామాలతో అప్రమత్తమైన చైనా మయన్మార్ సరిహద్దుల్లో సైనిక విన్యాసాలను మొదలు పెట్టింది. యునాన్స్ ప్రావిన్స్‌లో ఇవి నవంబరు 28 వరకు జరుగుతాయని చైనా ప్రభుత్వం ఒక ప్రకటనలో పేర్కొంది. మయన్మార్‌లో కొంతకాలంగా కల్లోల పరిస్థితులు నెలకొన్నాయి. మిలిటరీ పాలకులపై స్థానికంగా సాయుధ తిరుగుబాట్లు పెరుగుతున్నాయి. ఈపరిణామాల నడుమ భారత్ అప్రమత్తమైంది. మయన్మార్‌లో దిగజారుతోన్న భద్రతా పరిస్థితుల దృష్ట్యా భారతీయ పౌరులు ఆ దేశానికి అనవసర ప్రయాణాలు మానుకోవాలని ఇప్పటికే సూచించింది. ఇప్పటికే మయన్మార్‌లో నివసిస్తున్న వారు ముందుజాగ్రత్తలు తీసుకోవాలంటూ భారత విదేశాంగ శాఖ ఒక ప్రకటనలో హెచ్చరించింది. ఇక తిరుబాటును అణచివేసే క్రమంలో మయన్మార్ ఆర్మీ ఊచకోతకు దిగుతోంది. దీంతో అక్కడి నుంచి సైనికులు, పౌరులు పారిపోయి భారత్‌లోని మిజోరం రాష్ట్రానికి వస్తున్నారు.

# టన్నెల్ వద్ద 'వర్టికల్ డ్రిల్లింగ్' ఆరంభం

## రెస్క్యూ కోసం సైనిక దళాలకు పిలుపు



**డెహ్రాడూన్, నవంబర్ 26:** ఉత్తరాఖండ్ సిల్క్యారా సొరంగం కూలిపోవడంతో గత 15 రోజులుగా 41 మంది కార్మికుల అందులోనే చిక్కుకుపోయారు. వారిని రక్షించేందుకు దేశంలోని నిపుణులతో సహా అంతర్జాతీయ టన్నెల్ నిపుణులు రెస్క్యూ ఆపరేషన్ చేస్తున్నారు. ఇటీవల అమెరికా నుంచి తీసుకువచ్చిన ఆగర్ మిషన్ సాయంతో రెస్క్యూ పనులు త్వరలోనే ముగుస్తాయని, కార్మికులంతా బయటపడతారని అంతా భావించారు. 57 మీటర్ల దూరంలో ఉన్న వారిని రక్షించేందుకు 47 మీటర్ల వరకు స్టీల్ పైపుల్ని అమర్చారు. అయితే మిషన్ విరిగిపోవడంతో ఈ ప్రయత్నాలను విరమించారు. ప్రస్తుతం కార్మికులను రక్షించేందుకు నిలువుగా డ్రిల్లింగ్ ప్రారంభించారు. మాన్యువల్ డ్రిల్లింగ్ చేసి వారిని బయటకు తీసుకువచ్చేందుకు ప్రయత్నాలు ప్రారంభమయ్యాయి. ఈ రెస్క్యూ ఆపరేషన్‌లో సాయం చేసేందుకు ఇండియన్ ఆర్మీకి పిలుపు అందింది. ఆర్మీ మాన్యువల్ డ్రిల్లింగ్ ప్రారంభించనుంది. ఇండియన్ ఆర్మీ కార్ప్స్ ఆఫ్ ఇంజనీర్స్ యొక్క ఇంజనీర్ గ్రూప్ అయిన మద్రాస్ సాపర్స్ యొక్క యూనిట్ ఈ రోజు రెస్క్యూ ఆపరేషన్‌లలో సహాయం చేయడానికి సైట్‌కు చేరుకుంది. నేషనల్ హైవేస్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ మహమూద్ అహ్మద్ మాట్లాడుతూ కార్మికులను రక్షించేందుకు మల్టిపుల్ ప్లాన్ ఉన్నాయని తెలిపారు.

పెద్దగా అడ్డంకులు లేకుంటే వర్టికల్ డ్రిల్లింగ్ ద్వారా మరో నాలుగు రోజుల్లో సొరంగం వద్దకు చేరుకోవచ్చని తెలిపారు. 360 గంటలకు పైగా 41 మంది కార్మికులు అందులో చిక్కుకుపోయారు. వీరికి పైపుల ద్వారా ఆక్సిజన్, ఆహారం, నీరు, మందులు అందుబాటులో ఉన్నాయి. దీంతో వారంతా ప్రస్తుతం సురక్షితంగా ఉన్నారు. నేషనల్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ అథారిటీ సభ్యుడు లెఫ్టినెంట్ జనరల్ సయ్యద్ అటా హస్నైన్ మాట్లాడుతూ ఈ ఆపరేషన్‌కి చాలా సమయం పట్టవచ్చని, పర్వతంపై నుంచి పనిచేస్తున్నప్పుడు ప్రతీది అనూహ్యంగా ఉంటుందని, మేము ఎలాంటి టైమ్ ఫ్రేమ్ చెప్పలేమని అన్నారు. అంతర్జాతీయ టన్నెలింగ్ నిపుణులు అర్నాల్డ్ డిక్స్, కార్మికులు క్రిస్మస్ రోజు బయటకు వచ్చే అవకాశం ఉందన్నారు. నవంబర్ 12న సిల్క్యారా సొరంగం కూలిపోయింది. అందులో పనిచేస్తున్న 41 మంది కార్మికులు చిక్కుకుపోయారు. ఉత్తర కాశీ జిల్లాలో బ్రహ్మఖల్, యమునోత్రి జాతీయ రహదారిపై ఈ సొరంగాన్ని నిర్మిస్తున్నారు.

# కర్ణాటకలో రాజ్యాంగ బద్ధ కార్యకలాపాలకు మాత్రం అనుమతి: సిఎం సిద్ధరామయ్య

**బెంగళూరు,ప్రభాతవార్త ప్రతినిధి, నవంబర్ 26:** కర్ణాటకలో రాజ్యాంగ బద్ధంగా జరిపే కార్యకలాపాలకు మాత్రమే అనుమతి ఉంటుందని మిగతావేటిని అనుమతించబోమని ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ప్రకటించారు.ఆయన ఆదివారం విధానసౌధలో జరిగిన రాజ్యాంగ పీఠిక వాచనం కార్య క్రమంలో మాట్లాడారు.భారత రాజ్యాంగ పీఠిక అనుమతి దినోత్సవం సభలో పాల్గొన్నారు. గత సర్కారు హయాంలో జరిగిన కోస్తా ప్రాంతాల్లో పోలీస్ నైతిక గిరి కార్యకలాపాల వలన కర్ణాటకకు మచ్చ వచ్చిన విషయం విదితమే. కాంగ్రెస్ ప్రభుత్వం రాజ్యాంగాన్ని రక్షించుకునేందుకు కట్టుబడి ఉందన్నారు. విద్యార్థుల్లో భారత రాజ్యాంగం గురించి రాజ్యంగ పీఠిక గురించి ఆదేశిక సూత్రాల గురించి అవగాహన కలిగించేందుకు ప్రతి సర్కారు బడిలో రాజ్యాంగ పఠనం తప్పనిసరి చేశామన్నారు.దీనిని అన్ని సర్కారు పాఠశాలలు కచ్చితంగా అమలుచేయాలని ఆదేశించారు.భారత రాజ్యంగ నిర్మాత బాబా సాహెబ్ అంబెద్కర్ ఆశయాల బాటలో పయనిస్తామన్నారు.ఈ సందర్భంగా సచివాలయం ఉద్యోగులు అధికారులు రాజ్యాంగ పీఠిక వాచనం కార్యక్రమంలో పీఠికను చదివారు. ఆతరువాత సిఎం మీడియాతో మాట్లాడుతూ తెలంగాణలో ఈసారి కాంగ్రెస్ పార్టీ సింపుల్ మెజారిటీతో అధికారానికి రానుందని చెప్పారు.

# అమెరికా యుద్ధనౌకను తరిమికొట్టిన చైనా

**బీజింగ్, నవంబరు 26:** చైనా-అమెరికా మధ్య శిఖరాగ్ర స్థాయి చర్చలు ముగిసి రెండు వారాలు కూడా కాలేదు. మళ్లీ ఇరు దేశాల మధ్య విభేదాలు భగ్గుమన్నాయి. తాజాగా వీరి వివాదానికి దక్షిణ చైనా సముద్రం మరోసారి వేదికగా మారింది. అమెరికా యుద్ధనౌకను దక్షిణ చైనా సముద్రం నుంచి తరిమేశామని పీపుల్స్ లిబరేషన్ ఆర్మీ వీచాట్ పోస్టులో ప్రకటించింది. మరోవైపు అమెరికా మాత్రం తమ డెస్ట్రాయర్ హాప్పర్ దక్షిణ చైనా సముద్రంలో పరాసల్ ద్వీపాల వద్ద అంతర్జాతీయ జలాల్లో తమకు ఉన్న నౌకాయాన హక్కును నొక్కి చెప్పిందని పేర్కొంది. గత వారం అమెరికా డెస్ట్రాయర్ యుఎస్ఎస్ హాప్పర్ దక్షిణ చైనా జలాల్లోకి ప్రవేశించింది. దీంతో తమ యుద్ధనౌకలు, వాయుసేన విమానాలు రంగంలోకి దిగి హాప్పర్‌ను ఆ జలాల నుంచి బయటకు పంపి నట్లు చైనా పేర్కొంది. అంతేకాదు దక్షిణ చైనా సముద్రంలో అమెరికా భద్రతా పరమైన సమ స్యలు సృష్టిస్తోందని ఆరోపించింది. ముఖ్యంగా ఈ ప్రాంతంలోని ఫిలిప్పీన్‌స విదేశీ బలగాలను చేర్చుకుంటోందని బీజింగ్ విమర్శించింది. ఇటీవలే ఫిలిప్పీన్స్-అమెరికా దళాలు ఇక్కడ సంయుక్త గస్తీ నిర్వహించడంపై చైనా గుర్రుగా ఉంది.

బీజింగ్ ఇటీవల దక్షిణ చైనా సముద్రంలో తేలియాడే కంచెను ఏర్పాటు చేసింది. వివాదాస్పద స్థలంలో తమ చేపల వేట పడవలు రాకుండా బీజింగ్ ఇలా చేసిందని ఫిలిప్పీన్స్ ఆరోపించింది. అప్పట్లో ఈ ఘటన సంచలనం సృష్టించింది. మరోసారి ఫిలిప్పీన్స్ నౌకను తమ నౌకతో ఢీకొట్టేందుకు యత్నించింది. ఇక కెనడా, ఆస్ట్రేలియా నిఘా విమానాలను ఈ సముద్రంపై ప్రయాణించకుండా చైనా వాయుసేన తరచూ సమస్యలు సృష్టిస్తోంది. మరోవైపు అమెరికా స్ట్రాటజిక్ బాంబర్‌పైకి ఏకంగా చైనా ఫైటర్ జెట్ దూసుకుపోవడం సంచలనం సృష్టించింది.



# మాపై 250 కేసులు నమోదు

## అక్రమంగా సంపాదించిన ఒక్క పైసా కూడా చూపించలేదు: ఢిల్లీ సిఎం అరవింద్ కేజ్రీవాల్



**న్యూఢిల్లీ, నవంబర్ 26:** దేశంలో అత్యంత వేగంగా విస్తరిస్తోన్న పార్టీ ఆమ్ ఆద్మీ అని ఆ పార్టీ జాతీయ కన్వీనర్ అరవింద్‌కేజ్రీవాల్ పేర్కొన్నారు. పార్టీ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా దేశవ్యాప్తంగా ఉన్న పార్టీ కార్యకర్తలను ఉద్దేశించి వర్చువల్‌గా ప్రసంగించారు. 11 యేళ్లలో తమ పార్టీనే అత్యంత ఎక్కువ లక్ష్యంగా చేసుకున్నారన్నారు. ఈ సందర్భంగా మనీష్ సిసోడియా, సత్యేందర్ జైన్, సంజయ్‌సింగ్‌లను గుర్తుచేసుకున్న కేజ్రీవాల్ వారిపైతప్పుడు కేసులు నమోదు చేశారు. కానీ అక్రమంగా సంపాదించిన ఒక్క పైసా కూడా గుర్తించలేదు అని అరవింద్‌కేజ్రీవాల్ పేర్కొన్నారు. ఈరోజు ఎంతో సంతోషకరమైన రోజు అయినా సిసోడియా, సత్యేంతర్‌జైన్, సంజయ్‌సింగ్‌లు ప్రస్తుతం ఇక్కడ లేకపోవడం బాధగా ఉందన్నారు. వారిపై తప్పుడు కేసులు నమోదు చేశారు. అయినప్పటికీ వారు తొలొగ్గలేదు. వారి కుటుంబాలు కూడా వెన్నంటి నిలబడ్డాయి. తప్పుడు కేసులు నమోదు చేసి విపక్షనేతలను విచ్ఛిన్నం చేయాలని బిజెపి కోరుకుంటోంది. ఎన్ని ప్రయత్నాలు చేసినా వారికి తలవంచని మా నేతలను చూస్తుంటే గర్వంగా ఉంది అని కేజ్రీవాల్ పేర్కొన్నారు.

# పంజాబ్, హార్యానా రైతులు మళ్లీ నిరసన చండీగఢ్‌లోకి రాకుండా సరిహద్దులు మూసివేత

**చండీగఢ్, నవంబర్ 26:** పంజాబ్, హార్యానా రైతులు మళ్లీ నిరసనకు దిగుతున్నారు. వ్యవసాయ చట్టాలకు వ్యతిరేకంగా దేశ రాజధాని ఢిల్లీలో చేపట్టిన భారీ నిరసనకు మూడేళ్లయిన సందర్భంగా ఆ తరహా ఉద్యమానికి సిద్ధమవుతున్నారు. రైతులు పెద్ద సంఖ్యలో చండీగఢ్‌కు తరలివెళుతున్నారు. పెండింగ్‌లో ఉన్న డిమాండ్ల కోసం సంయుక్త కిసాన్ మోర్చా మూడు రోజుల నిరసనకు పిలుపునిచ్చింది. దీంతో రైతులు వందలాది ట్రాక్టర్ ట్రాలీల్లో చండీగఢ్‌కు ప్రయాణమయ్యారు. మొహాలీలోని గురుద్వారా అంబ్ సాహిబ్ వద్దకు వారంతా చేరనున్నారు. సోమవారం భారీ ర్యాలీగా అక్కడి నుంచి చండీగఢ్‌కు వెళ్లనున్నారు. మూడు రోజుల నిరసన తర్వాత తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని పంజాబ్ గవర్నర్, ఆ రాష్ట్ర సిఎంకు సమర్పించనున్నారు. మరోవైపు రైతులు చండీగఢ్‌లోకి ప్రవేశించకుండా అడ్డుకునేందుకు పోలీసులు అన్ని ఏర్పాట్లు చేశారు. పంజాబ్, చండీగఢ్, హార్యానా సరిహద్దులను ఆయా రాష్ట్రాల పోలీసులు మూసివేశారు. కాగా, రెండేళ్ల కిందట రైతులు చేపట్టిన చారిత్రక నిరసన సందర్భంగా కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని రైతు సంఘాల నేతలు ఆరోపించారు. ఈ నేపథ్యంలో చండీగఢ్‌లో నిరసన తర్వాత భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తామన్నారు.





తూర్పుగోదావరి, కాకినాడ
డా.బి.ఆర్ అంబేడ్కర్ కోనసీమ

తెలుగు జాతీయ దినపత్రిక
వార్త

27 సోమవారం, నవంబర్ 2023



# ఘనంగా రాజ్యాంగ దినోత్సవం....

## అంబేడ్కర్ కు నివాళులు అర్పించిన ఎమ్మెల్యే గొల్లపల్లి

**యానాం, నవంబరు 26 ,ప్రభాతవార్త:**

యానాం నియోజకవర్గం యానాం భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా యానాం ఓల్డ్ బస్టాండ్ లో గల అంబేద్కర్ విగ్రహానికి యానాం ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అలాగే స్థానిక అంబేద్కర్ విజ్ఞాన్ భవన్ ప్రాంగణంలో గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం యానాం ప్రజలందరికీ రాజ్యాంగ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భిన్నమతాలు, సంస్కృతులు గల దేశానికి అంబేడ్కర్ తన అపారమైన మేదస్సు, దూరదృష్టితో సమున్నతమైన రాజ్యాంగంను అందించారని తెలిపారు.ఈ రోజు దేశ ప్రజలు స్వేచ్ఛ, సమానత్వంతో ఐకమత్యంగా ఉన్నారంటే అది కేవలం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగమే కారణం అన్నారు. రాజ్యాంగం ద్వారా ప్రజలకు హక్కులు కల్పించిన గొప్ప రాజనీతి జ్ఞుడు అంబేద్కర్ అని కొనియాడారు. దళిత, పేద బడుగు బలహీన వర్గాలకు మాత్రమే కాకుండా దేశ ప్రజలందరి అభ్యున్నతిని దృష్టిలో పెట్టుకుని రాజ్యాంగం రూపొందించి ప్రపంచ వ్యాప్తంగా మన్ననలు పొందిన గొప్ప మేదావి అంబేద్కర్ అన్నారు. యువత, విద్యార్థులు అంబేద్కర్ ను అందరూ స్ఫూర్తిగా తీసుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు. విద్య ప్రాముఖ్యతను అందరూ గుర్తించాలన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు పండు సిద్దార్థ్ కుమార్, చెక్కల అరుణ్ కుమార్, కొంకే రవి కుమార్, బోడపాటి సురేష్, కోరుకొండ ప్రసాద్ రావు , కొల్లు మాధవ స్వామి, సబ్బతి లోకేష్ , చెక్కల అరుణ్ కుమార్, కృపావతి, అజయ్ కుమార్, యువకులు,తదితరులు పాల్గొన్నారు.



# రాజ్యాంగ విలువలు ప్రతిబింబించాలి

## జేసీ నూపూర్ అజయ్

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త**

రాజ్యాంగ విలువలు, ఆదర్శాలను ప్రతిబింబించే సమాజ నిర్మాణానికి పౌరులందరూ తమ వంతు కృషి చేయాలని డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా జాయింట్ కలెక్టర్ నూపూర్ అజయ్ పిలుపునిచ్చారు.ఆదివారం ఉదయం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టరేట్లో రాజ్యాంగ దినోత్సవ సందర్భంగా జాయింట్ కలెక్టర్ నుపూర్ అజయ్ ,భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. కార్యక్రమానికి హాజరైన అధికారులు, విద్యార్థులు కలెక్టరేట్ సిబ్బంది చే న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం సౌభ్రాతృత్వం విలువలను నిలబెట్టేందుకు విధేయతతో కృషి చేస్తామని భారత రాజ్యాంగ ప్రవేశిక లోని అంశాలను ప్రతిజ్ఞ చేయించారు.అనంతరం జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ 1949 నవంబర్ 26న అప్పటి భారత రాజ్యాంగ పరిషత్ భారత రాజ్యాంగానికి ఆమోదం తెలిపిందన్నారు.భారత రాజ్యాంగ నిర్మాణం లో విశేష కృషి చేసిన డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ 125 వ జయంతి ఉత్సవాలలో బాగం గా 2015 లో భారత ప్రభుత్వం నవంబర్ 26 ను రాజ్యంగ దినోత్సవం గా పాటించాలని అదేశించిందన్నారు. అప్పటి నుంచి దేశమంతటా ప్రతి సంవత్సరం రాజ్యాంగ దినోత్సవం నిర్వహించడం ఆనవాయితీగా వస్తుందన్నారు. సమ సమాజ స్థాపన కు ,బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ చేసిన ఎనలేని కృషిని ప్రశంసించారు .భారత రాజ్యాంగం,న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం సౌభ్రాతృత్వ సూత్రాలను నిర్దేశిస్తూ దేశానికి ఒక మార్గదర్శ కాంతిగా పనిచేస్తుందని పేర్కొన్నారు.రాజ్యాంగంలో పొందుపర్చిన విలువలను నిలబెట్టడానికి కృషి చేయాలన్నారు. దాని ఆదర్శాలను ప్రతిబింబించే సమాజ నిర్మాణానికి పౌరులందరూ కృషి చేయాలని ఈ సందర్భంగా జెసి పిలుపునిచ్చారు. ప్రభుత్వ సేవకులుగా రాజ్యాంగ నిబంధనలను సమర్థవంతంగా అమలు చేయడం సవాళ్లను పరిష్కరించడం సమాజ అభివృద్ధికి కృషి చేయడం ప్రభుత్వ ఉద్యోగుల అందరి కర్తవ్యం అని పేర్కొన్నారు.ఆ కర్తవ్యాన్ని విధిగా నిర్వర్తించాలని సూచించారు. పౌరులు రాజ్యాంగంలో పొందుపరిచిన విలువలను ప్రతిబింబించేల ప్రజాస్వామ్య ప్రక్రియలో చురుగ్గా పాల్గొన్నాలన్నారు. రాజ్యాంగ సూత్రాల ఆధారంగా సామరస్య సమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ చేయి చేయి కలపాలని జిల్లా ప్రజలను ఈ సందర్భంగా కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి సిహెచ్ సత్తిబాబు, అమలాపురం రెవెన్యూ డివిజనల్ అధికారి జి కేశవ వర్ధన్ రెడ్డి, డి ఆర్ డి ఎ పి డి డాక్టర్ వి శివ శంకర్ ప్రసాద్, జేడీ సోషల్ వెల్ఫేర్ పి జ్యోతిలక్ష్మి దేవి, జిల్లా విద్యాశాఖ అధికారి కమల కుమారి, కలెక్టరేట్ అడ్మినిస్ట్రేటివ్ అధికారి కే విశ్వేశ్వరరావు, కలెక్టరేట్ సిబ్బంది ,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




# రేపు కలెక్టర్ కార్యాలయం లో జగనన్నకు చెబుతా



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త**

-ఈ నెల 27 వ తేదీ సోమవారం ఉదయం 10 గంటల నుంచి డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, అమలాపురం కలెక్టరేట్ లోని గోదావరి భవన్ లో జిల్లా స్థాయి ప్రజా పిర్యాదుల పరిష్కార వేదిక స్పందన -జగనన్నకు చెబుతా కార్యక్రమం యధావిధిగా నిర్వహిస్తున్నామని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఆర్జీదారులు తమ సమస్యలను జిల్లా యంత్రాంగం దృష్టికి తీసుకువచ్చి పరిష్కార మార్గాలు పొందాలని ఆ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

# బత్తుల బలరామకృష్ణ వెంకటలక్ష్మి దంపతులకు ఘన సన్మానం

**ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా బ్యూరో నవంబర్ 26 (ప్రభాతవార్త):**

రాజానగరం నియోజకవర్గం కోరుకొండ మండలం గాదరాడ గ్రామంలో ప్రజాక్షేమం కొరకు అంగరంగ వైభవంగా కనీవినీ ఎరుగని రీతిలో భారీ స్థాయిలో జరుగుతున్న శ్రీ శతకుండాత్మక, మహారుద్ర, శతసహస్ర మహాచండీ సహిత శ్రీ రాజశ్యామల యాగం నిర్వహిస్తున్న రాజానగరం జనసేన పార్టీ ఇంచార్జ్ బత్తుల బలరామకృష్ణ వెంకటలక్ష్మి దంపతులను దుశ్శాలువాలతో సత్కరించారు.బలరామకృష్ణ ను బంగారు కంకణంతో అలంకరించిన గాడాల గ్రామ జనసేన నాయకులు అడ్డాల శివ చక్రవర్తి నాయకులు, వీరమహిళలు, జనసైనికులు. అనంతరం నాయకులు మాట్లాడుతూ ఇటువంటి యాగం మునుపెన్నడూ చూడలేదని, ఇంతటి మహోన్నతమైన యాగం మన రాజానగరం నియోజకవర్గంలో నిర్వహించడం మనమందరం పూర్వజన్మలో చేసుకున్న అదృష్టం అని, న భూతొ న భవిష్యత్ అనే విధంగా యాగం దిగ్విజయంగా కొనసాగుతుందని .ఈ యాగంలో గ్రామస్థులను భాగస్వాములు చేసినందుకు ప్రత్యేక కృత్ఞతలు తెలిపారు.యాగశాలను దర్శించుటకు ప్రతీ రోజు విచ్చేసే వేలాది మంది భక్తులకు అన్నసమారాధన ద్వారా తీర్థ ప్రసాదములు అందించడం ప్రశంసనీయమన్నారు.




# విశ్వేశ్వర ఆలయంలో జ్వాలాతోరణం

**శంఖవరం నవంబర్ 26 ప్రభాతవార్త**

పవిత్ర కార్తీక మాసాన్ని పురస్కరించుకొని శివాలయాలన్నీ భక్తులతో కిటకిటలాడే కార్తీక పౌర్ణమి సందర్భంగా కత్తిపూడి లో గల కాశీ విశాలాక్షి సమేత విశ్వేశ్వర స్వామి ఆలయంలో జ్వాలాతోరణం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు సుందరంగా అలంకరించిన వేదికపై స్వామి అమ్మవారి నుంచి ఆలయ ధర్మకర్త మంచాల సత్యనారాయణచ్చే ఆలయ్య పూజారి ర్యాలీ సుబ్రమణ్య కుమార్ శర్మ పూజ కార్యక్రమం నిర్వహించారు పూజ అనంతరం ఉత్సవ విగ్రహాలను పల్లకిలో ఉంచి ఆలయం చుట్టూ ప్రదక్షిణ అనంతరం ఎండిగడ్డితో కట్టిన ద్వారం మండుతుండగా స్వామివారిని ఉంచిన పల్లకిని మూడుసార్లు మంటల కింద నుండి భక్తుల శివనామస్మరణ మధ్య ప్రదక్షిణ చేశారు అనంతరం ఆలయంలో ఏర్పాటు చేసిన జ్యోతిర్లింగార్చనలో భక్తులు పాల్గొంటారు దీపాలు వెలుగుల్లో ఆలయం దీపిమానింగా వెలుగొంది పౌర్ణమి కావడంతో భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చి ఆలయంలో పూజలు చేసి జ్వాలాతోరణం లో పాల్గొన్నారు కార్తీక మాసంలో కార్తీక పౌర్ణమికి ప్రత్యేక విశిష్టత ఉంది ఉదయం నుండి ఉపవాసం ఉండి సాయంత్రం ఐదు రకాల పత్రులు పండ్లతో చంద్రుని పూజించడం జరుగుతుంది. వివాహం కానివారు ఈ వ్రతం నిర్వహిస్తే నచ్చిన వరుడు లభిస్తాడని ఆనాడు ఈశ్వరుడు ఆలాహలం మింగినప్పుడు పార్వతీదేవి వ్రతం ఆచరించిందని పురాణాలు చెబుతున్నాయి దీంతో యువతీ యువకులు భక్తులు భారీ సంఖ్యలో పాల్గొని జ్వాలాతోరణం తిలకించి స్వామివారిని దర్శించుకున్నారు ఈ కార్యక్రమంలో ఆలయ సేవ కమిటీ సభ్యులు ఆనంద రెడ్డి దుర్గారావు సుబ్రమణ్యం ప్రసాద్ సత్తిబాబు దుర్గా దొరబాబు తదితరులు పాల్గొన్నారు



# సీతానగరంలో రాజ్యాంగ దినోత్సవం..

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త**

భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని మండలంలోని ఏడిద సీతానగరంలో కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. సర్పంచ్ వరద చక్రవర్తి వార్డు మెంబర్లు స్థానిక వైయస్సార్సీపి నాయకులతో కలిసి గ్రామంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా చక్రవర్తి మాట్లాడుతూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గొప్ప రాజ్యాంగాన్ని దేశ ప్రజలకు వరంగా ఇచ్చారన్నారు. రాజ్యాంగ విలువలకు కట్టుబడి వైసీపీ ప్రభుత్వం పని చేస్తుందన్నారు. సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి అందరికీ సంక్షేమ ఫలాలు సమానంగా అందజేస్తూ అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆకుల పుల్లయ్య, రావూరి పెద్దకాపు, రావూరు శ్రీను, సత్యనారాయణ గారు, మెల్లం జాయ్, చిక్కాల ఉమా నాగబాబు, దారా సురేష్ కుమార్, కనికెళ్ళ నాగరాజు, దండా పవన్ ,చిక్కాల రాంబాబు తదితరులు పాల్గొన్నారు.



# టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్ కు ఘన స్వాగతం

**: ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో,**

ప్రభాతవార్త రాజమండ్రి చేరుకున్న టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్. విమానాశ్రయం వద్ద పెద్ద ఎత్తున లోకేష్ కి స్వాగతం పలికిన టిడిపి నేతలు, కార్యకర్తలు. రాజమండ్రి నుండి పొదలాడ యువగళం క్యాంప్ సైట్ కి బయలుదేరిన నారా లోకేష్.



# రాజ్యాంగ దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న హోంమంత్రి తానేటి వనిత

**ఉమ్మడితూర్పుగోదావరి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త**



డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా ముఖ్యమంత్రి వై.యస్. జగన్ మోహన్ రెడ్డి రాష్ట్రంలో సుపరిపాలన అందిస్తున్నారని రాష్ట్ర హోంమంత్రి, ప్రకృతి విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి డా.తానేటి వనిత తెలిపారు. ఆదివారం భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి గజమాల వేసి నివాళులర్పించారు. కొవ్వూరు బస్టాండ్ సెంటర్ లో నిర్వహించిన ఈ వేడుకల్లో హోంమంత్రి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. సభా ప్రాంగణమంతా జై భీమ్ నినాదాలతో మారుమ్రోగింది. హోంమంత్రి అంబేద్కర్ యూత్ సభ్యులను అభినందిస్తూ.. అందరికీ స్వీట్లు పంచిపెట్టారు. ఈ సందర్భంగా హోం మంత్రి తానేటి వనిత మాట్లాడుతూ... రాష్ట్ర ప్రజలందరికీ రాజ్యాంగ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భరతజాతికి అందించిన సేవలను కొనియాడారు. సమాజంలో అందరూ సమానత్వంతో స్వేచ్ఛగా జీవించడానికి భారత రాజ్యాంగాన్ని బహుమతిగా ఇచ్చారన్నారు. అంబేద్కర్ చిన్ననాటి నుండి ఎన్నో అవమానాలను, అవహేళనలను ఎదుర్కొంటూ విద్యను అభ్యసించారని ఆనాటి పరిస్థితుల్ని వివరించారు. కుల వివక్షతను ఎదుర్కొంటూ కూడా కష్టపడి చదువుకుని ప్రపంచంలో ఎవరూ సాధించలేనన్ని డిగ్రీలు సాధించారని తెలిపారు. స్వేచ్ఛాయుతమైన వాతావరణంలో అందరూ బ్రతకాలి, సమాజంలో సమానత్వం తీసుకురావాలని రాజ్యాంగాన్ని మనకు బహుమతిగా ఇచ్చారని తెలిపారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి రాష్ట్రంలో క్యాబినెట్ కూర్పు, పరిపాలన అందిస్తున్నారని తెలిపారు. క్యాబినెట్లో ఉప ముఖ్యమంత్రి పదవితో సహా మొత్తం ఐదుగురు మంత్రులు ఉన్నారన్నారు. గతంలో ఏ ముఖ్యమంత్రి చేయలేనంతగా.. సీఎం జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వంలో దళితులు, బడుగు, బలహీన వర్గాలకు రాజ్యాధికారం సాధించే దిశగా అడుగులు వేయించారన్నారు. అమ్మఒడి, ఇంగ్లీష్ మీడియం చదువులు వంటి విద్యా సంస్కరణలు ఎన్నో ప్రవేశ పెట్టారు. పేదవారికి కార్పొరేట్ విద్య, కార్పొరేట్ వైద్యం చేరువ చేశారన్నారు. హోంమంత్రి హోదాలో తాను ఈ కార్యక్రమాలల్లో పాల్గొనడానికి కారణం అంబేద్కర్ రచించిన రాజ్యాంగం, రాష్ట్రంలో ఆయన ఆశయాలను అమలు చేస్తున్న జగనన్నే కారణమన్నారు. అంబేద్కర్ ఆశయాలను యువత ముందుకు తీసుకెళ్లాలని, అందరూ కలిసికట్టుగా ఉండాలని హోంమంత్రి తానేటి వనిత సూచించారు.

# కలెక్టరేట్ లో రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త**

రాజ్యాంగాన్ని 1949 నవంబర్ 26 న ఆమోదించిన రోజును ప్రతి ఏడాది రాజ్యాంగ పీఠిక చదవడం ద్వారా రాజ్యాంగం యొక్క విలువలను తెలుసుకొని , వాటిని ప్రతి ఒక్క పౌరుడు గౌరవించాల్సిన అవసరం ఎంతైనా ఉందని జిల్లా రెవెన్యూ అధికారి జి. నరసింహులు పేర్కొన్నారు.

ఆదివారం ఉదయం కలెక్టరేట్ లో రాజ్యాంగ దినోత్సవం ను నిర్వహించారు. ఈ సందర్భంగా డి ఆర్వో జి. నరసింహులు మాట్లాడుతూ, భారత రత్న డా బిఆర్ అంబేద్కర్ భారత రాజ్యాంగ రచన కమిటీ చైర్మన్ గా ముసాయిదా రూపొందించి ఆమోదింపబడిన రోజును ప్రతీ ఏడాది రాజ్యాంగ దినోత్సవంగా జరుపుకుంటున్నా మన్నారు. అందరికీ సమ న్యాయం, సమాన హక్కులు , అందరీ వ్యక్తిత్వాలు గౌరవించే విధంగా రాజ్యాంగ రచన చెయ్యడం జరిగిందన్నారు. జాతీయ ఐక్యతను చాటుకునే విధంగా రాజ్యాంగ రూపుదిద్దుకుందని, ప్రతీ ఒక్కరు రాజ్యాంగం కల్పించిన అవకాశాలు మననం చేసుకోవడం జరుగుతోందని అన్నారు .ఈ కార్యక్రమంలో జిల్లా మేనేజర్ (పౌర సరఫరాల) ఎ. కుమార్, జిల్లా గిరిజన సంక్షేమ అధికారిణి కె యస్. జ్యోతి, ఇతర శాఖల అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





# డా.కె.రవిశంకర్ తాళ్లూరులో ఉచిత వైద్య శిబిరం

**గండేపల్లి నవంబర్ 26 (ప్రభాతవార్త):**

గండేపల్లి మండలం తాళ్లూరులో అంబేద్కర్ కాలనీలో ఆదిత్య కాలేజ్ ఆఫ్ ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ డా. కె.రవిశంకర్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. డా.రవిశంకర్ మంచి మనసుతో సేవ దృక్పథం కలిగి నిరుపేదలైన ముసలి వాళ్లకు భర్త లేని పేద మహిళలకు అనాధ పిల్లలకు పరీక్షలు నిర్వహించి జ్వరానికి కీళ్ల నొప్పులకు దగ్గు రొంపకు ఆరోగ్యానికి ఉపయోగపడే పలు రకాల మందులు ఉచితంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో తాళ్లూరు గ్రామ సర్పంచ్ శీలామంతుల వీరబాబు, ఉప సర్పంచ్ పైన్ని వెంకటేశ్వరరావు, గ్రామ టిడిపి అధ్యక్షులు కొండ్రు అప్పలరాజు వాసు జై భీమ్ యూత్ సభ్యులు, గ్రామ పెద్దలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు.



# వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవం వేడుకలు

**గోకవరం నవంబర్ 26 ప్రభాత వార్త**

స్థానిక ఠాణా సెంటర్ మరియు అరవపేట నందుగల బాబాసాహెబ్ డా.బి.ఆర్.అంబేద్కర్ విగ్రహం వద్ద రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి వరసాల ప్రసాదు ఆధ్వర్యంలో ఎంపీపీ సుంకర శ్రీవల్లి వీరబాబు సీనియర్ వైసీపీ నాయకుడు కర్రి సూరారెడ్డి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు ప్రసాద్ ఎంపీపీ మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్.అంబేద్కర్ ఆధ్వర్యంలో లిఖించబడిన రాజ్యాంగం1949 నవంబరు 26 న ఆమోదింపబడింది.దళిత,గిరిజన, వెనుకబడిన తరగతులు,బడుగు,బలహీన,నిమ్నజాతి,పేద వర్గాలవారికి రాజ్యాంగం పునర్జన్మ ఇచ్చిందని,అట్టడుగు వర్గాలవారు రాజకీయంగా,సామాజికంగా,రాజకీయంగా హక్కులు సంపాదించుకుని ఉన్నతంగా ఎదగడానికి రాజ్యాంగమే కారణమని,అలాంటి రాజ్యాంగం రచించడానికి రెండు సంవత్సరాల 11 నెల 18 రోజుల సమయం పట్టిందని డా.బి.ఆర్.అంబేద్కర్ పడిన కష్టాన్ని,ఆయన మహోన్నత సంకల్పాన్ని,మానవీయతని ప్రజలందరూ గౌరవించుకుని బాధ్యతగా మెలగాలని అన్నారు..కార్యక్రమంలో రాష్ట్ర యస్.సి సెల్ కార్యదర్శి వరసాల ప్రసాద్,ఎంపీపీ సుంకర శ్రీవల్లి వీరబాబు,సీనియర్ వైసీపీ నాయకులు కర్రి సూరారెడ్డి,దళిత నాయకులు మచ్చా మోహన్,గోలి చిన్ని,వైసీపీ యస్.సి సెల్ టౌన్ కన్వీనర్ మందపాటి సతీష్ కుమార్ ,మచ్చా నాగేశ్వరరావు,గాడా రాంబాబు,మందపాటి మణిరత్నం , ఉల్లి బాపరాజు గోకా నాగేశ్వరరావు, మగాపు అచ్యుత్ ప్రసాద్,రూపం రాజీవ్, ఇజ్జిన కిరణ్ కుమార్, ఆకాశం సన్నీ తదితరులు పాల్గొన్నారు.



# హేతువాద ఉద్యమ లక్ష్యం భావవిప్లవం.

**అమలాపురం టౌన్, నవంబర్ 26 ప్రభాతవార్త**

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా హేతువాద సంఘం ఆధ్వర్యంలో హేతువాద మానవవాద అధ్యయన తరగతులు జిల్లాపరిషత్ బాలుర ఉన్నత పాఠశాల నందు ఆదివారం విజయవంతంగా ముగిశాయి. ఈ అధ్యయన తరగతుల్లో మత విశ్వాసాలు- హేతువాదం" అంశం మీద ప్రసంగించిన భారత హేతువాద సంఘ ప్రధాన కార్యదర్శి మేడూరి సత్యనారాయణ మాట్లాడుతూ మతాలు మనుషులను విశ్వసించమంటాయి, ప్రశ్నించవద్దంటాయి, వజవేచన చేయవద్దంటాయి, మత గ్రంథాల ఆధారంగా జీవించమంటాయని అన్నారు. హేతువాదం ఒక ఆలోచనా విధానమనీ, స్వతంత్ర ఆలోచనా విధానమనీ, అహేతుక విషయాలను ఏమిటి, ఎలా, ఎందుకు? అని ప్రశ్నించడం హేతుబద్ధ ఆలోచనలో భాగం అన్నారు. ఆంధ్రప్రదేశ్ హేతువాద సంఘ ప్రధాన కార్యదర్శి షేక్ దరియావలి మాట్లాడుతూ మతాలు, కులాలు మనుషుల్ని విభజన చేసి, ఒకరికి ఎదురుగా మరొకరిని నిలుపుతాయన్నారు. జిల్లా హేతువాద సంఘ అధ్యక్షులు కె.వి.వి.సత్యనారాయణ " వైజ్ఞానిక దృక్పథం - మానవాభివృద్ధి " అంశం మీద ప్రసంగిస్తూ ఆధునిక విజ్ఞానం తో మానవుడు సమాచార సాంకేతిక విప్లవ దశకు చేరాడన్నారు. సైన్సు పరిశీలన, ప్రశ్న, పరికల్పన, ప్రయోగం, విశ్లేషణ ,సత్య నిర్ధారణ దశలు కల ప్రయోగ పద్ధతిని అనుసరించి ప్రకృతి సత్యాలను ఆవిష్కరిస్తుందన్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా హేతువాద సంఘ ప్రధాన కార్యదర్శి డి. రాజశేఖర్ , మానవ హక్కుల వేదిక ఏ రవి, కడలి సత్యనారాయణ ఫౌండర్ సత్యనెట్రాలయ, గంటా గోపీ,టి వసంతరావు, వడ్డి శ్రీనివాసరావు, తోట బాలకృష్ణ, జనిపెల్ల భీమారావు తదితరులు పాల్గొన్నారు.



# అవగాహన రాహిత్యంతో మాట్లాడకండి- వైసిపి నాయకులు

**సీతానగరం నవంబర్ 26 ప్రభాతవార్త.**

నియోజకవర్గం పై ఏమాత్రం అవగాహన లేకుండా వ్యాఖ్యలు చేయడం సరైన విధానం కాదని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నారు. సీతానగరంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఎంపీపీ గుర్రాల జ్యోత్స్న, మండల కన్వీనర్ గంటా శ్రీనివాసరావు, కో కన్వీనర్ కరటూరి హరిబాబు, జడ్పిటిసి చల్లమల్ల సుజి, దాసరి కార్పొరేషన్ డైరెక్టర్ పెదపాటి రమేష్ బాబులు మాట్లాడుతూ రోడ్డు ప్రమాదంలో మరణించిన వ్యక్తి కుటుంబాన్ని పరామర్శించడానికి వెళ్లి రాజకీయ ఉనికి కాపాడుకునే ప్రయత్నాలను తెలుగుదేశం పార్టీ చేస్తుందని అందులో భాగంగా రాజంపేటలో రోడ్డు ప్రమాదంలో మరణించిన వ్యక్తి కుటుంబాన్ని పరామర్శించి రాకుండా రాజకీయాలను ఆపాదించాలనుకోవడం సరైన విధానం కాదన్నారు. ప్రస్తుతం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జిగా ఉన్న వ్యక్తి ప్రస్తుత అధికార పార్టీ శాసనసభ్యులు తో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించిన సందర్భాన్ని గుర్తు చేసుకోవాలని అన్నారు. తెలుగుదేశం పార్టీ ఎన్నికల్లో ఓడిపోయిన తర్వాత ఈనాటి వరకు ఎక్కడా కనిపించని నాయకులు కేవలం రెండు మూడు నెలల క్రితం ఇన్చార్జిలుగా ఎన్నుకోబడి కనీసం పక్క మండలం నుంచి కూడా కాకుండా పక్క జిల్లా నుంచి వచ్చి ఈ మండలం గురించి ఈ నియోజకవర్గము గురించి కనీస అవగాహన లేకుండా విమర్శలు చేస్తున్నారని పూర్తిస్థాయిలో గత ప్రభుత్వాల హయంలో జరిగిన అభివృద్ధి ప్రస్తుతం జరుగుతున్న అభివృద్ధిని బేరీజు వేసుకుని మాట్లాడితే మంచిదని అన్నారు. రోడ్డు నిర్మాణం చేపట్టి చాలా కాలం అయితే ఇంతకాలం మీరు గాని మీ పార్టీ వారు గానీ ఏం చేస్తున్నారని ప్రశ్నించారు రహదారి నిర్మాణంలో నాణ్యత లోపించిన సక్రమంగా నిర్మాణం చేపట్టకపోయినా దానికి సంబంధించిన పలు విభాగాలు చర్యలు తీసుకుంటాయనేది మీకు తెలియదా అని అన్నారు. నియోజకవర్గంలో ఎన్నడూ లేనంత పెద్ద ఎత్తున నాలుగో లైన్ల రోడ్డు నిర్మాణం, ముంపు జలాలను తరలించడంతో పాటు అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేపడుతుంటే కేవలం తాము ఉనికిని కోల్పోతామన్న భయంతో పరామర్శలకు వెళ్లి రాజకీయాలు చేస్తున్నారని ఈ విధానం సరియైనది అన్నారు. గత ప్రభుత్వ హయాంలో ఇసుక లారీలు వల్ల అనేక రోడ్డు ప్రమాదాలు జరిగి ఎంతమంది ప్రాణాలు కోల్పోయారు మీకు గుర్తు లేదా ఇకపై ఏ విధమైన విమర్శలు చేసిన పూర్తి అవగాహనతో విమర్శించాలి గాని జరుగుతున్న అభివృద్ధి పైన శాసనసభ్యుల పైన అనుచితమైన వ్యాఖ్యలు చేసిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అదే స్థాయిలో స్పందిస్తుందని అన్నారు ఈ కార్యక్రమంలో సీతానగరం సర్పంచ్ కొండ్రపు ముత్యాలు, వలవల వెంకట రాజు తదితర వైసిపి నాయకులు పాల్గొన్నారు.




# ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవం..

## అఖిలపక్ష నాయకుల ఆధ్వర్యంలో

## డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కు ఘన నివాళి..

**అంబాజీపేట, నవంబర్ 26, ప్రభాతవార్త..**

భారత 74వ రాజ్యాంగ ఆమోద దినోత్సవాన్ని అంబాజీపేటలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. స్థానిక బస్ స్టేషన్ ఎదురుగా ఉన్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ నిలువెత్తు విగ్రహానికి అఖిలపక్ష నాయకులు,అంబేద్కర్ వాదులు, పే బేక్ టు సొసైటీ ఆర్గనైజేషన్ ఆధ్వర్యములో పూలమాలలు వేసి రాజ్యాంగ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అమలాపురం స్పెషల్ కోర్టు న్యాయమూర్తి పులిదిండి వెంకట ప్రసాదరావు ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ దేశాలలో అతి పెద్ద రాజ్యాంగం భారత రాజ్యాంగమని, విభిన్న మతాలు,జాతులు,ప్రాంతాలు ఉన్న భారత దేశంలో అందరికి సమాన హక్కులు కల్పించింది భారత రాజ్యాంగమేనన్నారు. డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ నిర్విరామ కృషి, ఆయన మేధస్సు వలనే ఇది సాధ్యమయ్యిందన్నారు. భారతీయులందరూ అంబేద్కర్ ను ఆదర్శంగా తీసుకొని రాజ్యాంగాన్ని అనుచరిస్తూ రాజ్యాంగానికి లోబడి ఉండాలని సూచించారు.అలాగే ప్రపంచ న్యాయ దినోత్సవం సందర్భంగా ఇటీవల అంబాజీపేటకు చెందిన పులిదిండి వెంకటప్రసాదరావు అమలాపురం స్పెషల్ కోర్టు జడ్జిగా నియమితులు కావడంతో ఆయనను స్వగృహంలో దుశ్శాలువా, పూలమాలలతో సత్కరించారు. ప్లే బ్యాక్ టు సొసైటీ అధ్యక్షులు నక్కా భాస్కరరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో వాసంశెట్టి చినబాబు, పేరి శ్రీను,దాసరి వీర వెంకట సత్యనారాయణ, పులిదిండి వీర వెంకట సత్యనారాయణ, అరిగెల బలరామమూర్తి,పబ్బినీడి రాంబాబు,మహమ్మద్ ఆరిఫ్, నెల్లి వెంకటరమణ, ముత్తాబత్తుల ప్రశాంత్ కుమార్,ఆదుర్తి నారాయణమూర్తి, దొమ్మేటి సురేష్ కుమార్, గోసంగి సత్యనారాయణ, సుంకర పేరయ్య నాయుడు, నూక పెయ్యి చిన్న, పత్తి దత్తుడు, చింతపల్లి వెంకటేస్వరరావు, బీర సురేష్,కోట సత్తిబాబు, ఉందుర్తి నాగబాబు, మైలే ఆనందరావు, మట్టా వెంకటేశ్వరరావు, నాగవరపు అన్నవరం, కత్తుల బాబులు, నేదునూరి ఏసుబాబు, సత్యాల కొండలరావు, కుసుమ శ్రీనివాస్, నాగాబత్తుల శశి తదితరులు పాల్గొన్నారు.



# అంతర్జాతీయ తెలుగు మహాసభల కు మిజోరం గవర్నర్ హరిబాబు -గజల్ శ్రీనివాస్

**ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా బ్యూరో నవంబర్ 26 (ప్రభాతవార్త):**



ఆంధ్ర సారస్వత పరిషత్ సంస్థ, చైతన్య విద్యా సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో అంధ్రమేవ జయతే అన్న నినాదంతో తెలుగు భాషా వైభవాన్ని విశ్వవ్యాప్తం చేసే దిశగా జనవరి 5,6,7 తేదీలలో శ్రీ రాజరాజనరేంద్రుల పట్టాభిషేక మహోత్సవ సహస్రాబ్ది సందర్భంగా సాంస్కృతిక రాజధాని రాజమహేంద్రవరం, గైట్ ఇంజనీరింగ్ కళాశాల ప్రాంగణం లో నిర్వహిస్తున్న అంతర్జాతీయ తెలుగు మహా సభలకు మిజోరం గవర్నర్ కంభంపాటి హరిబాబు విచ్చేయనున్నారని పరిషత్ అధ్యక్షులు డా.గజల్ శ్రీనివాస్, చైతన్య విద్యా సంస్థల అధినేత చైతన్యరాజులు తెలిపారు.వారిని విశాఖపట్నం లో ప్రత్యేకంగా కలసి ఆహ్వానించినట్లుతెలిపారు.జనవరి 6 న జరిగే కృతజ్ఞతాంజలి సభకు ముఖ్య అతిధిగా విచ్చేసి తెలుగు మహా సభలకు సహకరించిన వదాన్యులను, కళాకారులను సత్కరించి ఆత్మీయ సందేశాన్ని ఇవ్వనున్నారని డా.గజల్ శ్రీనివాస్ తెలిపారు.

# యువగళం పాదయాత్రను విజయవంతం చేయాలి..

## మండల అబ్జర్వర్ శ్రీరాం ప్రసాద్..

**అంబాజీపేట, నవంబర్ 26, ప్రభాతవార్త..**

టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టే యువగళ%శీ% పాదయాత్రను విజయవంతం చేయాలని అంబాజీపేట మండల యువ గళ%శీ% పాదయాత్ర అబ్జర్వర్ వేములపల్లి శ్రీరాం ప్రసాద్ టిడిపి, జనసేన పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.అంబాజీపేట వెంకటరాజు ఆయిల్ మిల్లు ఆవరణలో ఆదివారం జరిగిన టిడిపి,జనసేన పార్టీల మండల నాయకుల సంయుక్త సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిత్తూరు జిల్లా కుప్పం నుండి ప్రారంభమైన లోకేష్ యువ గళం పాదయాత్ర 2900 కి.మీ పూర్తిచేసుకుని రాజోలు నియోజకవర్గం పొదలాడకు చేరుకున్న సమయంలో టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడును స్కిల్ డెవలప్మెంట్ ప్రాజెక్టు కేసులో నంద్యాలలో అక్రమంగా అరెస్టు చేయడంతో యువగళం పాదయాత్రనుసెప్టెంబర్ 9న తాత్కాలికంగా విరమించారన్నారు. తదనంతర పరిణామాలతో చంద్రబాబుకు బెయిల్ మంజూరు కావడంతో యువ గళం పాదయాత్రను కొనసాగించాలని పార్టీ అధిష్టానం ఆదేశించడంతో ఎక్కడ విరామం ప్రకటించారో అక్కడ నుండే పున: ప్రారంభించాలని తీర్మానించారన్నారు.టిడిపి, జనసేన పార్టీల ఉమ్మడి కార్యాచరణలో భాగంగా సోమవారం ఉదయం రాజోలు నియోజకవర్గం పొదలాడ శుభం గ్రాండ్స్ నుండి ప్రారంభమయ్యే పాదయాత్రలో ఇరు పార్టీల శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొనాలని సూచించారు. తాటిపాక సెంటర్లో బహిరంగ సభ అనంతరం పి.గన్నవరం నియోజవర్గం నగరంలో గెయిల్,ఓఎన్జిసి బాధితులతో ముఖాముఖి, మామిడి కుదురులో స్థానికులతో సమావేశం, పాసర్లపూడిలో భోజన విరామానంతరం అప్పనపల్లిలో స్థానికులతో ముఖాముఖితో పి.గన్నవరం నియోజకవర్గంలో పాదయాత్ర ముగుస్తుందన్నారు అనంతరం అమలాపురం నియోజవర్గంలో యువ గళం పాదయాత్ర అడుగు పెడుతుందని శ్రీరాప్రసాద్ తెలిపారు.ఈ కార్యక్రమంలో కో-అబ్జర్వర్ కనపర్తి శ్రీనివాసరావు, టిడిపి, జనసేన పార్టీల మండల శాఖ అధ్యక్షులు దంతులూరి శ్రీను రాజు, దొమ్మేటి సాయికృష్ణ, ప్రధాన కార్యదర్శులు గుడాల ఫణి,పితాని రామకృష్ణ, టిడిపి జిల్లా అధికార ప్రతినిధి దాసరి వీర వెంకట సత్యనారాయణ, జనసేన పార్టీ ఉమ్మడి తూర్పు జిల్లా ఉపాధ్యక్షులు శిరిగినీడి వెంకటేశ్వరరావు, గణపతి వీర రాఘవులు, బొంతు పెదబాబు, పబ్బినీడి రాంబాబు, అరిగెల బలరామ్మూర్తి, రవణ%శీ% రాము, చిన్నం బాల విజయరావు, దొమ్మేటి శ్యామ్, అక్కల సత్తిబాబు, దువ్వూరి సురేష్, అరిగెల సూరిబాబు,బండారు అబ్బులు, దొమ్మేటి రామారావు, గుత్తుల సూర్యనారాయణ, కొప్పినీడి సాయి సూర్య తదితరులు పాల్గొన్నారు.



# చింతలూరు శ్రీ నూకంబిక అమ్మవారి ఆలయ అదనపు ఈవోగా ఎమ్మెస్సార్ కృష్ణ

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త**



ఉభయ ఉమ్మడి గోదావరి జిల్లాల ఆరాధ్య దైవమైన ఆలమూరు మండలం చింతలూరు శ్రీ నూకాంబిక అమ్మవారి ఆలయ అదనపు ఈవోగా ఎమ్మెస్సార్ కృష్ణను నియమిస్తూ దేవాదాయ శాఖ నుండి ఉత్తర్వులు వచ్చాయి. ప్రస్తుతం కృష్ణ పెనికేరు గ్రూప్ ఆలయాల ఈవోగా విధులు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా కృష్ణ మాట్లాడుతూ అమ్మవారి దర్శనానికి వచ్చే భక్తులకు సకల సౌకర్యాలు కల్పించి అమ్మవారి కృపాకటాక్షాలతో దర్శనం చేయిస్తామని, ఆలయ ధర్మకర్తల మండలితో ఆలయ అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని అన్నారు.

# మందుల షాపు వద్ద ఆందోళన

**అమలాపురం,నవంబరు26,ప్రభాతవార్త.**

తప్పుడు మందులు ఇవ్వడం వలన తమ చిన్నారి అస్వస్థతకు గురైందంటూ ఎ టు జెడ్ మెడికల్ ఎదుట చిన్నారి బంధువులు ఆందోళన చేశారు.పట్టణంలో ని ఏ టు జెడ్ మందుల షాపు వద్ద పాప బందువులు ఆందోళనకు దిగారు.మోతాదుకు మించిన డోస్ మందులు తమకిచ్చారని దీంతో చిన్నారి అస్వస్థతకు గురైందంటూ ఆగ్రహం వ్యక్తంచేశారు.విషయం తెలియడంతో రంగంలో దిగిన అమలాపురం పట్టణ పోలీసులు ఎ టు జెడ్ ఓనర్ రమేష్ ను అదుపులోకి తీసుకున్నారు. అయితే ఏవిదమైన పిర్యాదు రాకపోవడంతో కేసు నమోదు చేయలేదని పోలీసులు తెలిపారు.



Print and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at 11-37, Morampudi, Rajamahendravaram-533 103. Phone : 2469407, 2469408. RNI No.64863/96, Editor : Damerla Sai Baba, Responsible for s election of News-under the PRB Act. Regd.: No.H/SD/337/09-11 Air Surcharge: Delhi : 40Ps

## పర్మినెంట్ చేయాలని ఐఏఎస్ అధికారి కేశవన్ కు ఎఫ్టీసీఎల్ ఆర్ల వినతి

**యానాం నవంబర్ 26,ప్రభాతవార్త:**

యానాం నియోజకవర్గం యానాం 19 ఏళ్లనుంచి వివిధ ప్రభుత్వశాఖల్లో పుల్టైమ్ కేజివల్ లేబర్ (ఎఫ్టీసీఎల్ ఆర్ల) డైలీ రేటెడ్ పద్ధతిలో పనిచేస్తున్న తమ సేవలను పర్మినెంట్ చేయాలని కోరుతూ పలువురు సిబ్బంది ఆదివారం పుదుచ్చేరి ఐఏఎస్ అధికారి కేశవన్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యానాం పరిధిలో విద్య తదితర శాఖల్లో మొత్తం 31 మంది ఎఫ్టీసీఎల్ ఆర్ల గా సుదీర్ఘకాలంగా సేవలు అందిస్తున్నామని ఆవిధంగా తమ సేవలను పర్మినెంట్ చేయాలని కొన్నేళ్లుగా ప్రభుత్వాలకు విజ్ఞప్తులు చేసిన గాని సమస్య పరిష్కారం కాలేదని విన్నవించారు. దీనికి సానుకూలంగా స్పందించిన కేశవన్ త్వరలోనే ఖాళీలను భర్తీ చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎఫ్టీసీఎల్ ఆర్ల ఎంప్లాయిస్ యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.




## హాస్టల్ బాల బాలికలకు పరుపుల పంపిణీ..

**మామిడికుదురు. నవంబర్26 ప్రభాతవార్త.**

ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్డు కులాల సంక్షేమ సంఘం మామిడికుదురు మండలశాఖ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా సాంఘిక సంక్షేమ వసతి గృహాలలో ఉన్న బాల బాలికలకు రూ. 2,10,000 లు ఖరీదు చేసే 150 పరుపులను ఆదివారం పంపిణీ చేశారు.మామిడికుదురు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా ప్రాంగణంలో జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిదిగా పి.గన్నవరం ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు పాల్గొన్నారు.ఆయన మాట్లాడుతూ షెడ్యూల్ కులాల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో విద్యార్థులకు పరుపులు పంపిణీ చేయడం హర్షణీయం అన్నారు.అనంతరం హాస్టల్ బాల బాలికలకు పరుపులు అందించారు.ఈ కార్యక్రమంలో ఎంపిపి కుసుమ వనజ కుమారి, ఎంపీటీసీ వర్ధినీడి తులసీ రామ్, ఎంఇఓ లు ఎస్వీఎస్ లక్ష్మీనారాయణ,మోకా వెంకన్న బాబు, హెచ్.ఎం.లు దొంగ సత్యనారాయణ,బొందా చిరంజీవి,మండల శాఖ అధ్యక్షుడు భూపతి మనోహర్ రాజు,ప్రధాన కార్యదర్శి కారుపల్లి కళ్యాణ్ బాబు,ఆర్థిక కార్యదర్శి నేల శ్రీనివాసరావు, పెయ్యల వీరభద్రరావు, బత్తుల రమేష్ బాబు, బయ్య మోహన్, కోన రవిశంకర్, కొనుకు శ్రీనివాస్, మట్టా శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.



## భారత రాజ్యాంగం చాలా గొప్పది... ఎమ్మెల్యే చిట్టిబాబు.

**మామిడికుదురు.నవంబర్26 ప్రభాతవార్త.**

ప్రపంచంలోకెల్లా భారత రాజ్యాంగం చాలా గొప్పదని, ప్రజలకు సామాజిక, ఆర్థిక, రాజకీయ, విషయాల్లో సమానత్వం కల్పించిందని పి.గన్నవరం ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు పేర్కొన్నారు. నగరం మార్కెట్ యార్డ్ లో ఆదివారం జరిగిన పత్రికా విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ అంబేద్కర్ వ్రాసిన రాజ్యాంగంతోనే మన మందరం ఈ స్థాయిలో ఉన్నామన్నారు. రాజ్యాంగ విధానాలకు లోబడి అంబేద్కర్ అడుగుజాడల్లో నేడు రాష్ట్రంలో వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అద్భుతంగా పనిచేస్తుందన్నారు.74వ.రాజ్యాంగ ఆమోద దినోత్సవం సందర్భంగా గతంలో ఎన్నడూ లేని విధంగా రాష్ట్ర వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో అంబేద్కర్ కి ఘన నివాళులు అర్పించమని ముఖ్యమంత్రి ఆదేశించడం శుభపరిణామమన్నారు.ఈ సమావేశంలో జడ్పిటీసీ కశిరెడ్డి అంజిబాబు,మండల పార్టీ అధ్యక్షుడు కొమ్ముల రాము, ఉప సర్పంచ్ అన్వర్ తాహెర్ హుస్సేన్, కోఆప్షన్ సభ్యుడు నూర్జైన్ అబ్బాస్,ఎంపీటీసీ తవిటికి లక్ష్మి,యు.వి.వి.సత్యనారాయణ, కుసుమ శ్రీనివాస్,తాడి సుజాత,కడలి శ్రీను,తాడి రామకృష్ణ,తదితరులు పాల్గొన్నారు.



## దళిత సత్తా చూపుదాం

-త్వరలో అమలాపురం లో దళితుల ఆత్మీయ భేటీ

-రావులపాలెం సమావేశంలో హర్ష కుమార్

**అమలాపురం నవంబర్ 26 (ప్రభాతవార్త)**



దళితులు సత్తా చాటాల్సిన సమయం ఆసన్నమైంది. దళిత పథకాలకు మంగళం పాడిన నేతలను నిలదీయాలి. రాజ్యాధికారం శాశించేదిగా దళితుల ఎదగాలంటూ అమలాపురం మాజీ ఎంపీ జీవీ హర్ష కుమార్ అన్నారు. ఆదివారం రావులపాలెంలో దళిత ముఖ్య నేతలతో ఆయన సమావేశం అయ్యారు. ఈ సమావేశానికి అధిక సంఖ్యలో దళితులు హాజరయ్యారు...త్వరలో కోనసీమలో వేల సంఖ్యలో ఆత్మీయ కలయిక సమావేశాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు మాజీ ఎంపీ హర్ష కుమార్ ప్రకటించారు.అదే తేదీన దళిత సింహ గర్జన ప్రకటిస్తానని జాతి అంతా సిద్ధంగా ఉండాలి అని ఆయన పిలుపు నిచ్చారు.2009లో 10 లక్షల మందితో మాలల సింహగర్జన పెట్టి మన జాతి గౌరవాన్ని కాపాడాను. కానీ ఇప్పుడు జరగబోయే మీటింగ్ మన ఆత్మ విలువలకు సంబంధించిందన్నారు.హర్ష కుమార్ ఏ నిర్ణయం తీసుకున్న వేల సంఖ్యలో దళితులు ఆయన మాటకి కట్టుబడి ఉంటారని పలువురు వ్యక్తలు అన్నారు.

# రాజ్యాంగ స్ఫూర్తితోనే జగనన్న పాలన - ఒమ్మి రఘురామ్

**జగ్గంపేట నవంబర్ 26 ప్రభాతవార్త :**

రాజ్యాంగం అమలులోకి వచ్చి ఇన్ని సంవత్సరాలు అయిన రాజ్యాంగ స్ఫూర్తితో పని చేస్తున్న ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని వై యస్ ఆర్ సేవాదళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, రామచంద్రాపురం నియోజకవర్గ పరిశీలకులు, జె సి యస్ కాకినాడ జిల్లా కో ఆర్డినేటర్ ఒమ్మి రఘురామ్ అన్నారు. ఆదివారం రాజ్యాంగ ఆమోద దినోత్సవం సందర్భంగా వై యస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ రఘురామ్ ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించడం జరిగింది.ముందుగా జగ్గంపేట మండల ప్రజా పరిషత్ కార్యక్రమంలో అంబేడ్కర్ ఫొటోకు పూలమాల వేసి నివాళు లర్పించారు, జగ్గంపేట అంబేడ్కర్ నగర్ లోను, గోకవరం రోడ్డులోను,సంజీవి నగర్ లోను అంబేడ్కర్ విగ్రహాలకు పూలమాల వేసి నివాళులర్పించి ప్రసంగించారు,రఘురామ్ మాట్లా డుతూ భారత రాజ్యాంగం 1949 నవంబర్ 26న రాజ్యాంగ పరిషత్ భారత రాజ్యాంగాన్ని ఆమోదించిందని ఆరోజును రాజ్యాంగ దినోత్సవంగా, జాతీయ న్యాయ దినోత్సవం గాను,1950 జనవరి 26న అమలులో నికి వచ్చిందని ఆరోజును రిపబ్లిక్ డే గా జరుపుకుంటున్నామన్నారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ రాజ్యాంగంలో సామాజిక, ఆర్థిక, రాజకీయ న్యాయం జరగాలని రాజ్యాంగ నిర్మాణం చేశారని, జగన్ ఆ స్ఫూర్తితోనే పాలన చేస్తూ పేదల ను ఆర్థికంగా ఆదుకుంటూ ఆర్థిక అసమానతలు రూపుమాపేందుకు ప్రయత్నిస్తున్నారని, పేదల పిల్లలు ఉన్నత చదువులు అందిస్తూ వారి కళ్ళ మీద వారు నిలబడేలా అన్ని రకాల సదుపాయాలు కల్పిస్తూ, నాడు-నేడు ద్వారా పాఠశాలలు అభివృద్ధి చేసి పిల్లల ఉజ్వల భవిష్యత్ కు పాటు పడుతున్నారన్నారు. బిసి,యస్ సి,యస్ టి, మైనారిటీలకు రాజకీయ ప్రాధాన్యత కల్పిస్తూ, రాజ్యసభ సభ్యులు , శాసన మండలి సభ్యులు అవకాశం కల్పిస్తున్నారని అన్నారు. వివిధ కార్పొరేషన్ లు ఏర్పాటు చేసి చైర్మన్ లు గాను, డైరెక్టర్లు గాను రాజకీయ ప్రాధాన్యత కల్పిస్తున్నారన్నారు, చట్ట సభల్లో బిసి,యస్ సి,ఎస్టీ, మైనారిటీలకు రాజ్యాధికారం కల్పిస్తేనే రాజకీయ న్యాయం జరుగుతుంది అని ఆ దిశగా జగన్ ప్రయత్నం చేస్తున్నారు అన్నారు. సామాజికంగా కూడా జగన్ బిసి,యస్ సి,ఎస్టీ, మైనారిటీలకు, ఆర్థికంగా వెనుకబడిన అగ్రవర్ణాలకు కూడా జగన్ ప్రభుత్వం మేలు చేస్తూ సామాజిక న్యాయం అందిస్తున్నారన్నారు. డా. బి. ఆర్. అంబేద్కర్ రాజ్యాంగం అమలు పరిచేవారు మంచి పాలకులు అయితే రాజ్యాంగం మంచి రాజ్యాంగం అవుతుందని పేర్కొన్నారని, చెడ్డ పాలకులు చెడ్డ వారైతే రాజ్యాంగం చెడ్డ దవుతుందని ఆనాడే పేర్కొన్నారని ఈరోజు జగన్మోహన్ రెడ్డి పాలనలో రాజ్యాంగ స్ఫూర్తితో చక్కగా మధ్యవర్తులు లేని పాలనను అందిస్తూ రాజ్యాంగ ఫలాలు అందరికీ అందేలా కృషి చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ గొల్లపల్లి శ్రీను, చెరుకూరి జయరాజు, టౌన్ ప్రెసిడెంట్ కాపవరపు ప్రసాద్, నీలపల్లి అప్పారావు, బంటు బుజ్జిబాబు,పచ్చిపులుసు వీరబాబు, నక్కా వీరబ్రహ్మం, దత్తి శ్రీనివాసు, పడాల అచ్చారావు, కందికట్ల రాజు, చెరుకూరి రాజ్ కుమార్, బందిల భాస్కర్, కేతగిరి రఘు,పడాల శ్రీను,ఇసరపు సురేష్,జల్లి చిన్నారావు, మడికి చిన్ని, నీలపల్లి ప్రసాద్, నీలపల్లి విజయ్, కిల్లి పండు, పాకా సురేష్, నూకతట్టు సూరీడు, సలాది కాటయ్య తదితరులు పాల్గొన్నారు.




## మహాత్మా గాంధీ ఉన్నత పాఠశాల లో 10వ తరగతి విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం.





**ఆత్రేయపురం, నవంబర్ 26( ప్రభాత వార్త )**




మహాత్మా గాంధీ ఉన్నత పాఠశాలలో1972-73 సంవత్సరంలో 10వ తరగతి చదివిన విద్యార్థిని విద్యార్థులు 50 వసంతాలు పూర్తయిన సందర్భాన్ని పురస్కరించుకుని ఆదివారం ఆత్రేయపురంలో పూర్వ విద్యార్థులు అపూర్వ ఆత్మీయ సమ్మేళనం జరుపుకున్నారు. ఉదయానికి ఆత్రేయపురం మహాత్మా గాంధీ కళాశాల కు చేరుకొని తొలుత మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం నాటి మహాత్మా గాంధీ పాఠశాల లో సరస్వతి మాత, గోపాలకృష్ణుని, మహాత్మా గాంధీ విగ్రహా ల కు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కళాశాల నాటి వాతావరణాన్ని నెమరు వేసుకున్నారు. స్కూలు బల్లలపై కూర్చుని తీపి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. అనంతరం అందరూ కలిసి గ్రూప్ ఫోటో తీసుకున్నారు. అనంతరం పాఠశాలకు సమీపంలోఏర్పాటు చేసుకున్న వేదిక వద్దకు చేరారు. తొలుత వేదికపై ఇప్పటికే మృతి చెందిన ఉపాధ్యాయులు విద్యార్థులు పేర్లు చదివి రెండు నిమిషాలు మౌనం పాటించి సంతాపం తెలిపారు. అనంతరం వేదికపైనాటి ఉపాధ్యాయులు డివిహెచ్ సుబ్బారావు,సత్యనారాయణ చౌదరి, ఖండవల్లి కేశవా చార్యులు, నేటిమహాత్మా గాంధీ విద్యా సంస్థలకరస్పాండెంట్ సెక్రెటరీ పిఎస్ రాజు లను సన్మానించి నూతన వస్త్రాలు బహుకరించారు. అనంతరం ఈ ఆత్మీయ సమ్మేళనం నిర్వాహకులు డాక్టర్ నంబూరి కృష్ణంరాజు మాట్లాడుతూ చదువు ద్వారా ఉన్నత స్థానానికి చేరుకున్న ట్లుతెలుపగా, పాతపాటి సత్రాజు అనే నాగరాజు మాట్లాడుతూ వ్యాపార రంగంలో ఉన్నత స్థానానికి చేరుకున్నట్లు, పలువురు పూర్వ విద్యార్థులు కూడా మాట్లాడుతూ చీఫ్ ఇంజనీర్లుగా, మహిళలు కూడా మాట్లాడుతూ ఆయురారోగ్యాలు, సంపదలతోఉన్నట్లు వివరించారు. చివరగా విద్యార్థి విద్యార్థులకు గ్రూపు ఫోటో, మెమెంటో, స్వీట్లు గిఫ్ట్ బాక్స్ లు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆత్రేయపురపు వెంకటరమణ, ముదునూరి సీతారామరాజు, ఎం సత్యనారాయణ రాజు, పానకాలు,దండు వెంకటరాజు,ఆర్ కృష్ణంరాజుతదితరులు పాల్గొన్నారు.

## తెప్పోత్సవం విజయవంతానికి కృషి చేసిన వారందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త**

పట్టణంలోని పాటిమీద అంకసాని చెరువులో మొన్న నిర్వహించిన శ్రీదేవీ భూదేవీ సమేత శ్రీ జనార్దనస్వామి వారి తెప్పోత్సవం ఎంతో ఘనంగా జరిగిందని మున్సిపల్ వైస్ చైర్మన్ పిల్లి గనేశ్వరరావు, కౌన్సిలర్ మలసాని సీతా మహాలక్ష్మి, సొసైటీ మాజీ చైర్మన్ కుక్కల రామారావు, వైఎస్సార్సీపీ నాయకులు సిరంగు శ్రీనివాస్, యాంద్ర ప్రభాకరరావు(బుజ్జి), స్థానిక పెద్ద సలాది అన్నవరంలు సంయుక్తంగా అన్నారు. శెట్టిబలిజ పేటలోని రామాలయం వద్ద ఆదివారం మీడియా సమావేశం ఏర్పాటు చేసి వారు మాట్లాడారు. ఈ సందర్భంగా తెప్పోత్సవం విజయవంతానికి కృషి చేసిన వారందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఎప్పుడో 14 ఏళ్ల క్రితం ఇదే చెరువులో స్వామివారి తెప్పోత్సవం జరిగిందన్నారు. మళ్లీ సుదీర్ఘ విరామం అనంతరం ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు చొరవతో పాటిమీద చెరువులో జనార్ధన స్వామి వారి తెప్పోత్సవం వైభవంగా నిర్వహించుకోవడం జరిగిందన్నారు. మునుపెన్నడూ లేని విధంగా కనీవినీ ఎరుగని రీతిలో ఇక్కడ తెప్పోత్సవం జరపడానికి ప్రోత్సహించిన ఎమ్మెల్సీ తోట మేలు మరువలేమన్నారు. అఖండ దీపారాధన కార్యక్రమాన్ని తిలకించడానికి విశేషంగా తరలివచ్చిన చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు పట్టణ ప్రజలకు కూడా నిర్వాహక కమిటీ ధన్యవాదాలు తెలిపింది. ప్రజలంతా ఎంతో ఆనందంగా ఉత్సవాన్ని వీక్షించి హర్షాతిరేకాలు తెలిపి కమిటీకి అభినందనలు తెలపడం జరిగిందన్నారు. ఇదే విధంగా భగవంతుని కార్యక్రమాలు ప్రతీ ఏటా నిర్వహించి పట్టణ ప్రజల సుభిక్షాన్ని కాంక్షిస్తామని వారు పేర్కొన్నారు. ఉత్సవ ఏర్పాట్లకు ముందు ఎమ్మెల్సీ తోటను ఆశ్రయించగా ఎక్కడా వెనకడుగు వేయకుండా ముందుకు వెళ్ళండని తమను వెన్నుతట్టి ప్రోత్సహించడం జరిగిందన్నారు. ఆయన ఇచ్చిన మాట ప్రకారం మునుపెన్నడూ లేని విధంగా దేవాదాయ శాఖ ద్వారా రూ. 3.50 లక్షల నిధులు మంజూరు చేయించడం జరిగిందన్నారు. అదే విధంగా పట్టణలోని పలువురు ప్రముఖులు కూడా పూర్తి సహకారం అందించి విరాళాలు అందజేసారన్నారు. డాక్టర్ బిక్కిన గోపాలకృష్ణ అడగ్గానే లక్ష రూపాయలు విరాళమిచ్చి అండగా నిలిచారన్నారు. అలాగే ప్రముఖ పారిశ్రామిక వేత్త మాధవిబాబు కూడా ఉదారంగా స్పందించి దీపాల ఏర్పాటుకు అవసరమైన నూనెను అందివ్వడం జరిగిందన్నారు. అలాగే కమ్మ కాపు రామాలయం, శెట్టిబలిజ, దేవాంగ రామాలయాల కమిటీ కూడా స్పందించి ఒక్కో గుడి నుంచి రూ 50 వేలు ఇచ్చారన్నారు. ఇంకా ఎంతో మంది పెద్ద మనసుతో వారి వారి స్థాయిలకు తగ్గట్టుగా భక్తి పూర్వకంగా సహాయ సహకారాలు అందించారని వారందరికీ కూడా కృతజ్ఞతలు తెలిపారు. తెప్పోత్సవం విజయవంతానికి సహకరించిన జనార్ధన స్వామి వారి నూతన పాలక వర్గానికి, కార్యనిర్వహణాధికారి పీ కామేశ్వరరావు, సిబ్బందికి కూడా కమిటీ కృతజ్ఞతలు తెలిపింది. ఈ సమావేశంలో కుక్కల భాస్కరరావు, కుక్కల శ్రీను, కుక్కల తిరుమలరావు, యాంద్ర వెంకట్రావు, ముసిని సూర్యారావు తదితరులు పాల్గొన్నారు.



## పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన పుదుచ్చేరి రోల్ అబ్జర్వర్ కేశవన్

**యానం నవంబర్ 26, ప్రభాతవార్త :**

యానం నియోజకవర్గం యానాం లో జరుగుతున్న స్పెషల్ సమ్మరీ రివిజన్ ఆఫ్ ది ఎలక్ట్రారల్ రోల్ ప్రక్రియను ఆదివారం పుదుచ్చేరి ఎన్నికల రోల్ అబ్జర్వర్, ఐఎఎస్ అధికారి కేవవన్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా సావిత్రినగర్, గిరియాంపేట, దరియాలతిప్ప, దొమ్మేటిపేట, పరంపేట, . అయ్యన్ననగర్, కురసాంపేట తదితర ప్రాంతాల్లో జరుగుతున్న ఓటర్ల నమోదు ప్రక్రియ గూర్చి సంబంధిత బూత్లవిల్ ఆఫీసర్లను అడిగి తెలుసుకున్నారు. అర్హులైన ఏ ఒక్కరిని వదలకుండా ఓటర్లజాబితాలో చేర్చాలని అదేవిధంగా సవరణల ప్రక్రియ సైతం వేగవంతంగా చేపట్టాలని కోరారు.రాజకీయ పార్టీలతో ఎలక్షన్ అబ్జర్వర్ కేశవన్ సమావేశం నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఆర్ఎఒ మునిస్వామి. ఎలక్షన్ డిపార్ట్మెంట్ అధికారి తిరుకోటి అర్జునరావు తదితరులు పాల్గొన్నారు.



# ఐదవ రోజు అంగరంగ వైభవంగా శ్రీ రాజశ్యామల యాగం









## -భక్తులతో కిటకిటలాడిన ప్రాంగణం
## -అలరించిన చిన్నారుల నృత్యాలు
## -బత్తుల బలరామకృష్ణ వెంకటలక్ష్మి దంపతుల జన్మ చరితార్థం

**ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా బ్యూరో**

**నవంబర్ 26 (ప్రభాతవార్త):**

విశ్వశాంతి, లోకకళ్యాణార్థం జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ రాజ్యాధికారం చేపట్టడం కోసం, దుష్టశిక్షణ, శిష్ట రక్షణ సంకల్పంతో చేయుచున్న శ్రీ రాజశ్యామల రాజ మాతంగి మహాయాగం ఐదవ రోజు ఘనంగా నిర్వహించారు. రాజానగరం జనసేన పార్టీ ఇన్చార్జి బత్తుల బలరామకృష్ణ వెంకటలక్ష్మి దంపతుల ఆద్వర్యంలో అత్యంత గంభీరమైన, ఉత్కృష్టమైన వామాచారపద్ధతిలో జరుగుతున్న భారతీయ సదాచారాలు లో భాగమైన అత్యంత పురాతన, సనాతనమైన ఈ యాగం సర్వదా సర్వత్రా ఆ మహాలక్ష్మి, మహాకాళీ మహాసరస్వతి అమ్మవారి రూపమైన మహాచండీదేవీ రూపమైన శ్రీ రాజమాతంగి సప్తమాతృకా స్వరూపం నవదుర్గలలో ఒక అంశా రూపం. హెూమాలను దర్శించేందుకు తెలుగు రాష్ట్రాలలో నలుమూలల నుండి భక్తులు వేలాది సంఖ్యలో తరలిరావడంతో ప్రాంగణంలో పండుగ వాతావరణం నెలకొంది. యాగశాలను జనసేన పార్టీ ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా అధ్యక్షులు టీడీపీ జనసేన సమన్వయ కమిటీ మెంబెర్ కందుల దుర్గేష్, పిఠాపురం ఇంచార్జ్ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ , రాష్ట్ర అధికార ప్రతినిధి దాసరి కిరణ్ టీడీపీ సీనియర్ నాయకులు రాజమండ్రి రూరల్ ఎమ్మెల్యే బుచ్చయ్య చౌదరి, మాజీ ఎమ్మెల్సీ చిక్కాల రామచంద్రరావు, జనసేన రాష్ట్ర కార్యదర్శి అమ్మిశెట్టి వాసు, జియస్ఎల్ హాస్పిటల్స్ చైర్మన్ గన్ని భాస్కర రావు దర్శించి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా యాగశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సాంస్కృతిక కళా వేదిక వద్ద చిన్నారుల నృత్య ప్రదర్శన తిలకించి ఇంతటి మహెూన్నత కార్యక్రమంలో మేము పాల్గొనడం మా యొక్క అదృష్టం అంటూ రాజశ్యామల యాగం చేస్తున్న బత్తుల బలరామకృష్ణ వెంకటలక్ష్మి దంపతులకు కృత్షతలు తెలియజేస్తూ అమ్మ వారి ఆశీస్సులు ఎల్లప్పుడూ వారిపై ఉండాలన్నారు.

# కాకినాడలో యువ వైద్యుడు కిరణ్ ఆత్మహత్య

## -పురుగుల మందుతోపాటు స్లీపింగ్ పిల్స్ మింగి ఆత్మహత్య
## -చికిత్స పొందుతూ కాకినాడ జీ జీ హెచ్ లో కన్నుమూత

**ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా బ్యూరో**

**నవంబర్ 26 (ప్రభాతవార్త):**

కాకినాడ జిల్లా వైఎస్ఆర్ పార్టీ మాజీ మంత్రి కురసాల కన్నబాబు తమ్ముడు కళ్యాణ్ అతని అనుచరులు భూ దందాలో సొమ్ము లు ఇవ్వకుండా బెదిరించడంతో నా కొడుకు డాక్టర్ నున్న శ్రీ కిరణ్ పురుగుల మందు తో పాటు నిద్ర మాత్రలు మింగి ఆత్మహత్య చేసుకున్నాడని మృతుని తల్లి శేషారత్నం ఆరోపణ తో పాటు ఆవేదన వ్యక్తం చేశారు. మృతుడు కిరణ్ చౌదరి తల్లి శేషారత్నం తెలిపిన వివరాలు ప్రకారం..

కాకినాడ గోకులం వెనుక నివాసం ఉంటున్నామనిమాజీ మంత్రి కురసాల కన్నబాబు సోదరుడు కళ్యాణ్ పేరిట భూమిని విక్రయించగా ఈ వ్యవహారంలో మధ్యవర్తిగా వ్యవహరించిన అచ్చంపేట పెదబాబు పూర్తిగా సోమ్ములు చెల్లించకుండా కొంత మాత్రమే ముట్ట చెప్పి ఇక ఏమి డబ్బులు ఇచ్చేది లేదని చెప్పడంతో మనస్థాపానికి గురైన తన కొడుకు మనస్థాపం చెందిఆత్మహత్య చేసుకున్నాడని తెలిపారు. దస్తావేజులు పూర్తిగా స్వాధీనం చేసుకుని డబ్బులు ఇవ్వకపోవడంతోశనివారం మధ్యవర్తి పెదబాబు ఇంటికి వెళ్లి సోమ్ములు కోసం ప్రశ్నించగా డబ్బులు ఇచ్చేది లేదని చెప్పడంతో ఇంటికి వచ్చి మనస్థాపంతో ఆత్మహత్య చేసుకున్నట్లు తల్లి శేషారత్నం ఆరోపించారు. తనకు ఏవిషయాలు ఎప్పుడూ చెప్పలేదని నిన్న భూ లావాదేవీలు ఎవరు ఎంత ఎంత ఇవ్వాలి, పెదబాబు డబ్బులు ఇవ్వను అన్న విషయం చెప్పాడని పైగా బెదిరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశాడని శేషారత్నం ఆవేదన తో తెలిపారు. భూమి విక్రయం ప్రక్రియలో భాగంగా ఆస్తికి సంబంధించిన దస్తావేజులను తీసుకుని నగదు ముట్ట చెప్పే విషయంలో ఎదురు తిరిగి మోసం చేసి ఎగ్గొట్టడంతో తట్టుకోలేక మనస్థాపం చెంది భూ యజమాని డాక్టర్ కిరణ్ చౌదరి ఆత్మహత్యకు పాల్పడి విగతజీవిగా మారిన వైనం కలకలం రేపుతోంది. ఈ వ్యవహారంలో కాకినాడ రూరల్ ఎమ్మెల్యే సోదరుడు కళ్యాణ కృష్ణ పాత్ర కీలకంగా మారిందని మృతుని తల్లి ఆరోపిస్తున్నారు. గొల్లప్రోలు మండలం చెందుర్తి కాకినాడ రూరల్ నియోజకవర్గం పరిధిలోని కరప మండలం కురాడ గ్రామంలో ఉన్న భూమిని డాక్టర్ నున్న కిరణ్ చౌదరి అమ్మకానికి పెట్టగా సామర్లకోట మండలం అచ్చంపేట గ్రామానికి చెందిన పెద్దబాబు అనే వ్యక్తిని మధ్యవర్తిగా పెట్టి లావాదేవీలు సాగిస్తున్న తరుణంలో పెదబాబుని నమ్మి భూమికి సంబంధించిన దస్తావేజులు అప్పగించినట్లు మృతుని తల్లి తెలిపారు. తీరా దస్తావేజులు అప్పగించిన తరువాత డబ్బులు చెల్లించకుండా ఎదురు తిరగడం తో తమ కుమారుడు ఈ అఘాయిత్యానికి పాల్పడి తనను



దిక్కులేని దానిని చేశారని ఆవేదన వ్యక్తంచేశారు. ఇప్పటికే తమకు చెందిన భూ విక్రయాల్లో రూరల్ ఎమ్మెల్యే కన్నబాబు ప్రధాన అనుచరుడు, ఆయన వ్యక్తిగత సలహాదారుడు గాలిదేవర బాలాజీ కూరాడ భూమి విక్రయం కు సంబంధించి డబ్బులు ఇవ్వకుండా తమ బిడ్డను ఇబ్బందులకు గురి చేయడం జరిగిందని తెలిపారు. మొత్తం మీద కాకినాడ రూరల్ పరిధిలో జరుగుతున్న భూకబ్జాల పరంపరలో కన్నబాబు అనుహాయలు అకృత్యాలు వెలుగు చూస్తున్నాయని పలువురు ఆరోపిస్తున్నారు.

**వైసీపీ నేతల భూదాహం యువ వైద్యుడిని బలి తీసుకుంది.**

**-టిడిపి జాతీయ కార్యదర్శి నారా లోకేష్**

వైసీపీ మాజీ మంత్రి కురసాల కన్నబాబు తమ్ముడు కళ్యాణ్ భూదందాలు, దౌర్జన్యాలు భరించలేక కాకినాడకి చెందిన యువ వైద్యుడు నున్న శ్రీ కిరణ్ ఆత్మహత్యకి పాల్పడటం బాధాకరణని తెలుగు దేశం పార్టీ జాతీయ కార్యదర్శి నారా లోకేష్ అన్నారు. శ్రీకిరణ్‌కి చెందిన ఐదు ఎకరాలు కొనుగోలు చేసి డబ్బులు ఇవ్వకుండా, ఒరిజినల్ డాక్యుమెంట్లు తనవద్దే ఉంచుకున్న వైసీపీ నేత కన్నబాబు తమ్ముడు కళ్యాణ్ వేధిస్తుండడం వల్లే యువడాక్టర్ బలవన్మరణానికి పాల్పడ్డాడు. ఇది ముమ్మాటికీ వైసీపీ భూబకాసురులు చేసిన హత్య. శ్రీకిరణ్ మృతికి కారకులైన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి. ప్రాణాలు తీసుకోవడం ఈ సమస్యకి పరిష్కారం కాదు. బాధితులంతా ఏకమై రాష్ట్ర వ్యాప్తంగా వైసీపీ దందాలు, కబ్జాలని ఎదిరించాలి. అప్పుడే ఈ వైసీపీ సైకోలు తోకముడుస్తారని లోకేష్ పిలుపు నిచ్చారు.

# మండపేటలో ఘనంగా రాజ్యాంగ దినోత్సవం..

## మహెూన్నతుడుకి ఘన నివాళి అర్పించిన ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త**

రాజ్యాంగం అనే గొప్ప గ్రంథాన్ని మనందరికీ ప్రసాదించిన డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ దేశానికి దిక్సూచి అని ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు కొనియాడారు. రాజ్యాంగ దినోత్సవంను పురస్కరించుకుని ఆదివారం మండపేటలో కౌన్సిలర్లు కొవ్వాడ బేబీ అప్పన్నబాబు, మందపల్లి రవికుమార్ ల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు, మున్సిపల్ చైర్ పర్సన్ పతివాడ దుర్గారాణి, వైఎస్సార్సీపీ రాష్ట్ర నేత రెడ్డి రాజబాబు ఆయా కార్యక్రమాల్లో ముఖ్య అతిధులుగా పాల్గొని మహనీయునికి ఘన నివాళులు అర్పించారు. తొలుత 11వ వార్డు న్యూ కాలనీ ప్రకాశం మున్సిపల్ స్కూల్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి మహెూన్నతుడి సేవలను స్మరించుకున్నారు. అనంతరం 10వ వార్డు హరిజన పేటలో ఉన్న బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహంకు జడ్పీటీసీ కుడిపూడి భవాని రాంబాబు, ఏడిద సర్పంచ్ బూరిగ ఆశీర్వాదం, వైఎస్సార్సీపీ నాయకులు గారపాటి అశోక్, పాలంకి కమల స్థానిక ఎస్సీ నాయకులతో కలిసి పూల మాలలతో ఘనమైన నివాళి అర్పించారు. 8వ వార్డు ఎస్సీ పేటలో మున్సిపల్ చైర్ పర్సన్ పతివాడ దుర్గారాణి కౌన్సిలర్లు కొవ్వాడ బేబి, పోతంశెట్టి వరప్రసాద్, చిట్టూరి సతీష్, మెండు బాపిరాజు, గ్రంథి శ్రీనివాస్, పిల్లి శ్రీనివాస్ స్థానిక నాయకులతో కలిసి అంబేద్కర్, బాబూ జగజ్జీవన్ రామ్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ తోట మాట్లాడుతూ నేడు అంబేద్కర్ రాసిన రాజ్యాంగానికి చట్ట ప్రకారం ఆమోదం తెలిపిన శుభదినమన్నారు. ఆయన రచించిన రాజ్యాంగం ద్వారా అందరికీ సంక్షేమ ఫలాలు అందుతున్నాయన్నారు. ప్రపంచంలో ఏ దేశంలో లేని స్వేచ్ఛ స్వాతంత్ర్యం సమానత్వం సౌభ్రాతృత్వం అనే అంశాలను రాజ్యాంగంలో పొందుపరిచిన గొప్ప వ్యక్తి అంబేద్కర్ అని కొనియాడారు. పేదలు, రైతులు, దళితులు, బడుగు బలహీన వర్గాల ప్రజల శ్రేయస్సుకు బలమైన రాజ్యాంగాన్ని అందించిన మహనీయుడు అంబేద్కర్ అన్నారు. అటువంటి మహానుభావుడు సేవలను ఇలాంటి కార్యక్రమాల ద్వారా యువతకు తెలియజేయాల్సిన అవసరం ఎంతైనా



ఉందన్నారు. భవిష్యత్ తరాలకు ఆయన స్ఫూర్తి ప్రదాత అన్నారు. నేటి సమాజంలో తలెత్తుకుని రొమ్ము విరిచి, గళమెత్తి మాట్లాడగలుగు తున్నామంటే ఆయన రాసిన రాజ్యాంగ ఫలాలలే కారణమని పేర్కొన్నారు. ప్రతీ ఒక్కరూ అటువంటి మహానుభావుని బాటలో పయనించి నవ సమాజ స్థాపనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం మిఠాయిలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కోనాల చంద్రబోస్, సన్నాల ధనరాజు, కోనాల చంద్రబోస్, గుమ్మడి అనిల్ కుమార్, పొలమాల సత్తిబాబు, పోలిమాటి ఆనందబాబు, మందపల్లి సుధాకర్, కొత్తేలి నాగేశ్వరరావు, మందపల్లి వేణు, మందపల్లి ముసలయ్య, మచ్చా రామకృష్ణ, పలివెల జోహారిక, కొల్లి సత్యనారాయణ, వైస్ ఎంపీపీ పసుమర్తి నాగబాబు, సొసైటీ ప్రెసిడెంట్ పెంకే గంగాధర్, టౌన్ రూరల్ కన్వీనర్లు ముమ్మిడివరపు బాపిరాజు, పిల్లా వీరబాబు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పలివెల సుధాకర్, యారమాటి వెంకన్న బాబు, ఎస్సీ నాయకులు పాల్గొన్నారు.

# ఏడు అడుగుల అల్లూరి కాంస్యం విగ్రహం ప్రతిష్ట

**రాజవొమ్మంగి, నవంబ%తీబ% 26, ప్రభాతవార్త**



అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవమ్మంగి స్థానిక అల్లూరి సీతారామరాజు జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఏడు అడుగుల అల్లూరి సీతారామరాజు కాంస్యం విగ్రహ ప్రతిష్ట ఆదివారం ఘనంగా జరిగింది. హైదరాబాద్ వాస్తవ్యులు, పాఠశాల పూర్వ విద్యార్ధి అయిన ముదునూరి సూర్యనారాయణ రాజు ఈ విగ్రహాన్ని రూ.8 లక్షలు వెచ్చించి తయారు చేయించారు. పాఠశాలలో చదువుకున్న పూర్వ విద్యార్థులందరూ కలిసికట్టుగా డిసెంబరు 16, 17 తేదీల్లో నిర్వహిస్తున్న పాఠశాల స్వర్ణోత్సవ వేడుకలను పురస్కరించుకుని పూర్వ విద్యార్థులైన స్వర్ణోత్సవ అధ్యక్షులు దంతులూరి శివరామచంద్రరాజు, ఉపాధ్యక్షులు చీడిపల్లి అప్పారావు ఆధ్వర్యంలో కాంస్య విగ్రహాన్ని విగ్రహ దాత పూజలను చేసి విగ్రహాన్ని ఏర్పాటు చేయసం జరిగింది. ఈసందర్భంగా సూర్యనారాయణరాజు మాట్లాడుతూ స్వర్ణోత్సవాలు తేదీల్లో విగ్రహావిష్కరణ ఉంటుందని అన్నారు. స్వర్ణోత్సవ కార్యక్రమాలకు కృషి చేస్తున్న పెద్దలు, పూర్వ విద్యార్థులకు కృతజ్ఞతలు తెలిపారు. వేడుకలను విజయవంతం చేయాలని శివరామచంద్రరాజు, అప్పారావు కోరారు. ఈకార్యక్రమంలో పూర్వ విద్యార్థులు జీవన్ శ్రీనివాస్ కృష్ణవర్మ మాష్టారు, సూరిబాబు మాష్టారు, చింతలపూడి వీరబాబు, ముప్పన కేశవ్, లక్ష్మణ్, బి. వి. ఎస్. ఎన్.గుప్త, పాపాని బద్రి, చిన్నారావు, సింగిరెడ్ల నాగు, పల్లా శివశంకర్, బషీరా బేబీ, నీలవేణి, సత్తార్, గఫూర్ పట్నాల ప్రసాద్, భాస్కర్, కృష్ణ పాల్గొన్నారు

# అంకసాని చెరువును సంరక్షించాలి..
## ఎమ్మెల్సీ తోటకు విన్నపం..

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త**

మండపేట పట్టణంలో ఎన్నో ఏళ్లుగా పేరొందిన అంకసాని చెరువును సంరక్షించి ఆ చెరువుకు పూర్వ వైభవం తీసుకురావాలని మున్సిపల్ కౌన్సిలర్ మలసాని సీతామహాలక్ష్మి, వైఎస్సార్సీపీ సీనియర్ నాయకుడు సిరంగు శ్రీనివాస్, స్థానిక పెద్ద సలాది అన్నవరంలు ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులుకు విన్నవించారు. ఆదివారం శెట్టిబలిజ పేటలోని రామాలయం వద్ద మున్సిపల్ వైస్ చైర్మన్ పిల్లి గణేశ్వరరావు, వైయస్సార్సీపీ నాయకులు కుక్కల రామారావు, యాండ్ర బుజ్జిలతో కలిసి వారు విలేకరులతో మాట్లాడారు. ఈ సందర్భంగా సిరంగు శ్రీనివాస్, సలాది అన్నవరంలు మాట్లాడుతూ పాటిమీద ఉన్న అంకసాని చెరువుకు ఎంతో పేరు ఉందన్నారు. చిన్నతనంలో ఈ చెరువు జలకళతో నిండు కుండను తలపించేదన్నారు. మారేడుబాక, కొండపల్లి వారి వీధి, న్యూ కాలనీ, పాటిమీద తదితర ప్రాంతాల రైతులకు ఇది ఎంతో ఉపయోగకరంగా ఉండేదన్నారు. పూర్వం అందరూ వ్యవసాయంపై ఆధారపడి జీవించే వారని ఆ తరుణంలో పెద్ద రైతులు, చిన్న సన్నకారు రైతులంతా పశు పోషణకు ప్రాధాన్యం ఇచ్చేవారన్నారు. వారంతా కూడా ఉదయం సాయంత్రం తమ పశువులను శుభ్రం చేయడానికి ఈ చెరువునే ఆశ్రయించే వారన్నారు. అయితే అందులో ఏటా నీరు నింపడానికి కూడా మార్గాలు ఉండేవన్నారు. ఇప్పుడా మార్గాలు మరుగున పడి పూర్తిగా మూత పడడం జరిగిందన్నారు. మొన్న జరిగిన తెప్పోత్సవంలో స్వయంగా ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు చెరువు దుస్థితిపై విచారం వ్యక్తం చేశారన్నారు. ఇంత ఘనంగా ఉత్సవాలు జరిగే అంకసాని చెరువును పట్టించుకోక పోవడమేమిటని ప్రశ్నించారన్నారు. చెరువంతా కలుషితమై పచ్చగా మారితే ఎందుకు పట్టించు కోలేదని అడిగారన్నారు. నీరు పోయే మార్గం, అదే క్రమంలో నీరు నింపే మార్గం చూసుకోవాలి కదా అని ప్రశ్నించారన్నారు. ఇదే విషయాన్ని ఉత్సవంలో పక్కనే ఉన్న ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావును అడిగితే తన చిన్నతనం నుంచి కూడా దీనికి మార్గం లేదని ఎమ్మెల్యే పేర్కొన్నట్టు తమతో చెప్పారన్నారు. ఆ మాటకు తమకు ఆశ్చర్యం కలిగిందని తన కంటే ఎమ్మెల్యే వేగుళ్ల వయసులో పెద్దవారని తన చిన్నప్పుడే చెరువుకు బోదు మార్గం ఉండేదని తెలియజేశారు. అయితే ఎమ్మెల్యే లేదని చెప్పడం వింటుంటే విడ్డూరంగా ఉందన్నారు. పట్టణానికి చెందిన మరువాడ గనిరాజు అనే పెద్ద రైతు చెరువులోకి నీరు ఎక్కడానికి, పాడైన నీటిని తిరిగి బయటకు వెళ్లడానికి బోదును తవ్వించి దాని సంరక్షణకు పాటు పడ్డారని పేర్కొన్నారు. చెరువు నింపడానికి పిల్ల కాలువ శివారున ఒకటో నెంబర్ డ్యాం ఉండేదని కాలువలు కట్టే సమయానికి ముందు డ్యాం గేట్లు మూసేసి చెరువు బోదెలోకి నీరు మళ్ళించడం ప్రతీ ఏటా జరిగేదన్నారు. అదే సమయంలో వేస్ట్ వాటర్ పోవడానికి కూడా మరో పక్క దారి ఉండేదని ఇంజన్లు ద్వారా ఇంజన్లు ద్వారా ఆ డ్రైన్ గుండా వడిలేవారని గుర్తు చేశారు. క్రమేపి ఈ రెండు మార్గాలు కూడా మూత పడి ఆక్రమణలు చోటు చేసుకున్నాయని వివరించారు. అంతేగాక చెరువు పక్కన ఉన్న రోడ్డు మధ్యలో మనిషి నడిచి వెళ్ళేంత పెద్ద పెద్ద తూరలు కూడా ఉంటాయని చెప్పారు. అవి ఇప్పటికీ రోడ్డు క్రింది భాగంలో ఉంటాయన్నారు. ఈ విషయాన్ని ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు గ్రహించి చెరువులోకి నీటి రాకపోకలకు తగిన చర్యలు తీసుకుని చెరువు అభివృద్ధికి కృషి చేయాలని కోరారు.



# ఎన్నాళ్లీ రెడ్డి కమ్మల రాజ్యం..

## తెలంగాణలో కళ్ల ముందు బీసీల కల నెరవేరే సమయం..
## అక్కడి ఎస్సీ ఎస్టీ బీసీలంతా బీజేపీకే ఓట్లు వెయ్యాలి..
## ఆంధ్రాలో కల నెరవేర్చుకోవాలి..ఆరోజునే అంబేడ్కర్ కన్న కలలు సాకారం..
## ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నేత దూలి జయరాజు ..

**మండపేట రూరల్ నవంబర్ 26, ప్రభతవార్త**

ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లో ఎంతకాలం చూసిన రెడ్డి, కమ్మ సామాజిక వర్గాలే రాజ్యమేలుతున్నారని అక్కడా ఇక్కడా కూడా బీసీ రాజ్యాధికారం చేపట్టాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నేత దూలి జయరాజు ఆకాంక్షించారు. మండపేటలో ఎస్సీ ఎస్టీ బీసీ ఐక్య వేదిక సమావేశం ఆదివారం జరిగింది. కామాక్షీ కళ్యాణ మండపంలో ఐక్యవేదిక ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో జయరాజు మాదిగ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. తొలుత రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు కోన సత్యనారాయణ, బీజేపీ కన్వీనర్ కేవీవీ సాయిరాం, బీసీ నాయకులతో కలిసి ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జయరాజు మాట్లాడుతూ ఎన్నాళ్ళీ కమ్మ, రెడ్డి పార్టీల రాజ్యమన్నారు. గత 65 ఏళ్ళుగా ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ ఉండగాను విడిగా ఉన్నప్పుడు కూడా అగ్రవర్ణాలే పాలిస్తున్నారని ధ్వజమెత్తారు. ఇంత కాలానికి ఏ పార్టీ చేయని విధంగా తెలంగాణలో బీజేపీ బీసీకి రాజ్యాధికారం కట్టబెట్టడానికి ముందుకు వచ్చిందన్నారు. ప్రపంచ దేశాలను సైతం శాసించే స్థాయికి ప్రధాని మోడీ మన దేశాన్ని ముందుకు నడిపించారన్నారు. అటువంటి గొప్ప నాయకుడు ప్రధాని మోడీ తెలంగాణ ప్రజల సాక్షిగా బీసీకి సీఎం పదవి ఇస్తామని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. అందుచేత తెలంగాణలో బీసీల చిరకాల స్వప్నం నెరవేరే సమయం కళ్ళ ముందు కనబడుతుందన్నారు. ఈ అవకాశాన్ని వినియోగించుకుని బీజేపీకే ఓట్లు వేసి గెలిపించాలని అక్కడి ఎస్సీ బీసీ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఏ పార్టీలో ఉన్నప్పటికీ తెలంగాణ పోలింగ్ రోజున బీజేపీ సూచించిన కమలం గుర్తు మీదే ఓటు ముద్ర బలంగా పడాలని ఆయన పిలుపునిచ్చారు. అదే సమయంలో ఆయన ఆంధ్రాలో కూడా బీసీ నినాదాన్ని అగ్రవర్ణ పార్టీలకు వినిపించాలన్నారు. ఎప్పుడో రెండేళ్లు దామోదరం సంజీవయ్య సీఎంగా చేశారని తరువాత బీసీ ముఖ్యమంత్రి అయిన దాఖలాలే లేవన్నారు. ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ వర్గాలను ఈ అగ్రవర్ణ పార్టీలు ఓట్లు వేసే యంత్రాలుగా వాడుకున్నారే తప్ప గుర్తింపు ఇవ్వలేదని విమర్శించారు. పల్లకీలు మోసే బోయవాని దుస్థితి నుంచి బయట పడాలంటే మనమంతా ఏకతాటి పైకి రావాలన్నారు. మన రాష్ట్రంలో కూడా తెలంగాణలో బీజేపీ పార్టీ మాదిరిగా బీసీలకు సీఎం పదవి ప్రకటించాలని రాజకీయ పార్టీలను కోరారు. అలా ఏ పార్టీ అయినా బీసీలకు రాజ్యాధికారం ప్రకటిస్తే ఆ పార్టీని తమ భుజ స్కందాలపై ఎత్తుకుని గెలిపించుకు తీరుతామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో ఐక్య వేదిక నాయకులు వీరమల్లు శ్రీనివాస్, మల్లువలస గణపతి, ఇళ్ళ సత్యనారాయణ, వినకోట రాధాకృష్ణ ప్రసాద్, ఒంపోలు పోలరాజు, తీగిరెడ్డి మహేష్, బవిరిశెట్టి సత్యనారాయణ, సేహెచ్ జానకిరాంబాబు, కింతాడ హేమ శ్రీనివాస్, కోటిపల్లి కృష్ణమాచార్యులు తదితరులు పాల్గొన్నారు.



# డబుల్ ఇంజిన్ సర్కారుతోనే అభివృద్ధి

## యుపి సిఎం యోగి ఆధిత్యనాథ్

**ఆమనగల్లు, నవంబరు 26, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధి సాధించాలంటే యుపీ తరహా డబుల్ ఇంజన్ సర్కారు రావల్సి ఉందని ఉత్తర్ ప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆధిత్యనాథ్ అన్నారు. కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం అనేక సాహసోపేత నిర్ణయాలు తీసుకుంటూ రాష్ట్రాల అభివృద్ధికి పాటుపడుతుందని, ప్రజలు కోరిన విధంగా తెలంగాణ అభివృద్ధి సాధించాలంటే బీజేపీ సర్కారు ప్రజలు తీసుకురావాలని ఆయన పిలుపునిచ్చారు. ఆమనగల్లు పట్టణంలోని అయ్యప్ప కొండ సమీపంలో బీజేపీ ఆధ్వర్యంలో జరిగిన విజయభేరి సభకు బీజేపీ సీనియర్ నాయకులు ఎంపీ లక్ష్మణ్, కల్వకుర్తి అసెంబ్లీ అభ్యర్థి తల్లోజు ఆచారితో కలిసి యోగీ ఆధిత్యనాథ్ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ప్రధానమంత్రి నరేంద్రమోడీ నాయకత్వంలో నవ భారత్ నిర్మాణం జరుగుతుందన్నారు. తొమ్మిదిన్నరేళ్ళ కాలంలో



ఆమనగల్లులో మాట్లాడుతున్న యుపి సిఎం యోగి ఆదిత్యనాథ్

భారతదేశం ప్రపంచ ఖ్యాతి సాధించిందని, అనేక రంగాలలో సంస్కరణలు తీసుకువచ్చిన ప్రధానమంత్రి నరేంద్రమోడీ దేశాభివృద్ధిలో ఎంతో పురోగతి సాధించారన్నారు, నీళ్ళు, నిధులు, నియామకాలు అనే నినాదంతో పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రాన్ని ముఖ్యమంత్రి కేసీఆర్ సర్కారు అవినీతి, అక్రమాలు, మాఫియా, భూకబ్జాలకు పాల్పడి ప్రజల సొత్తును దోచుకుందన్నారు.

యుపీలో దోపిడికి బుల్డోజర్ చర్యలతో సమాధానం దొరుకుతుందని చెప్పారు. నేరస్థుల గుండెల్లో బుల్డోజర్ ప్రకంపనలు సృష్టిస్తుందన్నారు. తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రాగానే నిరుద్యోగ సమస్యకు చెక్ పెట్టి ఉపాధి అవకాశాలను కల్పిస్తామన్నారు.

### రైతులు, పేదల సంక్షేమమే ధ్యేయం

**హైదరాబాద్ (పేట్ బషీరాబాద్):** అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తుండటంతో భారతీయ జనతా పార్టీ ప్రచారంలో దూకుడు పెంచింది. ఆ పార్టీకి చెందిన అగ్రనేతలతోపాటు జనాదరణ కలిగిన నేతలు తెలంగాణ రాష్ట్రానికి క్యూ కట్టారు. కాగా ఆదివారం ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ముఖ్యఅతిథిగా విచ్చేసి కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బిజెపి అభ్యర్థి కూన శ్రీశైలంగౌడ్‌కు మద్దతుగా రోడ్‌షోలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు, పేదల సంక్షమానికి పాటుపడతామన్నారు. బిజెపి రాకతోనే తెలంగాణలో బీసిలకు గుర్తింపు ఉంటుందన్నారు. దళితులకు రాజకీయంగా గౌరవప్రదమైన స్థానం దక్కుతుందన్నారు.

### రామరాజ్యం తీసుకొస్తాం

**మహబూబ్‌నగర్ బ్యూరో, ప్రభాతవార్త :** కాంగ్రెస్, బిఆర్ఎస్, ఎంఐఎం మూడు పార్టీలు ఒక్కటేనని, ఎవరికి వేసిన ముగ్గురికి వేసినట్లేనని ఉత్తర ప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ తెలిపారు. బిజెపి అభ్యర్థిని గెలిపిస్తే, రాష్ట్రంలో బిసి అభ్యర్థి సీఎం అవుతాడని వెల్లడించారు. మహ బూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో బిజెపి మహబూబ్‌నగర్ అభ్యర్థి మిథున్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన విజయ సంకల్ప సభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. టీఎస్పీఎస్సీ పేపర్ లీకేజీలతో టిఆర్ఎస్ ప్రభుత్వం యువత జీవితాలతో చెలగాట మాడుతుందన్నారు. పాలమూరులో భారతీయ జనతా పార్టీ విజయాన్ని ఎవ్వరూ ఆపలేరని, రాష్ట్రంలో రామ రాజ్యం తెస్తామని పేర్కొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న టిపిసిసి రాష్ట్ర ఉపాధ్యక్షుడు మల్లు రవి

# అరాచక పాలనకు అంతం తప్పదు

## కాంగ్రెస్ 80 నుండి 90 స్థానాల్లో గెలుపు ఖాయం

## టిపిసిసి రాష్ట్ర ఉపాధ్యక్షుడు మల్లు రవి

**తాండూరు, నవంబరు 26, ప్రభాతవార్త :** రాష్ట్రంలో అరాచక పాలనకు అంతం తప్పదని టిపిసిసి ఉపాధ్యక్షుడు, ఎన్నికల ప్రచార కమిటీ కన్వీనర్ మల్లు రవి అన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ కేవలం 15 సీట్లకే పరిమితం కాబోతుందని జోష్యం చెప్పారు. కాంగ్రెస్ పార్టీ 80 నుండి 90 స్థానాల్లో గెలుపు ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ప్రస్తుతం నాలుగు కోట్ల మంది ప్రజలకు.. బీఆర్ఎస్ పార్టీకి మధ్య జరుగుతున్న ఎన్నికలుగా ఆయన అభివర్ణించారు. ఆదివారం తాండూరులో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో అధర్మం పెచ్చు పెరిగి పోయిందని, ప్రభుత్వం అహంకారంతో అరాచక పాలన కొనసాగిస్తుందని విమర్శించారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం గత తొమ్మిదేళ్లలో రాష్ట్ర ప్రజలకు ఒరగబెట్టిందేమి లేదని అన్నారు. తెలంగాణ ప్రజలు బీఆర్ఎస్‌ను ఓడించేందకు కసితో సిద్దంగా ఉన్నారన్నారు. తాండూరులో విలువలకు.. అనైతికతకు మధ్య ఎన్నికల పోరు జరుగుతున్నాయని.. ప్రజలంతా కాంగ్రెస్‌వైపే ఉన్నారని అన్నారు. .

కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని, కాంగ్రెస్ హయాంలోనే నిరుపేదలకు ఇండ్లు, సంక్షేమ పథకాలు అందాయని గుర్తు చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే ఆరు గ్యారెంటీ పథకాలను కచ్చితంగా అమలు చేస్తామని స్పష్టం చేశారు. అనంతరం మనోహార్‌రెడ్డి మాట్లాడుతూ.. తాండూరు ప్రాంతంలో సుమారు 1600 కోట్లతో అభివృద్ధి చేశానంటూ చెప్పుకుంటున్న రోహిత్‌రెడ్డి ఏ గ్రామంలో ఏం అభివృద్ధి చేశావో బహిరంగంగా చెప్పాలని సవాల్ చేసినా.. చేసిన అభివృద్ధి గురించి చెప్పేందుకు మాటలు రావడం లేదని అన్నారు. సమావేశంలో టీపీసీసీ ఉపాధ్యక్షులు రమేష్ మహారాజ్, ప్రధాన కార్యదర్శి ధారాసింగ్ నాయకులు మురళీకృష్ణగౌడ్, జనార్ధన్‌రెడ్డి, ఉత్తంచంద్, బాల్‌రెడ్డి, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### అధికారంలోకి రాగానే

### 6 గ్యారెంటీలు అమలు

**కొడంగల్, ప్రభాతవార్త:** ఈసారి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఆరు గ్యారెంటీలు పక్కాగా అమలు చేయడం జరుగుతుందని పీసీసీ ఉపాధ్యక్షులు మల్లు రవి అన్నారు. ఆదివారం వికారాబాద్ జిల్లా కొడంగల్‌లోని పీసీసీ అద్యక్షులు రేవంత్‌రెడ్డి నివాసంలో మాజీ ఎమ్మెల్యే గురునాథ్‌రెడ్డితో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. బీఆర్ఎస్ పార్టీని ఓడించేందుకు తెలంగాణ 4 కోట్ల మంది ప్రజలు సిద్దంగా ఉన్నారని చెప్పారు. తెలంగాణాలో పోలీసు రాజ్యం నడుస్తుదని, కేసీఆర్ పాలన రాజుల పాలనను తలపిస్తున్నదని, బీఆర్ఎస్ పాలనలో ప్రజలు స్వేచ్ఛగా జీవించే అవకాశాలు లేదని, ఈ సారి ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ మునిగిపోయే నావ అంటూ ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై పీసీసీ అద్యక్షులు రేవంత్‌రెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీ చేసిన పోరాటాలను ప్రజలు గుర్తించారని చెప్పుకొచ్చారు. ప్రజా విశ్వాసాన్ని కోల్పోయిన బీఆర్ఎస్ పార్టీ మూడవ సారి ఎలాగైనా గెలువాలనే కుట్రలకు తెరలేపుతున్నారని విమర్శించారు.

# ముస్లింలకు బిఆర్ఎస్ ప్రభుత్వం అండ

## ● బిఆర్ఎస్‌తోనే నారాయణఖేడ్ అభివృద్ధి: హోంమంత్రి మహమూద్ అలీ

**నారాయణఖేడ్, నవంబరు 26, ప్రభాతవార్త:** గత 60 సంవత్సరాల కాంగ్రెస్ పాలనలో మైనార్టీల ఓట్లు వాడుకున్నారే తప్ప కాంగ్రెస్ నాయకులు మైనార్టీలకు ఏ మాత్రం వారి అభివృద్ధి కోసం పని చేయలేదని తెలంగాణ రాష్ట్ర హోంశాఖ మంత్రి మహమూద్ అలీ అన్నారు.

సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ పట్టణంలోని కింగ్ ప్యాలెస్ ఫంక్షన్ హాల్‌లో ఆదివారం నిర్వహించిన మైనార్టీ నాయకుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా హోంశాఖ మంత్రి మహమూద్ అలీ మాట్లాడుతూ రాష్ట్రంలో మన ముఖ్య మంత్రి కేసీఆర్ మైనార్టీల అబివృద్ధి కొరకు ఎంతో కృషి చేశారని అన్నారు. మన ముఖ్యమంతి కేసీఆర్ నారాయణఖేడ్ ప్రాంతాన్ని అన్ని రంగాల్లో ఎంతో అభివృద్ధి చేసి ప్రతి గ్రామానికి రోడ్లు, విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు, విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి విద్యను అందించారన్నారు.

మైనార్టీల కొరకు రాష్ట్రంలో ఎన్నో గురుకుల పాఠశాలలు ప్రారంభించి విద్యను అందిస్తున్న ఘనత మన ముఖ్యమంత్రి కేసీఆర్‌దే అన్నారు. దేశంలో ఎవరు చేయని పనులను మన ముఖ్యమంత్రి కేసీఆర్ చేస్తున్నారని మైనార్టీలకు రూ.12000 కోట్లను బడ్జెట్‌ను కేటాయించారని అన్నారు.

ముస్లింలకు షాది ముభారక్‌ల కోసం రూ.2300 కోట్లను ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. రాష్ట్రంలో ఒక్క విద్యార్థికి సంవత్సరానికి రూ.1.25 లక్షలు ఖర్చు చేస్తుందన్నారు.

రాష్ట్ర వ్యాప్తంగా 203 మైనార్టీ గురుకుల పాఠశాలలు కొనసాగుతున్నా యన్నారు. రాష్ట్రంలో వక్ఫ్‌బోర్డుల పరిరక్షణకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. నారాయణఖేడ్‌లో ఎమ్మెల్యే ఎం.భూపాల్‌రెడ్డి గెలిచిన తర్వాత 60 సంవత్సరాల్లో కాంగ్రెస్ నాయకులు చేయని అభివృద్ధి ఏడు సంవత్సరాల్లోనే బిఆర్ఎస్ ప్రభుత్వం నారాయణఖేడ్ ప్రాంతాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశామన్నారు. ఈనెల 30న జరిగే ఎన్నికల్లో నారాయణఖేడ్ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఎం.భూపాల్‌రెడ్డికి భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన పిలుపునిచ్చారు.



నారాయణఖేడ్ సమావేశంలో మాట్లాడుతున్న హోంమంత్రి మహమూద్ అలీ

# దేవుని రాజకీయం చేస్తున్న బిజెపి

## కల్వకుంట్ల కుటుంబంపై ప్రజలకు విసుగొచ్చింది..

## హైదరాబాద్ అభివృద్ధి అంతా వైఎస్ హయాంలోనిదే

## పేపర్ లీక్‌లతో నిరుద్యోగులకు తీవ్రఅన్యాయం

## ఎఐసిసి ప్రధానకార్యదర్శి దిగ్విజయ్‌సింగ్



ఆదివారం గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడుతున్న ఎంపి మాజీ సిఎం దిగ్విజయ్‌సింగ్

**హైదరాబాద్, నవంబరు 26, ప్రభాతవార్త:** రాముడు అందరి వాడు రాజకీయాలు ఆయనకు ఏమీలేవు... కానీ బిజెపి మాత్రం ధర్మంపేరుతో దేవుడిని రాజకీయాలకు వాడుకొంటున్నది విభజన రాజకీయాలకు వ్యతిరేకం అని ఏఐసిసి ప్రధాన కార్యదర్శి మధ్యప్రదేశ్ మాజీ సిఎం దిగ్విజయ్ సింగ్ అన్నారు. ఆదివారం గాంధీభవన్‌లో విలేఖరుతో ఆయన మాట్లాడుతూ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విజన్ తోనే హైదరాబాద్ అభివృద్ధి చెందిందని అన్నారు. ఔటర్ రింగ్ రోడ్ ఆయన హయాంలోనే వచ్చిందని దిగ్విజయ్ సింగ్ గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రంలో అవినీతి బాగా పెరిగింది కల్వకుంట్ల కుటుంబం అహంకారం అవినీతిపై ప్రజలకు విసుగెత్తినది అందుకే ప్రజలు మార్పు కోరుకుంటున్నారని ఏఐసిసి ప్రధానకార్యదర్శి మధ్యప్రదేశ్ మాజీ సిఎం దిగ్విజయ్‌సింగ్ అన్నారు. హైదరాబాద్ బెంగుళూర్‌తో పోటీ పడుతుందంటే దానికి కారణం వైఎస్ విజన్ ఆయన నిర్ణయాలే హైదరాబాద్‌ను గ్లోబల్ సిటిగా అభివృద్ధి చేసేందుకు దోహదం చేసిందని అన్నారు. మూడులక్షల కోట్లకు పైగా పెట్టుబడి ఐటి సెక్టార్ నుంచి వస్తున్నాయి. తెలంగాణ ప్రజల బాగుకోసం సోనియాగాంధీ రాష్ట్రాన్ని ఏర్పాటు చేశారు. తెలంగాణలో ఇంకా విభజన హామీల్లో భాగంగా ఇచ్చిన ప్రాజెక్టులను అమలు చేయాల్సిన అవసరం ఉంది. తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే వాటిని ఫుల్‌ఫిల్ చేస్తాం అని ఆయన అన్నారు. అన్ని వర్గాల బాగుకోసమే సోనియాగాంధీ ఆరు గ్యారెంటీలు ప్రకటించారు. కౌలు రైతుకు న్యాయం జరగడంలేదు. రైతుభరోసాను వారికి అందజేస్తాం వరికి బోనస్ ఇస్తాం అని ఆయన చెప్పారు. రాష్ట్రంలో అవినీతి బాగా పెరిగింది. మధ్యప్రదేశ్‌లో మేం అధికారంలో ఉన్నప్పుడు హామిలను అమలుచేశాం రాజస్థాన్ ఛత్తీస్‌గడ్, కర్ణాటకలో ఇచ్చిన గ్యారెంటీలను అమలు చేశామని ఆయన అన్నారు బిజెపి ప్రజాస్వామ్య రాజ్యాంగాన్ని బిజెపి బలహీనపరుస్తున్నదని, రాష్ట్రంలోను అలాంటి పరిస్థితి ఉన్నదని దిగ్విజయ్‌సింగ్ అన్నారు.



ఎన్నికల ప్రశ్నపత్రం విడుదల చేస్తున్న ఎన్ఎస్‌యుఐ నేషనల్ ఇన్‌చార్జి కన్హయ్య కుమార్

# కార్పొరేట్ సంస్థల రుణాల మాఫీ

# అవుతున్నప్పుడు రైతులకెందుకు మాఫీ చేయరు?

## ప్రశ్నపత్రం విడుదల చేసిన ఎఐసిసి జాతీయ నేత కన్హయ్యకుమార్

**హైదరాబాద్, నవంబరు 26, ప్రభాతవార్త:** తెలంగాణలో కార్పొరేట్ సంస్థలకు రుణమాఫి అవుతున్నప్పుడు రైతులకు రుణమాఫి ఎందుకు కాదు ? అని ఏఐసిసి జాతీయ నాయకులు ఎన్ఎస్‌యుఐ నేషనల్ ఇన్‌చార్జి కన్హయ్య కుమార్ ప్రశ్నించారు. గాంధీభవన్‌లో విలేఖరులతో మాట్లాడుతూ నేను ఎన్నికల ప్రశ్న పత్రం విడుదల చేస్తున్నా డిసెంబర్ 3న ఫలితాలనాడే రిజల్ట్ వస్తదని అని ఆయన పేర్కొన్నారు. కన్నయ్య విడుదల చేసిన ప్రశ్నాపత్రంలో తొలి ప్రశ్న ప్రవళికది ఆత్మహత్య కాదు, ఈ వ్యవస్థలో సర్కార్ చేసిన హత్య కాదా? అని ప్రశ్నను సంధించారు. తెలంగాణ ఉద్యమంలో విద్యార్థులది కీలక పోరాటం నీళ్ళు నిధులు నియామకాలు అనే నినాదంతో తెలంగాణ పోరాటాన్ని చేశారు కానీ నిరుద్యోగుల మ్యూజియంలో అమరవీరుల పేర్లే మిగలలేదా అని ప్రశ్నించారు. పదేళ్ళలో ఉద్యోగ కల్పన సక్రమంగా జరగలేదు అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. హైదరాబాద్ ఐటి హబ్ అని అంటున్నారు మరి ఐటిలో లక్షల ఉద్యోగాలు ఎక్కడ ఇచ్చారో చెప్పగలరా? మీ పాలనలో ఒక్కొక్కరిపై లక్షలకు పైగా రూపాయల అప్పును మోపినారు. మేనిఫెస్టోలో పెట్టినట్లు ఫిబ్రవరిలో జాబ్ క్యాలెండర్ రిలీజ్ చేస్తాం ఏడాదిలో లక్షజాబ్ భర్తీ చేస్తాం అనిఆయన తెలిపారు. కెజి టు పిజి వ్యాపారం చేశారు మాకు సర్కార్ విద్యకావాలి మాకు ఉద్యోగం కావాలి పేపర్ లీకులతో జీవితాలతో ఆడుకున్నారని కన్నయ్య ఆరోపించారు. యూత్‌కు కాంగ్రెస్‌పై నమ్మకం పెరిగింది. ప్రవళిక చనిపోతే ఆందోళన చేసిన యువతను జైలులో పెట్టారు. తెలంగాణ ఉద్యమం ఉస్మానియా యూనివర్సిటీ కేంద్రంగా జరిగింది కానీ విద్యార్థులను సర్కార్ పట్టించుకోవడం మానేసింది. హామిలు నెరవేర్చని వాళ్ళు పేర్లు మార్చుకుంటారు బిఆర్ఎస్ పేరును అలాగే మార్చినారు అని ఆయన అన్నారు.

# కెసిఆర్ పాలనకు చరమగీతంతోనే ఆత్మగౌరవం

## స్థానిక ప్రజాప్రతినిధులకు టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి బహిరంగ లేఖ

**హైదరాబాద్, నవంబరు 26, ప్రభాతవార్త:** తెలంగాణ శాసనసభకు జరిగే ఎన్నికలలో బిఆర్ఎస్ కెసిఆర్ పాలనకు చరమగీతం పాడి ఆత్మగౌరవం కాపాడుకునేందుకు ఒక మంచి అవకాశం లభించిందని టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. తెలంగాణ స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులకు టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి బహిరంగ లేఖ పదేళ్ళుగా తెలంగాణ పాలకుడు చంద్రశేఖర్‌రావు పాలనలో స్థానిక ప్రజాప్రతినిధుల దుస్థితిని గుర్తుచేస్తూ పార్టీలకు, జెండాలకు ఎజెండాలకు సంబంధంలేకుండా ఒక్కతాటిపైకి రావాలని ఆయన కోరారు. జెడ్పీటిసిగా రాజకీయ ప్రస్థానం ప్రారంభించిన నాకు స్థానిక సంస్థల ప్రజాప్రతినిధుల కష్టాలు తెలుసని ఆయన వివరించారు. స్థానికసంస్థల విధులు బాధ్యతలు నాకు తెలుసని ఏ ప్రభుత్వం పాలనకైనా మీరు పునాదులని ఆయన వివరించారు. పదేళ్ళుగా మీరు బిఆర్ఎస్ పాలనలో అనేక అవమానాలు గురైనారని మిమ్మల్ని పురుగులకంటే హీనంగా చూశారని ఓదార్పుతో లేఖను రాశారు.

నిర్ణయాధికారంలేక నిధులు రాక మీరు పడిన వేదన అంతా ఇంతాకాదు. భార్య మెడలో పుస్తెలతాడు అమ్మి అభివృద్ధి కోసం ఖర్చుచేసిన ప్రజాప్రతినిధులు ఎంతో మంది ఉన్నారని ఆయన ఎత్తిచూపారు. ఊరి కోసం అప్పులు చేసి ప్రభుత్వం నిధులు రాకపోవడతో వడ్డీలు కట్టలేక ఆత్మహత్యలు చేసుకున్న స్థానిక ప్రజాప్రతినిధుల కూడా వున్నారని కుటుంబ పెద్ద కోల్పోయి న కుటుంబాల ఆత్మఘోషను ఆయన వివరించారు. కొంత మంది ఉపాధి కూలీలుగా వాచ్‌మెన్‌లుగా మారినారని బిఆర్ఎస్ పాలనలో ఇలాంటి దుర్ఘటనలు ఎన్నో జరిగాయని ఆయన పేర్కొన్నారు. ఈనేపథ్యంలో నవంబర్ 30న ఎన్నికలు జరగబోతున్నాయి మీ ఆత్మగౌరవం కాపాడుకునేందుకు స్థానికసంస్థలకు పూర్వవైభవం తెచ్చుకునేందుకు కాంగ్రెస్‌ను గెలించాలని ఆయన కోరారు. కాంగ్రెస్ రేపటి నాడు మీ కష్టాలు తీర్చే బాధ్యత తీసుకుంటది

ఈ ఎన్నికలలో మీవంతు కృషి చేయాలని కాంగ్రెస్ కూడా మీరు పల్లె రుణం తీర్చుకోవడానికి మీకు విధులు నిధులు రాజ్యాంగబద్దంగా సంక్రమించినవి దఖలు చేస్తామని ఆయన తెలిపారు. వార్డుసభ్యులు, సర్పంచ్‌లు ఎంపిటిసిలు, జడ్పీటిసిలు, కౌన్సిలర్లు, కార్పొరేటర్లుమేయర్లు అందరు బిఆర్ఎస్ నిరంకుశపాలనను పాతరేసేందుకు ఏకంకావాలని పిలుపు నిచ్చారు.

# జనవరిలో గల్ఫ్ పాలసీ: మంత్రి కెటిఆర్

**హైదరాబాద్, నవంబరు 26, ప్రభాతవార్త:** రాష్ట్రంలో అన్ని వర్గాల సంక్షేమం కోసం పలు కార్యక్రమాలను ప్రకటించిన భారత రాష్ట్ర సమితి మరో కీలకమైన అంశంపై ప్రకటన చేసింది. తెలంగా నుంచి ఉపాధి కోసం గల్ఫ్ దేశాలకు వెళ్లిన వారి కోసం ప్రత్యేకంగా గల్ఫ్ పాలసీని తీసుకుని వస్తామని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ సిరిసిల్ల రోడ్ షోలో ప్రకటించారు. అధికారంలోకి రాగానే జనవరిలో గల్ఫ్‌పాలసీని అమలులోకి తీసుకుని వస్తామన్నారు. ప్రధానంగా గల్ఫ్‌లో ఉపాధి కోసం వెళ్లిన వారికి సైతం గల్ఫ్ భీమా కార్యక్రమాన్ని అమలు చేస్తామన్నారు. రాష్ట్రంలో అమలవుతున్న రైతు భీమా మాదిరే రానున్న ప్రభుత్వంలో గల్ఫ్ ప్రవాసీలకు కూడా భీమా అందిస్తామన్నారు. ఈ గల్ఫ్ భీమా పథకం కింద ఐదులక్షల భీమా కవరేజ్ అందుతుందన్నారు. దీంతో పాటు గల్ఫ్ పాలసీలో భాగంగా ఇతర సంక్షేమ కార్యక్ర మాలను కూడా కలిపి సమగ్రమైన పాలసీని అమలులోకి తీసుకునివస్తామని మంత్రి కెటిఆర్ ప్రకటించారు.

# కాంగ్రెస్‌కు ఓట్లేయాలని ప్రభుత్వ పెన్షన్‌దారుల తీర్మానం

**హైదరాబాద్ (సికిందరాబాద్), నవంబరు 26 ప్రభాతవార్త:** ఈనెల 30 జరుగనున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేసి కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించుకోవాలని తెలంగాణ పెన్షనర్ల జేఏసీ నిర్ణయించినట్లు తెలంగాణ ప్రభుత్వ పెన్షనర్స్ జాయింట్ ఆక్షన్ కమిటీ చైర్మన్ కె. లక్ష్మయ్య ఓ ప్రకటనలో తెలిపారు. ఈనెల 30 జరిగే ఎన్నికలు ఎంతో ప్రాముఖ్యత కలిగినవని, రాష్ట్ర భవిషత్తును నిర్ణయించేవాని తెలిపారు. తొమ్మిదిన్నర సంవత్సరాలుగా పెన్షనర్‌లు ఎంతో నిరుత్సాహంగా, నిరాశతో గడిపామని పేర్కొన్నారు. పెన్షన్‌లు సకాలంలో చెల్లించకపోవ డంతో పాటు మా సమస్యలను పట్టించుకోలేనది తెలంగాణ ప్రభుత్వంపై విమర్శలు చేశారు. గత పీఆర్‌సీ సిపార్సు చేసిన విధంగా తాము ఒక శాతం బేసిక్ పెన్షన్ మొత్తాన్ని ఇవ్వడానికి సిద్ధంగా ఉండి, నగదు రహిత చికిత్సా సౌకర్యం కల్పించమని ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా ప్రభుత్వం పట్టించుకోలేదని. అనేకసార్లు అభ్యర్థించినా ముఖ్యమంత్రి కేసీఆర్ తొమ్మిదిన్నర సంవత్సరాలో కనీసం రెండు నిమిషాల సమయాన్ని కూడా ఇవ్వలేదన్నారు. మా సమస్యల పరిష్కారం కోసం ఎన్నికల ప్రణాళికలో చేర్చాలని రాజకీయ పార్టీలను కోరామన్నారు. కేవలం కాంగ్రెస్ పార్టీ మాత్రం స్పదించి ముందుకు వచ్చిందన్నారు. జేఏసీ సభ్యులతో కాంగ్రెస్ మెనిఫెస్టో కమిటీ చైర్మన్ శ్రీధర్‌బాబు సమావేశమై వారి ఎన్నకల ప్రణాళికలో చేర్చారన్నారు. కాబట్టి పెన్షనర్లు వారి కుటుంబ సభ్యులతో పాటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు ఓట్లువేసి గెలిపించాలని తీర్మాణం చేసినట్లు పేర్కొన్నారు. ఈ కార్యాక్రమంలో కోర్ కమిటీ సభ్యులు సుధాకర్‌రావు, పాలకుర్తి కృష్ణమూర్తి, రాజేంద్రబాబు, భరత్‌రెడ్డి, కోచైర్మన్‌లు జ్ఞానేశ్వర్, కృష్ణప్రసాద్, నర్సింగ్ రావు, ఎంఎ బారి, ఎంఎ కరీం, శాంతప్ప, మహదేవ్, నాగేశ్వర్‌రావు, యాదగిరి, తులసి సత్యనారాయణ, వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో గెలిచే స్థానాలపై బిజెపి ప్రత్యేక దృష్టి

## ప్రధానితోపాటు కేంద్ర మంత్రులు, జాతీయ నాయకుల రోడ్‌షోలు, బహిరంగ సభలు

**హైదరాబాద్, నవంబరు 26, ప్రభాతవార్త:** తెలంగాణ శాసనసభ ఎన్నికలలో గెలిచి తీరాలని, అధికారం చేపడతామని బిజెపి నేతలు అంటున్నారు. అందులో ఈ ఎన్నికల్లో సత్తా చాటేందుకు బిజెపి అగ్రనాయకత్వం తీవ్రస్థాయిలో కసరత్తు చేస్తుంది. అందులో భాగంగానే రాష్ట్ర నేతలతో పాటు కేంద్రమంత్రులు, ఇతర రాష్ట్రాల ముఖ్యమంత్రులు, కేంద్రమంత్రులు పాల్గొంటున్నారు. దీనికి తోడు ప్రధానమంత్రి కూడా ప్రత్యేకంగా రాష్ట్రంలో పర్యటనలు చేస్తున్నారు. ప్రచార ముగింపుకు సమయం చాలా తక్కువగా ఉండడంతో బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలను లక్ష్యంగా చేసుకుని విమర్శలు గుప్పిస్తున్నారు. గడిచిన కొద్ది రోజులుగా ప్రధానమంత్రి నరేంద్రమోడి తెలంగాణాపై దృష్టిసారించారు. అందులో భాగంగానే ఇప్పటికే పలుసార్లు రాష్ట్రంలో పర్యటనలు చేశారు. అంతేకాకుండా బహిరంగ సభలలో కూడా పాల్గొన్నారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న బిఆర్ఎస్‌పై, కాంగ్రెస్‌లపై విమర్శలు గుప్పిస్తున్నారు. అంతే కాకుండా తాము అధికారంలోకి వస్తే బిసి సిఎం అంటూ ప్రచారాన్ని ఉధృతంగా చేస్తున్నా రు. ప్రధానంగా రిజర్వేషన్లు, ఎస్సీ వర్గీకరణ తదితర అంశాలను ప్రధానంగా ప్రచారం చేస్తున్నారు.

తాము అధికారంలోకి వచ్చిన తరువాత ముస్లిం రిజర్వేషన్లను ఎత్తివేస్తామని ప్రకటించడంతో పాటు ఉచితంగా రామదర్శనం చేపిస్తామన్నారు. బిసి ముఖ్యమంత్రి, ఎస్సీ వర్గీకరణకు చట్టబద్దత కల్పిస్తామంటూ ప్రచారం చేస్తున్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోడితో పాటు కేంద్ర మంత్రులు అందరూ రాష్ట్రంలో పర్యటనలు చేస్తూనే ఉన్నారు. పటాన్‌చెరువులో ఉన్న బిజెపి అభ్యర్థి నందీశ్వర్ గౌడ్ కోసం కేంద్ర హోంమంత్రి అమిత్ షా పర్యటించగా, ఇక ముషీరాబాద్‌లో ఉన్న పూసరాజు కోసం బిజెపి జాతీయ అధ్యక్షులు జెపి నడ్డా ప్రచారం నిర్వహించారు. రోడ్ షో కార్యక్రమంలో పాల్గొన్నారు. చిలకలగూడ నుంచి సీతాఫల్ మండి మీదుగా ప్రచారాన్ని కొనసాగించారు. కుత్బుల్లాపూర్ అభ్యర్థి కూన శ్రీశైలంగౌడ్‌కు మద్దతుగా జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ నిజాంపేటలో రోడ్ షో నిర్వహించారు. నిజామాబాద్‌లో ధన్‌పాల్ సూర్యనారాయణకు మద్దతుగా ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగా పాల్గొన్నారు.

రాష్ట్రంలో గెలిచే అవకాశాలు ఉన్న స్థానాలపై బిజెపి జాతీయ నాయకత్వం పూర్తిస్థాయిలో దృష్టిసారించింది. అందులో భాగంగానే ఒక్కోక్క నేతలు రెండు మూడు బహిరంగ సభలతో పాటు రోడ్ షోలు నిర్వహించి ఓటర్లను ఆకట్టుకునేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. బిజెపి అగ్ర నాయకత్వం దాదాపుగా తెలంగాణాలో ప్రచారం నిర్వహిస్తున్నారు. నువ్వా నేనా అన్నట్లుగానే ప్రచారం సాగుతుంది. అంతేకాకుండా ప్రధానమంత్రి నరేంద్రమోడి సైతం మూడు రోజుల షెడ్యూల్, కేంద్ర హోంమంత్రి అమిత్ షా కూడా మూడు షెడ్యూల్‌లు తెలంగాణాలోనే కేటాయించారు. కెసిఆర్ ప్రభుత్వం అవినీతిలో కూరుకుపోయిందని, స్కీముల పేరుతో కెసిఆర్ స్కాములకు పాల్పడ్డారంటూ, అవినీతి ప్రభుత్వం అంటూ ప్రచారం చేస్తున్నారు. తెలంగాణలో వచ్చేది బిజెపి ప్రభుత్వం అని, బిసి ముఖ్యమంత్రి అంటూ ప్రచారం నిర్వహిస్తూ తీవ్రస్థాయిలో కసరత్తు చేస్తున్నారు.

# విశేష ఫలితాలనిచ్చే కార్తీక పూర్ణిమ



2023 హిందూ మత విశ్వాసాల ప్రకారం, కార్తీక పూర్ణిమ ఎంతో విశిష్టత ఉంది.

ఈ పవిత్రమైన రోజున శ్రీ మహావిష్ణువు మత్స్యావతారంలో నీటిలో నివసిస్తాడని చాలా మంది నమ్ముతారు. అందుకే ఈ పర్వదినాన గంగా నదిలో లేదా ఇతర ప్రవహించే నదిలో స్నానం చేస్తారు. మరోవైపు ఇదే త్రిపుర పూర్ణిమ అని కూడా అంటారు. ఇదే రోజునే శివు త్రిపురాసురుడు అనే రాక్షసుడిని సంహరించాడని పురాణాల్లో పేర్కొనబడింది. ఇదే సమయంలో లక్ష్మీదేవిని పూజించడం వల్ల సిరి సంపదలు పెరుగుతాయని చాలా మంది నమ్ముతారు. కార్తీక పౌర్ణమి రోజున దీపారాధన చేయడం వల్ల ఎన్నో శుభ ఫలతాలొస్తాయని, యాగం చేసిన ఫలితం లభిస్తుందని చాలా మంది విశ్వాసం.

కార్తీక పౌర్ణమి వేళ జాబిల్లి నిండుగా కనిపించడ వల్ల మనసుకు ఎంతో హాయిగా అనిపిస్తుంది. పురాణాల ప్రకారం చంద్రుడు తమో గుణాన్ని హరిస్తాడు. అందుకే తనను పరమేశ్వరుడు తన తలపై ధరించాడు. పౌర్ణమి రోజున వచ్చే వెన్నెల ఎంతో ఆరోగ్యకరమైనది. ముఖ్యంగా కార్తీక పూర్ణిమ నాడు వెన్నెల్లో పరమాన్నం సిద్ధం చేసుకుని.. పూజలు పూర్తయిన తర్వాత ప్రసాదంగా తీసుకోవాలి. పగలంతా ఉపవాసం ఉండాలి. ఇలా చేయడం వల్ల మీ జీవితంలో ఎదురయ్యే అడ్డంకులన్నీ తొలగిపోయి సుఖ సంతోషాలతో జీవిస్తారు. కార్తీక పౌర్ణమి అత్యంత మహిమాన్వితమైనదని మన పురాణాలు చెబుతున్నాయి. ఈ రోజున శివాలయాలలో దీపారాధన చేయడం వలన ముక్కోటి దేవతలను పూజించిన పుణ్యం కొండంత ఫలాన్ని అనుగ్రహిస్తుంది. ఈ మాసంలో జీవనదుల్లో స్నానం. ఆచరించడం వల్ల శరీరం మనస్సు రెండూ పవిత్రమవుతాయి. కార్తీక పౌర్ణమినాడు చెప్పుకోతగ్గ అంశం దీపారాధన.. దేవుని సన్నిధిలో పవిత్రమైన తలసికోట దగ్గర బియ్యం పిండితో చేసిన ప్రమిదలలో దీపాలను వెలిగించాలి. ఆ దీపాలను కుంకుమ, పసుపు, పూలతో అలంకరిస్తే విశేష శుభ ఫలితాలు సకల సంపదలు దరిచేరతాయని ప్రజల విశ్వాసం. దీపావళి పండుగ అనంతరం మహిళలు అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకునే పండుగ కార్తీక పౌర్ణమి కార్తీక పౌర్ణమినాడు శివాలయాలలోగానీ, వైష్ణవాలాయంలోగానీ దీపాలు వెలిగించాలి. ఆలయ గోపుర ద్వారం



శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతం ఆచరించినా, చూసినా.. అత్యంత శుభఫలాలు అందుతాయని భక్తుల ప్రగాఢ నమ్మకం. అంతే కాకుండా ఈ మాసంలో చేసిన గోరంత పుణ్యకార్యం కూడా కలుగుతుందని భక్తుల విశ్వాసం. ఈ రోజున మహిళలు 365 వత్తులతో ప్రీతికరంగా దీపాలను వెలిగించి తమ భక్తిని చాటుకుంటారు. కార్తీకమాసంలో వద్దగానీ, దేవుడి సన్నిధిలోగానీ, ఆలయ ప్రాంగణంలోగానీ దీపాలు వెలిగించిన వారి పాపాలు తొలగి పుణ్యం లభిస్తుందని శాస్త్రం చెబుతోంది. కార్తీక మాసంలో వచ్చే పున్నమి దాలా పవిత్రమైనది. అందుకే ఈ రోజున పూజలు, అభిషేకాలు, వ్రతాలు, దీపారాధనలతో గృహాలు, దేవాలయాలు,కళకళలాడుతూ ఉంటాయి. కార్తీకమాసం అన్ని దేవాలయాలలో వెలిగించిన దీపాల వరుస చూస్తుంటే ఎంతో రమ్యంగా, నేత్రపర్వంగా హృదయానందకరంగా ఉంటుంది. కార్తీక దీపం వెలిగించడం అంటే అదృష్టలక్ష్మికి ఆహ్వానించడమే ఈ రోజు పగలంతా ఉపవాసం ఉండి. సాయంత్రం శివుడికి అభిషేకించి మారేడు దళాలతో పూజించి, నైవేద్యం సమర్పించాలి.

- కాయల నాగేంద్ర.

# చలిలోచర్మం జాగ్రత్త



వాతావరణానికి తగినట్లుగా చర్మం స్పందిస్తుంది. చలి గాలులు వీచేట ప్పుడు చర్మం కుచించుకుపోతుంది. ముఖంపై ముడతలు మొదలవుతాయి. పొడిగా, పలిగినట్లుగా మారు తుంది. ఇలా కాకుండా తాజాగా ఉండేలా ముఖాన్ని సంరక్షించు కోవాలంటే సౌందర్య నిపుణులు ఇంట్లోనే చేసుకునే కొన్ని మాయిశ్చరైజర్లను చెబుతున్నారు. త్వరితగతిన చర్మాన్ని మెరిపించే వీటిని సులువుగానూ తయారు చేసుకోవచ్చు.

- కోడిగుడ్డు పసుపుసొనను ఓ గిన్నెలో విడిగా తీసుకోవాలి. అందులో చెంచా నిమ్మరసం, రెండు చుక్కల అవకాడో నూనె, చిటికెడు సీసాల్ట్ వేసి మిక్సీలో మయోనైజ్‌ను తయారుచేసుకోవాలి.
- మాయిశ్చరైజింగ్ గుణా పుష్కలంగా ఉండే దీన్ని రెండు చెంచాలు తీసుకుని చెంచా బేబీ ఆయిల్‌ను కలిపి ముఖానికి రాసి మర్దనా చేయాలి. 20 నిమిషాల తర్వాత శుభ్రం చేసుకుంటే పసిపిల్లల చర్మంలా మృదువుగా మారడమే కాదు మెరుపులీను తుంది.
- కోడిగుడ్డులోని పసుపుసొనకు విటమిన్ ఇ, ఫాటీ యాసిడ్స్, ప్రొటీన్లు, పొటాషి యం, జింక్ వంటి ఖనిజాలు ఎక్కువగా ఉండే బాదం నూనెను రెండు చెంచాలు కలపాలి. ఈ మిశ్రమాన్ని ముఖానికి రాసి బాగా ఆరనిచ్చి కడిగేయాలి. ఇది చర్మం ఏ వాతావరణంలోనైనా మృదువుగా ఉండేలా సంరక్షిస్తుంది.
- రెండు చెంచాల కలబంద గుజ్జుకు సమాన పరిమాణంలో తేనె, బాదంనూనె కలపాలి. ఈ మిశ్రమాన్ని ముఖానికి, మెడకు రాసి ఓ అరగంట ఆరనివ్వాలి. తర్వాత శుభ్రం చేసుకుంటే చాలు. ◗ రెండు చెంచాల కొబ్బరి నూనెకు సమాన పరిమాణంలో తేనె కలిపి ముఖం, మెడకు మర్దన చేయాలి. ఓ అరగంట ఆగి నీటితో కడిగితే చాలు ముఖం తేమగా ఉంచుతుంది.
- అరటి పండును గుజ్జులా చేసి, రెండు చెంచాల తేనె కలిపి ముఖానికి పట్టించాలి. 20 నిమిషాలు ఆరనిచ్చి గోరు వెచ్చని నీటితో శుభ్రం చేసుకోవాలి. ❑

# అప్పటికప్పుడు చక్కటి నిగారింపు



పదార్థాలతోనే మృదువుగా, అందమైన చర్మాన్ని సొంతం

అప్పటికప్పుడు.. చక్కని నిగారింపు!

శీతాకాలం సుఖం త్వరగా పొడిబారి పోతుంది. తేమను కోల్పోయి నిర్జీవంగా కనిపిస్తుంది. ఇంట్లో దొరికే పదార్థాలతోనే మృదువుగా, అందమైన చర్మాన్ని సొంతం చేసుకోలంటే ... ● రెండు చెంచాల సెనగపిండిలో చెంచా పెరుగు, అర చెంచా నిమ్మరసంవేసి కలపాలి ఈ మిశ్రమాన్ని ముఖానికి పట్టించి ఆరాక కడిగేయాలి. ఇలా చేయడం వల్ల అప్పటికప్పుడు మెరిసే చర్మం మీ సొంతమవు తుంది. ● కొంచెం గంధం పొడిలో రెండు చెంచాల రోజ్ వాటర్‌ను కలపాలి. ఈ మిశ్రమాన్ని ముఖానికి పట్టించి కాసేపయ్యాక కడిగేయాలి. ఇలా చేయడంవల్ల చర్మం నిగారింపు తోపాటు మృదువుగానూ మారుతుంది ● చెంచా అరటిపండు గుజ్జులో అరచెంచాతేనె కలపాలి. ఈ మిశ్రమాన్ని ముఖానికి పట్టించి కాసేపయ్యాక కడిగేయాలి. ఇలా చేయడం వల్ల చర్మం జిడ్డుగా కాకుండా మృదువుగా మెరుస్తుంది. ● నాలుగైదు బాదం పప్పులను మెత్తని పొడిలా చేసుకోవాలి. ఇందులో సరిపడా పాలు పోసి పేస్టులా చేసుకోఆలి. ఈ మిశ్రమాన్ని ముఖానికి పట్టించి ఆరాక కడిగేయాలి. ఇలా చేయడం వల్ల చర్మానికి సరిపడా తేమఅంది సహజ నిగా రింపు వస్తుంది. గులు దరిచేరకుండా పట్టు చీరలకు చిల్లులు పడకుండా ఉండాలి. ❑

## చెలి చిట్కా



పకోడీలు మెత్తగా వస్తున్నాయా? సెనగపిండిలో చెంచా వేడి నూనె, చిటికెడు వంటసోడా కలిపితే కరకరలాడతాయి. ❑

# అర్థం చేసుకుంటున్నారా..

భార్యా భర్తల మధ్య అనుబంధం గట్టి పడాలంటే అందు కోసం ఇద్దరూ కృషి చేయాలి. దంపతులు ఒకరినొకరు అర్థం చేసుకోవడానికి ప్రయత్నిస్తూ.. ముందుకెళితేనే అనుబంధం పెరుగుతుంది. అప్పుడే అది నూరేళ్ల బంధమవుతుంది. ఇందుకోసం నిపుణులు కొన్ని సూచనలు, సలహాలు చెబుతున్నారు.

పెళ్లైన కొత్తలో ఒకరంటే మరొకరు ప్రేమగా ఉంటారు. ఎదుటివారికిష్టమైనవాటిని అందించడానికి నిత్యం సిద్ధమంటారు. అది కొంతకాలం మాత్రమే కొన సాగుతుంది. ఈ సమయంలోనే ఈ బంధాన్ని శాశ్వతంగా మార్చుకోలేకపోతే వారి మధ్య అనుబంధం బీటలువారే ప్రమాదం ఉంది. కొందరు దూరంగా జరిగితే, మరికొం దరు సర్దుకుంటూ అసంతృప్తి తోనే కాలాన్ని నెట్టు కొస్తారు. ఇలాకాకుండా ఉండాలంటే వైవాహికబంధం మొదట్లోనే ఎదుటివారిని అర్థం చేసుకోవ డానికి ప్రయత్నించాలి. వారు మాట్లాడేటప్పుడు మంచి శ్రోతగా మారి వారి మనసును చదవాలి. సమయం ఉన్నప్పుడల్లా ఇరువురూ కలిసి ఇష్టమైన ప్రాంతాలకు తిరిగిరావడం, ఎదుటివారి అభిరుచులను గౌరవించడం, వారి బలం, బలహీనతలు అడిగి తెలుసుకొనే దానికి తగినట్లుగా ప్రవర్తించడం చేయాలి. ఇవన్నీ ఇరువురి మనసును పెనవేసుకునేలా చేసి, శాశ్వతమైన స్నేహబంధంతీపి ముడివేస్తాయి.


**నిర్లక్ష్యం వద్దు..** పెళ్లైన కొన్ని రోజులకే ఎవరిపనుల్లో వారు మునిగిపోయి ఎదుటివారిని నిర్లక్ష్యం చేయకూడదు. తమకంటూ ప్రత్యేకంగా కొంత సమయాన్ని కేటాయించుకోవడం మరవకూడదు. మీకోసం మీరుగా అన్నట్లుగా ఆ విలువైన సమయాన్ని వినియోగించుకోవాలి. భాగస్వామి మనసుకు నచ్చిన చిన్నచిన్న కానుకలు అందించడం, పారదర్శకంగా ఉండటం వంటివి చేయాలి. ఇవన్నీ ఎదుటివారి మనసులో మన మనిషి అనే భరోసాను కల్పిస్తాయి. ఇది ఇద్దరి మధ్య మానసిక బంధాన్ని పెంచుతుంది. తన తర్వాతే మిగతావారు అనే భావన భాగస్వామికి కల్పిస్తే చాలు. జీవితమంతా అవతలివారరు మీకు నీడలా మారి కలకాలం మీతో కలిసి ఉండటానికి ఇష్టపడతారు.


**కోపంతో... ఏదైనా** సందర్భంలో కోపం వచ్చినా ఎదుటివారిపై ప్రదర్శించ కుండా కొన్ని క్షణాలు సమన్వయం పాటించాలి. ఆవేశంలో మాట్లాడే మాటలు ఎదుటివారిని బాధించొచ్చు. తిరిగి వాటిని వెనక్కి తీసుకోలేం. కొంతసేపు ఒంటరిగా ఉండి



జరిగినదాన్ని మరోసారి ఆలోచించుకుంటే కోపం తగ్గే అవకాశం ఉంటుంది. ఆ తర్వాత దాని గురించి ఇరువురూ కూర్చొని మాట్లాడుకుంటే, సమస్యకు పరిష్కారం దొరకొచ్చు. అలా ఒకరిపై మరొకరికి ప్రేమ తగ్గకుండా కాపాడుకోవచ్చు. ఎప్పుడూ ఒకే వైపు నుంచి కాకుండా ఎదుటివారి కోణం నుంచి కూడా ఆలోచించి అర్థం చేసుకుంటే ఎంతటి పెద్ద సమస్య నైనాన దాటి ముందడుగు వేయొచ్చు. ❑

# గోరింటాకు బ్లౌజు డిజైన్స్







అరచేత గోరింటను చూసి అమ్మాయిలు మురిసిపోవడం మనకు తెలిసిందే. ఇప్పుడు దాన్నే బ్లౌజు డిజైనుగా మార్చి ముచ్చటపడుతోంది ఈ తరం. అచ్చం రవికెను తలపించేలా వేసిన ఈ మెహెందీ ఆర్ట్ అందరినీ ఆకట్టుకుంటోంది. వాటిపై మీరూ ఓ లుక్కేయండి.







# అరటితో బ్రెడ్ కేక్



కావలసిన పదార్థాలు : (బాగా పండిన అరటి పండ్లు-4, బటర్-100 గ్రా.. గిలకొట్టిన గుడ్డు-1, పంచదార-140 గ్రా.. మైదా-225 గ్రా. బేకింగ్ పౌడర్- 2 టీ స్పూన్లు, వాల్‌నట్స్-85 గ్రా.. పాలు - 50 మి.లీ.

తయారుచేసే విధానం : ఓవెన్ 180 డిగ్రీ సెల్సియల్స్ దగ్గర ప్రీహీట్ చేసి పెట్టుకోవాలి. కేక్ పాత్ర లోపల వెన్న రాసి ఉంచుకోవాలి. ఒక పాత్రలో బటర్, పంచదార, గుడ్డు సొన, మైదా, బేకింగ్ పౌడర్ వేసి ఉండలు చుట్టకుండా కలపాలి. ఇప్పుడు మెదిపిన అరటిపండ్లు గుజ్జు, వాల్‌నట్స్ కూడా కలిపి ముద్ద చేసుకోవాలి. దీన్ని బటర్ రాసిన కేక్ టిన్‌లో నింపి ఓవెన్‌లో గంటసేపు ఉంచాలి. చల్లారిన తర్వాత స్లైస్‌లుగా కట్ చేసుకోవాలి. తినేముందు స్లైస్ పైన వెనిలా ఐస్‌క్రీం కొద్దిగా వేసుకుంటే మరింత రుచిగా ఉంటుంది.❑

# ఆరోగ్యంపై నిర్లక్ష్యం తగదు



మనం ఒక పని విజయవంతంగా చేయాలంటే ఏముండా? కృషి, దీక్ష, పట్టుదల.. ఆగండాగండి.. దీని గురించి మీకు చాలా తెలుసన్న విషయం అర్థమైపోయింది.. వీటన్నింటితో పాటు ఇంకేముండా? ఏంటా అని ఆలోచిస్తున్నారా? అదేనండీ.. ఆరోగ్యం! మనం చాలాసార్లు, వింటూనే ఉంటాం కదా.. 'హెల్త్ ఈజ్ వెల్త్' అని ఎన్నున్నా ఆరోగ్యం బాగుండకపోతే ఏం చేస్తాం చెప్పండి. ఆరోగ ్యంగా ఉంటేనే శరీరం, మనసు చేసే పనిపై దృష్టి సారించగలుగుతాయి. అందుకే ఉద్యోగం లేదా వ్యాపారంలో సక్సెస్ సాధించాలన్నా సంపూర్ణ ఆరోగ్యం తప్పనిసరి! అయితే మన దినచర్య ప్రణాళికాబద్ధంగా, నియమబద్ధంగా ఉన్నప్పుడే ఇది సాధ్యమవుతుంది. మరిలాంటి హెల్దీ లైఫ్‌స్టైల్ కోసం ఏం చేయాలి.



వివిధ రంగాల్లో అరుదైన విజయాలు నమోదు చేసిన విజేతలంతా పక్కా దినచర్యతో తమ ఆరోగ్యాన్ని కాపాడుకున్నవాళ్లే.. అందుకే మనమై వాల్లను ఫాలో అయిపోదాం.. మన ఆరోగ్యాన్ని కాపాడుకొని కెరీర్‌లో విజయాన్ని సాధిద్దాం.

**సరిగ్గా తినండి....** మాకు తెలుసు, ఇల్లూ, ఆఫీసు రెండింటి బాధ్యతలూ మీ మీదున్నాయి. ఆ పనులన్నీ చేసేసరికే మీకు సమయం చాలదు. అలసిపోతారు. నిజమే.. అయితే భోజనం విషయంలో మాత్రం అశ్రద్ధ చేయకండి. ఏదో ఒకటి ఉంది కదా తినేద్దా' అనే పద్ధతి మానేయండి. ఆరోగ్యాన్ని పెంపొందించే ఆహార పదార్థాలకు ప్రాముఖ్యమివ్వండి. ఫాస్ట్‌ఫుడ్ తగ్గించి సలాడ్స్ ఎక్కువగా తీసుకోండి. తినే ఆహారమూ మితంగా ఉండేలా జాగ్రత్తపడాలి. రెగ్యులర్‌గా బరువు, బిపి, షుగర్ చెక్ చేసుకోండి.

**మార్పులు చేసుకోండి.** భోజనంలో పాటు మీ జీవనశైలిలో కూడా చిన్నపాటి మార్పులు తీసుకురండి.

అవేంటంటారా?

- టివి చూసే బదులు ఆ సమయాన్ని మీ కుటుంబంతో కలిసి గార్డెనింగ్‌లో గడపండి. దీనివల్ల ఒత్తిడితో పాటు శరీర బరువూ తుగ్గుతుంది. ❖ అలాగే ఆఫీసులో పై ఫ్లోర్‌కి వెళ్లడానికి మెట్లెక్కేసేయండి. ❖. మంచినీళ్ల బాటిల్ టేబుల్‌పైన పెట్టుకోవడం కాకుండా వాటర్‌ఫిల్టర్ దగ్గరికే వెళ్లి తాగిరండి. కనీసం అలాగైనా మధ్యమధ్యలో సీట్లోంచి లేచే అవకాశం ఉంటుంది.
- ఆఫీసులోనే లంచ్ చేయాల్సి వస్తే కొవ్వులు ఎక్కువగా ఉండే పదార్థాలను తగ్గించి, సలాడ్స్ ఎక్కువగా తీసుకోండి.
- ఇంట్లో వంటలోనూ కొద్దిపాటి మార్పులు చేయండి. నూనెల వాడకాన్ని తగ్గించడం, రోజూ డ్రైఫ్రూట్స్ తినడం లాంటివన్నమాట.

స్కిన్డ్ చికెన్ తీసుకోవడం మానేసి, స్కిన్‌లెస్‌గా తీసుకోవడం ప్రారంభిస్తే మన శరీరానికి దాని నుంచి అందే కొవ్వు శాతాన్ని గణనీయంగా తగ్గించొచ్చు.


**వ్యాయామం...** రోజూ ఉదయాన్నే లేచి కాసేపు వ్యాయామాలు చేయండి. ఎక్సర్‌సైజంటే తెగ కష్టపడిపోవాల్సిన అవసతరం లేదు. రోజూ ఓ అరగంట నడవడమో, యోగా లేదా చిన్న చిన్న వ్యాయామాలు చేయడమో చేస్తే సరిపోతుంది. టైం లేదంటూ సాకులు మాత్రం చెప్పొద్దు. దీనికోసం మీ దినచర్యలో కొద్దిపాటి మార్పులు చేసుకొని ఓ అరగంట సర్దుబాటు చేసుకుంటే సరిపోతుంది. వేరే పనులను త్వరగా పూర్తి చేయడమో.. అవసరం లేని పనులను ఆపేయడమో చేస్తే వ్యాయామానికీ సమయం కేటాయించొచ్చు.

**ద్రవ పదార్థాలు ముఖ్యం..** ఆఫీసులో పనుల ఒత్తిడి ఎంతుంటుందో ప్రత్యేకంగా చెప్పాల్సిఐన అవసరం లేదు. ఈ క్రమంలో ఒంట్లో నీటి శాతం తగ్గితే త్వరగా అలసిపోతారు. కాబట్టి రోజుకు సరిపడినంత మంచినీటిని తాగితే శరీరానికి మంచిది. బయటకు వెళ్లిన ప్రతిసారీ మంచినీళ్ల బాటిల్‌ను వెంట తీసుకెళ్లడం మర్చిపోవద్దు. అలాగే ప్రతిరోజై కొబ్బరి నీళ్ల తాగండి. ప్రత్యేకించి ఈ వేసవిలో ఇవి ఎంతో అవసరం.



**హాయిగా నిద్రపోండి....** ఊపిరి సలపని పనులున్నా యని నిద్రపోయే సమయాన్ని కట్ చేస్తే ఎలా? రోజంతా పని చేసి అలసి పోయిన మీ శరీరానికి అప్పుడేగా విశ్రాంతి దొరికేది. కొందరికి ఆరుగంటలు నిద్ర సరిపోతే.. మరికొందరికి ఎనిమిది గంటల నిద్ర ఉండాల్సిందే.. శరీరం అలుపును తీర్చుకోవడానికి ఎన్ని గంటలు సమయం పడుతుందో ఎవరికి వారికే అవగాహన ఉంటుంది. కాబట్టి అన్ని గంటలు తప్పనిసరిగా నిద్రపోవా ల్సిందే. అన్నింటికన్నా ముఖ్యమైన విషయం. నిద్రపోయే ముందు మీ ఒత్తిళ్లన్నీ మర్చిపోవాలంటే చక్కగా స్నానం చేసి, గోరువెచ్చని పాలు గాగిమంచి పుస్తకం చదువుతూ నిద్రలోకి జారుకోండి. ఒక్కటి మాత్రం గుర్తుంచుకోండి.. కెరీర్‌లో విజయం సాధించడం ముఖ్యమే.. కానీ దానికోసం ఆరోగ్యాన్ని మాత్రం నిర్లక్ష్యం చేయకూడదు. అలా చేస్తే మనం మన లక్ష్యానికి ఒక్కడుగు చేరువ కాగలమేమో కాని తిరిగి రెండడుగులు వెనక్కి వెళ్లాల్సి వస్తుంది. అందుకే ఇప్పు చెప్పుకొన్న జాగ్రత్తలన్నీ పాటించండి. . ❑

# పెళ్లయ్యాక బరువు పెరిగారా?



పెళ్లి నీళ్లు బాగా పడ్డాయ్' అమ్మాయికి పెళ్లయ్యాక కాస్త ఒళ్లు వస్తే వినపడే మాటే ఇది. వాళ్లు ఏ రకంగా అన్నా.. ఆడపిల్లలకి కాస్త చేదు మాటే. ఇందుకు మారిన ఆహార అలవాట్లతో పాటు కాస్త ఒత్తిడీ కారణమవు తుందట. ఈ చిట్కాలు పాటించి చూడండి. కొత్త జంట బంధువుల ఇళ్లకీ, సరదాగా బయటికీ వెళ్లడం.. చిరుతిళ్లు మామూలే. కాదనడానికి మొహ మాటం. వీటివల్ల బరువు పెరుగు తుం టుంది. ఇలాంటప్పుడు భోజన సమయం లో ఎక్కువ నీళ్లు, పండ్ల రసాలకు ప్రాధాన్య మివ్వండి. జ్యూస్‌ల్లో ఫైబర్ శాతం ఎక్కువగా ఉన్నవాటిని తీసుకుంటే అనవసర కొవ్వు చేరదు.

- **ఉదయాన్నే** అల్పాహారం ఎక్కువగా తీసుకుంటే రోజంతా చలాకీగా ఉండొచ్చనేది చాలా మంది భావన. వాస్తవమే అయినా.. రాత్రి భోజనం ఎక్కువగా తీసుకుని మళ్లీ పొద్దుటా అలాప కొనసాగిస్తే బరువు పెరగడం సాధారణమే. కాబట్టి, డిన్నర్‌ను బట్టి బ్రేక్‌ఫాస్ట్‌ని ప్లాన్ చేసుకోవాలి. రాత్రి ఎక్కువ ఆహారం తీసుకుంటే ఉదయం చాలా తక్కువ తినాలి.

**కొత్త ప్రదేశం, ప్రయాణాలు..** కారణమేదైనా నిద్ర తగ్గుతుంది. ఇంకోవైపు అత్తగారింట మంచి పేరు తెచ్చు కోవాలనే ఆరాటం. వెరసి తెలియని ఒత్తిడి. ఇదీ బరువును పెంచేదే! కనీసం ఏడు గంటల నిద్రను తప్పక ప్లాన్ చేసుకోవాలి. అవసరమైతే మధ్యాహ్నం చిన్న కునుకు వేయండి.

- **కొత్తచోట** వ్యాయామం అంటే ఏమనుకుంటారో అన్న కంగారు సహజమే. కాబట్టి, వీలున్నప్పు డల్లా నాలుగడుగులు వేయండి. గదిలో ఉన్నప్పుడు సైడ్ స్ట్రెచ్‌లు ప్రయత్నించండి. ❑

# ఉమన్స్ ప్రీమియర్ లీగ్ వేలం తేదీ ఖరారు



## డిసెంబరు 9న రెండో సీజన్ వేలం

## ఇప్పటికే ఆటగాళ్ల జాబితా విడుదల

## ఐదు ఫ్రాంచైజీల వద్ద 60 మంది ప్లేయర్లు

**హైదరాబాద్, సెప్టెంబరు 26, ప్రభాతవార్త:** ఉమన్స్ ప్రీమియర్ లీగ్-2024 కోసం ఆటగాళ్ల వేలానికి సంబంధించి తేదీలు ఖరారయ్యాయి. మహిళల ప్రీమియర్ లీగ్ రెండో సీజన్ వేలం డిసెంబరు 9వ తేదీన జరగనుంది. అదే సమయంలో ముంబై ఈ వేలానికి ఆతిథ్యం ఇవ్వనుంది. ఈ వేలంలో చాలా మంది మహిళా క్రీడాకారులపై డబ్బుల వర్షం కురవ నుంది. డిఫెండింగ్ ఛాంపియన్ ముంబై ఇండి యన్స్‌తో సహా దాదాపు అన్ని జట్లూ ఈ వేలానికి సిద్ధంగా ఉన్నాయి. ఈ నేపథ్యంలో అన్ని జట్లు ఇప్పటికే తమ వద్ద ఉంచుకున్న ఆటగాళ్ల జాబితాను విడుదల చేశాయి. చాలా మంది కీలక ప్లేయర్ల పేర్లను కూడా బహిర్గతం చేశాయి. టోర్నమెంట్‌లో పాల్గొన్న ఐదు ఫ్రాంచైజీలు మొత్తం 60 మంది ఆటగాళ్లను అట్టిపెట్టుకున్నాయి. ఇందులో 21 మంది విదేశీ ఆటగాళ్లు కూడా ఉన్నారు.అయితే చాలా మంది కీలక ఆటగాళ్లను విడుదల చేయాలని జట్లు నిర్ణయించుకున్నాయి. డిఫెండింగ్ ఛాంపి యన్ ముంబై ఇండియన్స్ హర్మన్‌ప్రీత్ కౌర్, అమంజోత్ కౌర్‌లను రిటైన్ చేసింది. కాగా, యూపీ వారియర్స్ అలిస్సా హీలీ, దీప్తి శర్మ, గ్రేస్ హారిస్ లను కొనసాగించాలని నిర్ణయించుకుంది. దీంతో పాటు, అలిస్ పెర్రీ, హీథర నైట్, రేణుకా సింగ్ లను బెంగుళూరు రిటైన్ చేసింది. అన్నా బెల్ నెదర్లాండ్‌ను విడుదల చేయాలని గుజరాత్ నిర్ణయం తీసుకుంది. కాగా ముంబై ఇండియన్స్‌కు సంబంధించి అమంజోత్ కౌర్, అమేలియా కౌర్, ట్రయాన్, హర్మన్‌ప్రీత్ కౌర్, హెలీ మాథ్యూస్, హుమైరా కాజీ, ఇసాబెల్లీ వాంగ్,జంటిమణి కలితా, నటాలీ స్కివర్, పూజా వస్త్రాకర్, ప్రియాంక బాలా, సైకా ఇషాక్, యాస్తికా భాటియా ఆటగాళ్లను అంటిపెట్టుకుంది. ఇదే సమయంలో ధారా గుజ్జర్, హీథర్ గ్రాహం, నీలం బిష్త్, సోనమ్ యాదవ్ ఆట గాళ్లను విడుదల చేసింది. ఇక రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరుకు సంబంధించి ఆశా శోభన్, దిశా కస్సట్, ఎల్లీస్ ఫెర్రీ, హీథర్ నైట్, ఇంద్రాణి రాయ్, కనికా అహుజా, రేణుకా సింగ్, రీచా ఘోష్, శ్రీయాంక పాటిల్, స్మృతి మంధాన, సోఫీ డివైన్‌లను నిలబెట్టుకుంది. అలాగే విడుదల చేసిన ఆటగాళ్లలో డేన్ వాన్ నీకెర్క్, ఎరిన్ బర్న్స్, కోమల్ జంజాద్, మేగాన్ షూట్, పూనమ్ ఖేమ్నార్, ప్రీతి బోస్, సహానీ పవార్‌లు ఉన్నారు. అదేవిధంగా యూపీ వారి యర్స్‌లో అలిస్సా హీలీ, అంజలి సర్వాణి, దీప్తి శర్మ, గ్రేస్ హారిస్, కిరణ్ నవ్‌గిరే, లారెన్ బెల్, లక్ష్మీ యాదవ్, పార్శ్వి చోప్రా, రాజేశ్వరీ గైక్వాడ్, ఎస్ యశశ్రీ, స్వేతా సెహ్రావత్, సోఫీ ఎక్లెస్టోన్, తహ్లియా మెక్‌గ్రాత్ క్రీడాకారులను నిలబెట్టుకోగా, దేవికా వైద్య, షబ్నిమ్ ఇస్మాయిల్, శివలీ షిండే, సిమ్రాన్ షేక్‌లను విడుదల చేసింది. ఇక ఢిల్లీ క్యాపి టల్స్‌కు సంబంధించి అలిస్ క్యాప్సే, అరుంధతి రెడ్డి, జెమియా రోడ్రిగ్స్, జెస్ జోనాథన్, లారా హారిస్, మరిజన్ కాప్, మెగ్ లానింగ్, మిన్ను మణి, పూనమ్ యాదవ్, రాధా యాదవ్, షెఫాలీ వర్మ, శిఖా పాండే, స్నేహ దీప్తి, తాన్యా భాటియా, టిటాస్ సాధులను అంటిపెట్టుకోగా, అపర్ణ మండల్, జసియా అక్తర్, తారా నోరిస్‌ను విడుదల చేసింది. మరో గుజరాత్ జెయింట్స్‌లో అంటిపెట్టు కున్న వారిలో అష్లే గార్డనర్, బెత్ మూనీ, దయా లన్ హేమలత, హర్లీన్ డియోల్, లారా వోల్వార్డ్, షబ్నమ్ షకీల్, స్నేహ్ రాణా, తనూజా కన్వర్ క్రీడాకారులు ఉండగా, అన్నా బెల్ సదర్లాండ్, అశ్వనీ కుమారి, జార్జియా వేర్‌హామ్, హర్లీ గాలా, కిమ్ గార్త్, మాన్సీ జోషి, మోనికా పటేల్, పరునికా సిసోడియా, సబ్బినేని మేఘన, సోఫియా డంక్లీ, సుష్మా వర్మ ఆటగాళ్లను విడుదల చేసింది.



# చైనా మాస్టర్స్‌లో దుమ్ము రేపుతున్న సాత్విక్-చిరాగ్ జోడీ

**హైదరాబాద్, నవంబరు 26, ప్రభాతవార్త:** చైనాలో జరగుతున్న మాస్టర్స్ సూపర్ 750 బాడ్మింటన్ టోర్నీలో భారత పురుషుల జోడీ సాత్విక్ సాయిరాజ్-చిరాగ్ శెట్టిల జోడీ అదరగొడుతోంది. పురుషుల డబుల్స్ సెమీస్‌లో సాత్వక్ జోడీ 21-15, 22-20 తేడాతో చైనాకు చెందిన హీ జి టింగ్-రెన్ జియాంగ్యూ జోడీని చిత్తు చేసింది. ఆసక్తికరంగా సాగిన ఈ మ్యాచ్‌లో భారత ద్వయం 50 నిముషాల్లో ప్రత్యర్థులను మట్టి కరిపించింది. తొలి గేమ్‌లో హవా మొత్తం సాత్విక్, చిరాగ్ జోడీదే కావడం విశేషం మొదటి నుండి చైనా జోడీని నిలువరిస్తూ లీడ్ కొనసాగించగా, అదే జోరుతో అలవోకగా తొలి గేమును సాధించింది. అయితే రెండో గేమ్‌ను మాత్రం సొంతం చేసుకునేందుకు తీవ్రంగ కష్టపడాల్సి వచ్చింది. పాయింట్ల కోసం నువ్వా నేనా అన్నట్లు సాగిన ఈ బ్యాడ్మింటన్ టోర్నీలో ఒక దశలో భారత్ జోడీ 6-10 తేడాతో వెనకబడింది. అనంతరం అప్రమత్తం కావడంతో పంజుకుని సాత్విక్, చిరాగ్ ఒక్కో పాయింట్ నెగ్గుతూ 13-13 స్కోరును సమం చేశారు. ఆ తర్వాత కూడా పోరు ఇరు జట్ల మధ్య హోరా హోరీగా సాగడంతో మ్యాచ్ ఆద్యాంతం ఉత్కంఠభరిత వాతావరణంలో సాగింది. ఈ క్రమంలో 20-20తో సోరు సమమైన తర్వాత భారత్ జోడీ వరుసగా రెండు పాయింట్లు నెగ్గి రెండో గేమ్‌తో పాటు, మ్యాచ్‌ను దక్కించుకుని ఫైనల్‌కు చేరుకుంది. కాగీ ఈ ఏడాది సూపర్ ఫామ్‌లో ఉన్న సాత్విక్-చిరాగ్ ద్వయం పలు టోర్నీలో ఛాంపియన్‌గా అవతరించింది. బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్, ఇండోనేషియా సూపర్ 1000, కొరియా 500, స్విస్ సూపర్ 300 టైటిళ్లతో పాటు, ఈ మధ్యే 19వ ఆసియా గేమ్స్‌లో బంగారు పతకాన్ని కొల్లగొట్టింది. చైనీస్ మాస్టర్ టోర్నీ క్వార్టర్ ఫైనల్లో సాత్విక్-చిరాగ్ జోరు కొనసాగిస్తున్నారు.



# రోహిత్‌కు దెబ్బ మీద దెబ్బ!

## కీలక ప్లేయర్లకు ముంబై గుడ్‌బై

**హైదరాబాద్, నవంబరు 26, ప్రభాతవార్త:** ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) 2024 వేలానికి ముందుగా ముంబై ఇండియన్స్ కీలక నిర్ణయం తీసుకుంది. గత సీజన్‌లో భారీ ధరకు కొనుగోలు చేసిన కొంత మంది ఆటగాళ్లకు ఉద్వాసన పలికేందుకు ఫ్రాంచైజీ సిద్ధమైంది. ఈ క్రమంలో రోహిత్‌కు దెబ్బ మీద దెబ్బ తగిలే అవకాశం కనిపిస్తోంది. అటు హార్దిక్ పాండ్యా ట్రేడ్ కూడా సమస్యలు ఎదురుకానుంది. ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2024 మినీ వేలం డిసెంబరు 19న దుబాయ్ వేదికగా జరగనుంది. ఈ నేపథ్యంలో వివిధ ఫ్రాంచైజ్‌లు పలువురు ప్లేయర్లకు ఉద్వాసన చెప్పనున్నాయి. ఇక ముంబై కీలక బౌలర్ జస్ప్రిత్ బుమ్రా తిరిగి ఫామ్ సాధించడంతో అటు రాజస్థాన్ బౌలర్ ట్రెంట్ బౌల్ట్‌ను ట్రేడ్‌లో దక్కించుకోవాలని చూస్తోంది. అదే విధంగా గుజరాత్ టైటాన్స్ కెప్టెన్ హార్థిక్ పాండ్యాను కూడా తిరిగి జట్టులోకి చేర్చుకోవాలని ముంబై చూస్తోంది. ఫ్రాంచెజ్ నుండి క్రిస్ జోర్డాన్, పీయూష్ చావ్లా, సందీప్ వారియర్, రిలే మెరెడిత్‌లను సైతం విడుదల చేయనుంది. గత సీజన్‌లో 17.5 కోట్ల రూపాయలకు కొనుగోలు చేసిన ఆస్ట్రేలియా ఆల్ రౌండర్ కామెరాన్ గ్రీన్‌తో పాటు, దాదాపుగా 8 కోట్ల రూపాయలు వెచ్చింది జట్టులోకి తీసుకున్న జోఫ్రా ఆర్చర్‌ను సైతం విడుదల చేయాలని ముంబై ఇండియన్స్ భావిస్తోంది. ఈ సీజన్‌లో గ్రీన్ ఆశించిన స్థాయిలో ప్రదర్శన కనపరచ లేదు.అలాగే ఆర్చర్ కూడా కేవలం 5 మ్యాచ్‌లు ఆడి 2 వికెట్లు మాత్రమే పడగొట్టాడు. దీంతో వీరిని విడిచి పెట్టి తక్కువ ధరకు కొనుగోలు చేయాలని వ్యూహాత్మకంగా ముందుకు వెళ్లేందుకు ముంబై ఇండియన్స్ సిద్ధమైంది.

# టెన్నిస్ ఫైనల్లో హైదరాబాద్ అమ్మాయి రష్మిక



**హైదరాబాద్, నవంబరు 26, ప్రభాతవార్త :** ఇంటర్నెషనల్ టెన్నిస్ ఫెడరేషన్ (ఐటీఎఫ్) మహిళల వరల్డ్ టెన్నిస్ టూర్ టోర్నీలో హైదరా బాద్ అమ్మాయి భమిడిపాటి శ్రీవల్లి రష్మిక ఫైనల్లోకి ప్రవేశించింది. బెంగుళూరులో జరుగుతున్న అంతర్జాతీయ టెన్నిస్ టోర్నీలో సెమీ ఫైనల్లో రష్మిక 6-2, 6-1 స్కోరుతో థాయిలాండ్‌కు చెందిన రెండో సీడ్ లన్‌లనా తరారుడీపై విజయం సాధించింది. 57 నిముషాల పాటు సాగిన పోరులో ఆద్యాంతం రష్మిక ఆధిప్యం కొనసాగింది. తరారుడీ ఒక ఏస్ కొట్టిన ఐదు డబుల్ ఫాల్ట్‌లతో ఓటమిని అహ్వానించింది మరో భారత క్రీడాకారణి జీల్ దేశాయ్ కూడా ఫైనల్లోకి అడుగు పెట్టింది. హోరా హోరీగా సాగిన ఈ సెమీస్‌లో జీల్ 3-6, 6-4, 7-5 స్కోరుతో భారత్‌కే చెందిన మూడో సీడ్ రుతుజ భోసలేను ఓడించింది. 2 గంటల 31 నిముషాల పాటు పోటా పోటీగా సాగిన ఈ మ్యాచ్‌లో తొలి సెట్‌ను కోల్పోయినా పట్టుదలగా ఆడిన జీల్ విజేతగా నిలిచింది. రుతుజ 2 ఏస్‌లు కొట్టగా, జీల్ ఒక ఏఎస్ సంధించింది. జీల్ 7 డబుల్ ఫాల్ట్‌లతో పోలిస్తే 10 డబుల్ ఫాల్ట్‌లు చేసిన రుతుజ ఓటమిపాలైంది.

# యుపిఐ ఐడి వాడకపోతే డీయాక్టివేట్ అయినట్లే..

**న్యూఢిల్లీ, నవంబరు 26:** ఈ కాలంలో ఏ చిన్న అవసరానికైనా చేతిలో మొబైల్ ఫోన్, అందులో ఏదైనా యుపిఐ యాప్ ఉంటే సరిపోతుంది. చివరకు చెప్పులు కుట్టి జీవనం సాగించే అతి సామాన్యులు కూడా క్యూఆర్ కోడ్ పెట్టుకుని యుపిఐ ద్వారా తామందించిన సేవలకు డబ్బులు తీసుకుంటున్నారు. నగదు రహిత లావాదేవీలను సులభతరం చేసి సామాన్యుల ముంగిటకు తీసుకొచ్చి విప్లవం సృష్టిం చిన యుపిఐ గురించి ఎంత చెప్పుకున్నా తక్కువే. చాలా మంది తమ ఫోన్లలో యుపిఐ ద్వారా సేవలందించే పలు యాప్‌లను డౌన్‌లోడ్ చేసుకుని విని యోగిస్తున్నారు. కొందరు ఫోన్‌పే, మరి కొందరు పేటిఎం లేదంటే గూగుల్ పే ఇలా తమకు నచ్చిన యాప్ ద్వారా సేవలు పొందుతున్నారు. అందిస్తున్నారు. కొందరైతే రెండు, మూడు యాప్‌లను కూడా వినియోగిస్తున్నారు. ఈ క్రమంలో ఒక్కొక్కరు అనేక యుపిఐ ఐడీలను కలిగి ఉన్నారు. వాటిలో కొన్నింటిని తరచుగా వినియోగిస్తున్నప్పటికీ, మరికొన్నిం టిని నెలల తరబడి వినియోగించకుండా వదిలేస్తున్నారు. ఈ పరిస్థితుల్లో యుపిఐ ఐడి విని యోగంపై 'నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా' (ఎన్‌పిసిఐ) తాజాగా కొన్ని మార్గదర్శకాలను జారీచేసింది. డిసెంబర్ 31 నుంచి పలు యుపిఐ ఐడీలను డీయాక్టివేట్ చేయాల్సిందిగా ఈ సంస్థ గూగుల్ పే, పేటిఎం, ఫోన్‌పే సంస్థలకు ఆదేశాలు జారీచేసింది. అంటే డిసెంబర్ 31నాటికి ఏ వ్యక్తులైనా తమ యుపిఐ ఐడి ద్వారా యేడాది కాలంగా ఎలాంటి లావాదేవీలు నిర్వహించకపోతే, అలాంటి ఐడీలను సంబంధిత సంస్థలు డీయాక్టివేట్ చేయాల్సి ఉంటుంది. టెలికం సంస్థలకు 'టెలిక రెగ్యులేటరీ అథారిటీ ఆఫ్ ఇండియా' (ట్రాయ్), బ్యాంకింగ్ సంస్థలకు ఆర్‌బిఐ వంటి రెగ్యులేటరీ సంస్థల మాదిరిగానే యుపిఐ సేవలు అందించే సంస్థలకు ఎన్‌పిసిఐ వ్యవహరిస్తుంది. ఈ సంస్థ ఇచ్చే మార్గదర్శకాల ప్రకారమే సంబంధిత యుపిఐ సేవలందించే సంస్థలు పనిచేయాల్సి ఉంటుంది. యేడాదికి పైగా వినియోగంలో లేని యుపిఐ ఐడీలను డీయాక్టివేట్ చేయాలన్న నిర్ణయం వెనుక ప్రధాన కారణం సైబర్ నేరాలను నియంత్రించడమేనని ఎన్‌పిసిఐ వెల్లడించింది. యుపిఐ ఐడీల ద్వారా ఆన్‌లైన్ మోసాలు, మోసపూరిత ఆర్థిక లావాదేవీలు, కుంభకోణాలు జరుగుతున్నాయని గుర్తించి, వాటిని అడ్డుకట్ట వేయడం కోసమే ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించింది. యుపిఐ లావాదేవీలు బ్యాంకు ఖాతాకు అనుసంధానం చేసిన మొబైల్ నంబర్ ఆధారంగా జరుగుతున్నాయన్న విషయం విది తమే. అయితే చాలా సందర్భాల్లో వినియోగదారులు తాము గతంలో సృష్టించిన యుపిఐ ఐడీలను క్లోజ్ లేదా డీయాక్టివేట్ చేయ కుండా కొత్తఐడీలు సృష్టిస్తున్నారని ఎన్‌పిసిఐ గుర్తించింది. మొబైల్ నంబర్ మార్చినప్పుడు పాత మొబైల్ నంబర్‌ను బ్యాంకు ఖాతాలు -యుపిఐ ఐడీలతో డీలింక్ చేయడం లేదు, అలాంటి సందర్భంలో ఆ మొబైల్ నంబర్ మరొకరికి అలాట్ చేసినప్పుడు గతంలో సృష్టించిన యుపిఐ ఐడీల ద్వారా బ్యాంకు ఖాతాలను యాక్సెస్ చేసేందుకు ఆస్కారం కలుగుతోంది. విని యోగంలో లేని యుపిఐ ఐడీలను డీయా క్టివేట్ చేయ డం ద్వారా ఈ తరహా నేరాలకు బ్రేక్ వేయవచ్చని భావిస్తోంది. ఎన్‌పిసిఐ జారీ చేసిన తాజా మార్గ దర్శకాలు కేవలం యుపిఐ సేవలు అందించే థర్డ్ పార్టీ యాప్‌లకే పరిమితం కాలేదు. బ్యాంకింగ్ సేవలతో పాటు యుపిఐ సేవలు అందిస్తున్న వివిధ ప్రభుత్వ, ప్రైవేట్‌రంగ బ్యాంకులకు కూడా వర్తి స్తాయి. మొత్తంగా యుపిఐ విధానాన్ని ఉపయోగించి సేవలు అం దించే అన్నిరకాల యాప్‌లకు ఈ నిబంధనలు వర్తిస్తాయి. తద్వారా డీయాక్టివేట్ అయిన యుపిఐ ఐడీల ద్వారా సంబంధిత బ్యాంకు ఖాతాలకు నిధులు పంపడం కూడా సాధ్య పడదు. అంటే ఇన్‌వార్డ్ లావా దేవీలు కుదరవు.




# ఇన్వెస్టర్లపై డీప్‌ఫేక్ మోసాల పంజా..

**ముంబై, నవంబరు 26:** డీప్‌ఫేక్‌ల సృష్టి పెద్ద సమస్యగా మారింది. సైబర్ మోసగాళ్లు వీటిని వినియోగించి ఫేక్ ఇమేజెస్, వాయిస్, విడియోలను తయారు చేస్తున్నారు. ఇవి కొందరికి ఆర్థిక పరమైన, వ్యక్తిగత, వృత్తిపరమైన నష్టాలను కలిగిస్తున్న విషయాలు రోజూ వెలుగులోకి వస్తూనే ఉన్నాయి. వీటిని కేంద్రం కూడా చాలా సీరియస్‌గా తీసుకుంది. కొందరు బాధితులు ఇటువంటి మోసాలకు బలై పోతున్నారు. నవంబరు 22న దేశంలో ప్రముఖ బ్రోకరేజ్ సంస్థ జెరోధా, ఒక కస్టమర్ రూ.1.80 లక్షల స్కామ్‌ను తృటిలో తప్పించుకున్న సంఘటనను నివేదించింది. డీప్‌ఫేక్‌లను సృష్టించే యాప్స్ విపరీతంగా అందుబాటులోకి రావడంతో ఇలాంటి మోసపూరిత దాడులు పెరుగుతున్నాయని కంపెనీ సిఇఒ నితిన్ కామత్ హెచ్చరించారు. 2019లో బ్రిటీష్ ఎనర్జీ కంపెనీకి చెందిన ఒక ఉద్యోగి కంపెనీ సిఇఒ డీప్‌ఫేస్ వాయిస్ కారణంగా రూ.20 కోట్లకు పైగా మోసానికి గురయ్యాడు. ఇక 2020లో హాంకాంగ్‌లో ఉన్న ఒక బ్యాంకు మేనేజర్ అత్యంత నమ్మదగిన డీప్‌ఫేక్ కాల్ కారణంగా రూ.288.7 కోట్లు కోల్పోవడం పెద్ద దుమారం సృష్టించింది. ఈ లెక్కన ప్రస్తుత కాలంలో ప్రజలు చూస్తున్నది, వింటున్నది,



చదువుతున్నది అంతా 100శాతం నిజం అనడానికి అస్సలు ఆస్కారం లేదు. ఈ సంవత్సరం ప్రారంభం మే నెలలో పెంటగాన్ వద్ద జరిగిన పేలుడుకు సంబంధించిన డీప్‌ఫేక్ చిత్రం వైరల్‌గా మారడంతో అక్కడి స్టాక్ మార్కెట్లు పతనమైన విషయం విదితమే. దీనికి తోడు స్కామర్లు ఇప్పుడు స్టాక్ ట్రేడింగ్‌కి సంబంధించిన లాభనష్టాలు, లెడ్జర్‌లు, ట్రేడింగ్ ప్లాట్‌ఫారమ్‌లు బ్యాంకు ఖాతాలకు సంబంధించిన రిపోర్టులను క్లోన్ యాప్స్‌ద్వారా నకిలీలనుతయారు చేస్తున్నారు. వీటిని వినియోగించి విడియోలు చేసి వైరల్ చేస్తున్నారు. వీరి మాటలు నమ్మి పెట్టుబడి పెడితే మంచి లాభాలు వస్తాయని నమ్ముతున్న కొందరు నష్టాల పాలవుతున్నారు. అందుకే స్టాక్ అడ్వైజరీ మోసాలకు ఏఐ మరింత సహాయకారిగా నిలుస్తోందని, ఇన్వెస్టర్లు ఇలాంటి మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని నిపుణులన్నారు.

# గోల్డ్‌లోన్స్‌లో ఐఐఎఫ్ఎల్ ఫైనాన్స్‌కు రెండోస్థానం

**న్యూఢిల్లీ, నవంబరు 26:** బ్యాంకింగేతర ఆర్థిక సంస్థ ఐఐఎఫ్ఎల్ ఫైనాన్స్ దేశంలో రెండో అతిపెద్ద బంగారం రుణాల కంపెనీగా అవతరించింది. మణప్పురం ఫైనాన్స్‌ను మూడో స్థానానికి నెట్టేసింది. ఐఐఎఫ్ఎల్ ఫైనాన్స్ నిర్వహణలోని బంగారం రుణాల పోర్ట్‌ఫోలియో సెప్టెంబర్ చివరికి రూ.23,690 కోట్లను అధిగమించింది. మణప్పురం ఫైనాన్స్ నిర్వహణలో బంగారం రుణాలు రూ.20,809 కోట్లుగానే ఉన్నాయి. ఆస్తుల నిర్వహణ పరంగా బంగారం రుణాల వితరణలో రెండో అతిపెద్ద సంస్థలు ఐఐఎఫ్ఎల్ ఫైనాన్స్ తన స్థానాన్ని బలోపేతం చేసుకున్నట్లు బంగారం రుణాల హెడ్ సౌరభ్ కుమార్ తెలిపారు. బంగారం రుణాల మార్కెట్లో రూ.66,089కోట్ల నిర్వహణ ఆస్తులతో ముత్తూట్ ఫైనాన్స్ మొదటి స్థానంలో ఉంది. 18.6 లక్షల మంది కస్టమర్లు ఉన్నారు. ఇందులో 70 శాతం మంది కస్టమర్లు మళ్లీ మళ్లీ మా సేవలను వినియోగించుకునే వారే. దీంతో ముందస్తు చెల్లింపులపై ఎలాంటి ఛార్జీలు వసూలు చేయడం లేదు అని కూడా ఆయనఅన్నారు. ప్రస్తుత ఆర్థికసంవత్సరంలో బంగారంరుణాల పోర్ట్‌ఫోలియో 25-27 శాతం వృద్ధి చెందుతుందని ఐఐఎఫ్ఎల్ ఫైనాన్స్ భావిస్తోంది.



## వాణిజ్యం

# మూడు బ్యాంకులపై ఆర్‌బిఐ కొరడా

**ముంబై, నవంబరు 26:** రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా మూడు బ్యాంకులపై కొరడా ఝుళిపించింది. మార్గదర్శకాలను ఉల్లంఘించాయనే కారణాలతో కోట్ల రూపాయల మేర జరిమానా విధించింది. లావాదేవీలు, ఆర్థిక కార్యకలాపాల విషయంలో బ్యాంకింగ్ రెగ్యులేటరీ రూపొందించిన నియమాలను అనుసరించకపోవడం వల్ల పెనాల్టీ విధించినట్లు వివరించింది. సిటిబ్యాంకు, బ్యాంకు ఆఫ్ బరోడా, ఇండియన్ ఓవర్సీస్ బ్యాంకు. వేర్వేరు కారణాలతో ఈ మూడు బ్యాంకులకు వాత పెట్టింది ఆర్‌టిబి. 10.34 కోట్ల రూపాయల మేర జరిమానా విధించింది. అత్యధిక జరిమానాను సిటీ బ్యాంక్ ఎదుర్కొంది. అయిదు కోట్ల రూపాయల పెనాల్టీని చెల్లించాల్సిన పరిస్థితి ఏర్పడింది. డిపాజి టర్ ఎడ్యుకేషన్ అండ్ అవేర్‌నెస్ ఫండ్ స్కీమ్, ఫైనాన్షియల్ సర్వీసెస్ ఔట్ సోర్సింగ్‌పై బ్యాంకింగ్ రెగ్యులేటరీ ప్రవర్తనా నియమావళికి గైడ్‌లైన్స్‌ను పాటించకపోవడం వల్ల సిటీబ్యాంకుపై చర్యలు తీసుకున్నట్లు ఆర్‌బిఐ వివరించింది. బ్యాంకు ఆఫ్ బరోడాపై విధించిన జరిమానా మొత్తం 4.34 కోట్ల రూపాయలు. కొన్ని నిర్దుష్ట ప్రాజెక్టులకు మంజూరు చేయడానికి ఆర్‌బిఐ అందుబాటులోకి తీసుకొచ్చిన రుణాలకు బదులుగా టర్మ్ లోన్‌ను మంజూరు చేయడం, పెనాల్టీకి దారి తీసింది. నిర్దేశిత గడువులోగా సీనియర్ సిటిజన్ కేటగిరీ కింద కొన్ని డిపాజిట్లపై వడ్డీ రేటును బ్యాంకు ఆఫ్ బరోడా చెల్లించకపోవడం పట్ల ఆర్‌బిఐ ఆగ్రహం వ్యక్తంచేసింది. ఇండియన్ ఓవర్సీస్ బ్యాంకుపై కోటిరూపాయల జరిమానా పడింది. రెండు కార్పొరేట్ సంస్థలకు టర్మ్ లోన్‌లను పొడిగించే సమయంలో బ్యాంకింగ్ రెగ్యులేటరీ నిబంధనలను ఐఒబి ఉల్లంఘించిం ది. నిర్దుష్ట ప్రాజెక్టుల కోసం అంచనా వ్యయం కంటే అధికంగా రుణాలను మంజూరు చేసిన కారణంగా పెనాల్టీవిధించినట్లు ఆర్‌బిఐతెలిపింది.




# మార్కెట్లో డిమాండ్ ఉన్న జాబ్స్ ఇవే!

**న్యూఢిల్లీ, నవంబరు 26:** ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ రంగంలో నియామకాలు అంతంత మాత్రంగానే ఉంటున్నప్పటికీ కొన్ని విభాగాల్లో నిపుణులకు మాత్రం డిమాండ్ మెరుగ్గానే ఉంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం రెండో త్రైమాసికంలో ఇఆర్‌పి (ఎంటర్‌ప్రైజ్ రిసోర్స్ ప్లానింగ్), ఆటోమోటివ్ డిజైన్, టెస్టింగ్, ఆడ్మినిస్ట్రేషన్ వంటి విభాగాల్లో నైపుణ్యాలు ఉన్నవారికి డిమాండ్ నెలకొన్నట్లు బిజినెస్ సొల్యూషన్స్ సేవల సంస్థ ఒక నివేదికలో వెల్లడించింది. 'ఈ మధ్య కాలంలో తొలిసారిగా పెద్ద ఐటి సర్వీసుల కంపెనీల్లో సిబ్బంది సంఖ్య, గైడెన్స్ తగ్గింది. ఇది రాబోయే రోజుల్లో ఆచితూచి అడుగులు వేయాలని పరిశ్రమ సమిష్టిగా నిర్ణయించుకున్నట్లు సూచిస్తోంది. మళ్లీ పరిస్థితి మెరుగుపడే వరకు ఒకటి, రెండు త్రైమాసికాల పాటు ఈ అనిశ్చితి కొనసాగుతుందని భావిస్తున్నాం' అని తెలిపింది. కంపెనీలు తమ వ్యాపార విస్తరణ నిర్వహణ విధానాలను మార్చుకుంటున్నాయని, వచ్చే రెండేళ్లలో కృత్రిమ మేథపై ఇన్వెస్ట్ చేయాలని 85శాతానికిపైగా భారతీయ సంస్థలు భావిస్తున్నాయని కూడా తెలిపింది. ఈ నేపథ్యంలో కొత్త నైపుణ్యాలను నేర్చుకోవడంపై ఇన్వెస్ట్ చేసే వారికి అపార అవకాశాలు ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. మరోవైపు గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ల (జిసిసి) వ్యవస్థ గణనీయంగా వృద్ధి చెందుతోందని, జనరేటివ్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రాకతో దేశీయ ఐటి రంగానికి మరిన్ని కొత్త సాంకేతికతలు తోడయ్యే అవకాశం ఉందని ఆయన పేర్కొన్నారు. క్వెస్ ఐటి స్టాఫింగ్ తమ కార్యకలాపాల్లో భాగంగా గమనించిన డిమాండ్, సరఫరా గణాంకాల ఆధారంగా ఈ నివేదిక రూపొందింది. ఇఆర్‌పి, ఆటోమోటివ్ డిజైన్, టెస్టింగ్, డెవలప్‌మెంట్, అడ్మినిస్ట్రేషన్ అనే 5 నైపుణ్యాలకు నియామకాలకు సంబంధించిన మొత్తం డిమాండ్‌లో 65శాతం వాటా ఉంది. వీటితో పాటు జెన్ఎఐ, డేటా సైన్స్, క్లౌడ్, ఆటోమోటివ్ ఇంజినీరింగ్, సైబర్ సెక్యూరిటీ, నెట్‌వర్కింగ్ స్పెషలై జేషన్ మొదలైన నైపుణ్యాలు ఉన్న వారికి కూడా డిమాండ్ నెలకొంది. టెక్నాలజీ హబ్‌గా పేరొందిన బెంగళూరును దాటి ఐటి రంగం ఇతర ప్రాంతాలకు వేగంగా విస్తరిస్తోంది. వర్ధమాన టెక్ హబ్‌లైన హైదరాబాద్‌తో పాటు పుణె, ముంబై, చెన్నై, ఎన్‌సిఆర్ కూడా గణనీయంగా ఎదుగుతున్నాయి. ఆయా ప్రాంతాల్లో టెక్నాలజీ సంబంధ పరిశ్రమలు వృద్ధి చెందుతుండడం, దేశ విదేశాలకు చెందిన దిగ్గజ సంస్థలు కార్యకలాపాలు సాగిస్తుండడం మొదలైన అంశాలు ఇందుకు దోహదపడుతున్నాయి.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.